ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షంతో ఎన్‌జీపాడు మండలం కనపర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని రావర్ల, వినోదరాయునిపాలెం, కనపర్తి, దాసరివారిపాలెం, అమ్మనబ్రోలు తదితర గ్రామాల రైతులు సాగు చేసిన వరిలోకి నీరు పెద్ద ఎత్తున చేరింది. చాలావరకు పైర్లు నీట మునిగాయి. ఆ ప్రాంత పొలాలు చెరువును తలపిస్తున్నాయి. ఎన్‌జీపాడు సమీపంలోని మిరప, పొగాకు తోటల్లోకి చేరిన నీటిని బయటకు పంపే పనిలో రైతులు నిమగ్నమయ్యారు.


కనపర్తి సమీపంలో నీట మునిగిన వరి పొలాలు

గిద్దలూరు ప్రాంతంలో ప్రధానంగా పప్పుశనగ, పొగాకు, మొక్కజొన్న, ఉలవ, జొన్న, నువ్వు, మినుము పైర్లు రైతులు అధికంగా సాగు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో శనగ, పొగాకు చేలల్లో నీరు చేరింది. నల్లరేగడి నేలల్లో నీరు నిల్వ ఉండటంతో పంట కుళ్లిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాగైన కందిలో పూత రాలుతోంది. వరి కొన్నిచోట్ల కోత దశలో ఉండగా కొన్ని గ్రామాల్లో కోసి ఆరబెట్టారు. ఓదెలు తడిచిపోయాయి.


గడికోట వద్ద వర్షపు నీటిలో ఉన్న శనగ



ప్రముఖ శైవక్షేత్రమైన భైరవకోనలోని జలపాతం నీటితో కళకళలాడుతోంది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం సాయంత్రం వరకూ ఈ ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. దీంతో జలపాతం నుంచి నీరు ఉధృతంగా కిందకు దూకుతూ కనువిందు చేస్తోంది. దీన్ని చూసేందుకు పర్యాటకులు పెద్దసంఖ్యలో ఆసక్తి చూపుతున్నారు. త్రిముఖ దుర్గాంబతల్లి ఆలయ ప్రాంగణంలోకి నీరు చేరింది. జలపాతం వద్దకు భక్తులు వెళ్లకుండా దేవస్థాన కమిటీ, ఆలయ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు.

- సి.ఎస్.పురం(పామూరు), ఆంధ్రజ్యోతి

మించితే ముప్పే!


త్రోవగుంట సమీపంలో పొగ తోటలో నిలిచిన వర్షపు నీరు

రైతుల్లో టెన్షన్

తుఫాన్ ప్రభావంతో జిల్లావ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు రైతులను వణికిస్తున్నాయి. ఇంకా కొనసాగితే సాగులో ఉన్న పైర్లన్నీ దెబ్బతినే అవకాశం ఉంది. ఇప్పటికే ఆరుగాలం శ్రమించి వేసిన పైర్లు వర్షపు నీటిలో ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా మునిగిపోయి కనిపిస్తున్నాయి. దీంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. పలుచోట్ల వరి కుప్పలు నూర్చి వడ్లను పొలాల్లోనే ఉంచారు. ప్రస్తుతం అవి కూడా తడిచే అవకాశం ఉంది. వర్షాలు ఇంతటితో ఆగకపోతే రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉంది.

- రెండు రోజుల్లో 31.90 మి.మీ వర్షపాతం
- లేత పొగ తోటలు, శనగ పొలాల్లోకి చేరిన నీరు
- ఉరకెత్తుతాయని ఆందోళన
- మిర్చి, కంది, వరి, ఇతర పంటలపైనా ప్రభావం
- అక్కడక్కడా పొంగిన వాగులు, వంకలు

ఒంగోలు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి)/కురిచేడు/నాగులుప్పలపాడు/కొమరోలు/గిద్దలూరు : ఫెంగల్ తుఫాన్ ప్రత్యక్షంగా జిల్లాపై ప్రభావం చూపకపోవడంతో ముప్పు తప్పిందని భావించిన రైతులను రెండు రోజులుగా ఊహించని రీతిలో కురుస్తున్న వర్షాలు కలవర పెడుతున్నాయి. ఇప్పటికే వారం రోజుల నుంచి నెలకొన్న మంగు వాతావరణంతో పంటలపై పురుగులు, తెగుళ్ల దాడి పెరిగి ఆందోళన చెందుతున్న వారిని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు మరింత దిగాలుకు గురిచేస్తున్నాయి. ప్రత్యేకించి జిల్లా తూర్పు, దక్షిణ భాగంలోని మండలాల్లో ఈ రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆదివారం రాత్రి నుంచి జల్లులు ప్రారంభమై మంగళవారం ఉదయం వరకు పడుతూనే ఉన్నాయి. జిల్లా అంతటా నాన్పుడు వాన తెరపిలేకుండా పడటమే కాక సగం మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీవర్షాలు కురిశాయి. నెల్లూరు జిల్లా సరిహద్దు ప్రాంతాలతోపాటు తీర ప్రాంత మండలాల్లో భారీ వర్షమే పడింది.

అంతటా భారీగానే నమోదు

జిల్లాలో మంగళవారం ఉదయానికి గడిచిన 48 గంటల వ్యవధిలో సగటున 31.9 మి.మీ వర్షపాతం నమోదైంది. డిసెంబరులో సాధారణ వర్షపాతం 43.0 మి.మీ కాగా దాదాపు 75శాతానికి పైగా ఈ రెండు రోజుల్లోనూ పడింది. కనిగిరి, కొండపి

మిగతా 8వ పేజీలో

కొమరోలు మండలంలో సోమవారం రాత్రి, మంగళవారం కురిసిన భారీవర్షాలకు శనగ పూర్తిగా దెబ్బతింది. పప్పుశనగ, జొన్న, పొగాకు, మిరప పైర్లు నీటిలో మునిగాయి. బాదినేనిపల్లి, నూరవారిపల్లి, గోపానిపల్లి, రెడ్డిచర్ల, రాజుపాలెం, ముక్తాపురం, ఇడమకల్లు వంటి గ్రామాల్లో పప్పుశనగ భారీగా సాగు చేశారు. మిగిలిన గ్రామాల్లో పొగాకు, జొన్న, మిరప తదితరాలు సాగులో ఉన్నాయి. ప్రస్తుత వర్షాలకు ఆయా పైర్లు దెబ్బతినే ప్రమాదం ఉంది.


కొమరోలులో నీట మునిగిన పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి రాజశ్రీ

కురిచేడు మండలంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. ఆవులమంద పంచాయతీ పరిధిలోని కొత్తూరులో వరి పైరు నేలవాలింది. గింజపోసుకునే దశ కావడంతో గింజ బలంగా రాదేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొగాకు ఆకుల మీద ఉన్న జిడ్డు కారిపోవడంతో నాణ్యత తగ్గే అవకాశాలున్నాయి.


వర్షాలకు నేలవాలిన వరి పైరు

నిర్వహణ ఎలా..?

జలవనరులశాఖ అధికారుల మల్లగుల్లాలు



- త్వరలో నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్
- జిల్లాలో 342 డబ్ల్యుయూఏలు, 10 డీసీలు
- వందలాది మంది సిబ్బంది నియామకం
- భారీగా వ్యయం అయ్యే పరిస్థితి
- ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి రాలేదు
- కనీస అవసరాలకు శాఖలో పైసా లేదు

ఒంగోలు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ జలవనరుల శాఖ అధికారులకు సమస్యగా మారింది. త్వరలో నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా ఒక్క పైసా కూడా ప్రభుత్వం నుంచి విడుదల కాలేదు. స్థానికంగా జలవనరుల శాఖ పరిధిలో నిధులు అందుబాటులో లేవు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణ ఎలా అన్నది అర్థంకాక అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ ఎన్నికలను రెవెన్యూ జలవనరుల శాఖ భాగస్వామ్యంతో నిర్వహించాలి. అయితే సాగునీటి సంఘాలు, వాటి పరిధిలోని నీటి వనరులు, ఆస్తులు అన్నీ జలవనరుల శాఖకు చెందినవే కాగా కేవలం ఎన్నికల ప్రక్రియ వరకే రెవెన్యూ శాఖ భాగస్వామ్యం ఉంటుంది. దీంతో ఆ ప్రక్రియ అంతా జలవనరుల శాఖ అధికారులే చూడాల్సి ఉంది. నిధులు అందుబాటులో లేకపోవడమే కాక సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో ఆ శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

నిధులపై స్పష్టత కరువు

నిబంధనల ప్రకారం ఒక్కో డబ్ల్యుయూఏకి ఒక మండల స్థాయి గజిటెడ్ అధికారి ఎన్నికల అధికారిగా, మరొక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారితోపాటు ఒక్కో టీసీకి ఇద్దరేసి సిబ్బందిని నియమిస్తారు. అలా జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల కోసం వందలాది మంది ఉద్యోగుల సేవలు అవసరం. ఇక ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ, అవసరమైతే పోలింగ్ కోసం ఒక్కో సంఘానికి ఒకచోట కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, శిక్షణ, పోలింగ్ సామగ్రి వంటి ఖర్చులకు లక్షలాది రూపాయలు అవసరమవుతుంది. పోలింగ్ నిర్వహణకు అటు సిబ్బందికి, ఇటు ఓటర్లకు ఏర్పాట్లు చేయాలి. అయితే ప్రభుత్వం ఇంతవరకు ఎన్నికల నిర్వహణ కోసం నిధులు ఇవ్వకపోగా, ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కూడా స్పష్టత ఇవ్వకపోడంతో ఇరిగేషన్ అధికారులు అయోమయంలో పడ్డారు.

1.10లక్షల మంది ఓటర్లు

జిల్లాలో మొత్తం 342 సాగునీటి వినియోగదారుల సంఘాలు (డబ్ల్యుయూఏ), పది డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డీసీ)లు ఉన్నాయి. భారీ నీటిపారుదల విభాగంలో ఎన్నెస్పీ ఆయకట్టు ఉండగా ఆ పరిధిలో 88 డబ్ల్యుయూఏలు, 10 డీసీలు, మధ్యతరహా వనరుల పరిధిలో 14 డబ్ల్యుయూఏలు, కంభం చెరువు, మోపాడు రిజర్వాయర్, పీబీ ఆనకట్టకు ప్రాజెక్టు కమిటీలు, అలాగే చిన్ననీటి వనరుల విభాగంలో 240 చెరువులకు డబ్ల్యుయూఏలు ఉన్నాయి. వాటి పరిధిలో సుమారు లక్షా 10వేల మంది ఓటర్లుగా ఉన్నారు. తొలుత డబ్ల్యుయూఏ ఎన్నిక జరుగుతుంది. ఎన్నెస్పీలో అయితే ఒక్కో మేజర్ కింద ఉండే డబ్ల్యుయూఏ పరిధిలో 12 మంది ప్రాదేశిక సభ్యుల(టీసీల)ను, ఇతర వన రుల కింద ఎనిమిది మంది టీసీలను ఎన్నుకోవాలి. టీసీల నుంచి ఒక చైర్మన్, మరొక వైస్ చైర్మన్ ఎన్నిక జరుగుతుంది. డబ్ల్యుయూఏ చైర్మన్ నుంచి ఒకరిని ఎన్నెస్పీలో డీసీ అధ్యక్షు నిగా, మధ్యతరహా అయితే ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా ఎన్నుకుంటారు.

సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ముచ్చటగా మూడోసారి వాయిదా పడ్డాయి. తాజా షెడ్యూల్ ప్రకారం ఈనెల 5వతేదీన ఎన్నికలకు స్థానికంగా అధికారులు నోటిఫికేషన్ ఇచ్చి 8న డబ్ల్యుయూఏలకు, 11న డీసీలకు ఎన్నికలను నిర్వహించాలి. ఆ మేరకు సంబంధిత అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. అయితే తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఎన్నికల నోటిఫికేషన్ నిలిపివేయాలని మంగళవారం రాత్రి ప్రభుత్వం నుంచి కలెక్టర్‌కు సమాచారం అందింది.

ఎన్నికలు మరోసారి వాయిదా

దీంతో ఇప్పటివరకు చేసిన ప్రక్రియను అధికారులు తాత్కాలికంగా ఆపేశారు. కాగా కూటమి ప్రభుత్వం వచ్చి నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించాక ఇలా వాయిదా పడటం ఇది మూడోసారి. తొలుత ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఇచ్చినప్పుడు బుడమేరు వరద పోటెత్తి విజయవాడ మునిగిపోవడం, ఇతర ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు, వరదలతో అప్పట్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. రెండోసారి షెడ్యూల్‌ను ఇచ్చినప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో కీలకమైన ఈ ఎన్నికలపై ఎమ్మెల్యేలు దృష్టి సారించే అవకాశం ఉండదని భావించి వాయిదా వేశారు. మూడోసారి షెడ్యూల్‌ను ప్రకటించారు. ఆప్రకారం ఈనెల 5న నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా మరోసారి వాయిదా వేస్తున్నట్లు మంగళవారం రాత్రి అధికారులకు సమాచారం అందింది. ప్రస్తుతం కూడా రాష్ట్రవ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తుండటంతో ముందస్తు జాగ్రత్తగా ఎన్నికలను వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

గంజాయిని తరలిస్తున్న ఐదుగురు అరెస్టు

166 గ్రాముల సరుకు స్వాధీనం

టంగుటూరు, డిసెంబరు 3 : గంజాయిని తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద 166 గ్రాముల సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు కథనం మేరకు.. టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలో మంగళవారం మధ్యాహ్నం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఐదుగురు వ్యక్తులు లారీ దిగి వెళ్లడం కనిపించింది. వారిని ఆపి ప్రశ్నించగా రకరకాల సమాధానాలు చెప్పారు. అనుమానంతో తనిఖీ చేయగా గంజాయి దొరికింది. ఐదుగురినీ అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ అన్సారియా

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల సంక్షేమానికి, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యకమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో 300 మంది దివ్యాంగ విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. అలాగే అందరికీ అవసరమైన పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగుల హక్కుల చట్టం జిల్లాలో పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవడంతోపాటు ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వారి కోసం నియామక ప్రక్రియను కూడా చేపడతామన్నారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టిసారించి అవసరమైన రంగాల్లో శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జీవితంలో వారు స్థిరపడేలా ఆర్థిక తోడ్పాటును కూడా అందిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా దివ్యాంగ విద్యార్థుల విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులతో తనకు 25ఏళ్ల అనుబంధం ఉందని, పేదలైన తల్లిదండ్రులకు వారు భారం కాకూడదన్న ఉద్దేశంతో గతంలో ప్రత్యేకంగా హాస్టల్ నిర్వహించామని వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నారాయణ, రవికుమార్, అర్చన, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు అంజిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నటరాజ్, శ్రీనివాసులురెడ్డి, రాధాకృష్ణ, శివకృష్ణరెడ్డి, వరప్రసాద్, ఏడుకొండలు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీమకుర్తి ఎస్ఆర్‌కే చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మిమిక్రీ అలరించాయి. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లు, టచ్ ఫోన్లు, కుట్టుమిషన్లు, మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు.


రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీవో శోభన్‌బాబు

నిధుల గోల్‌మాల్‌పై విచారణ

- మోపాడు పంచాయతీలో చేపట్టిన డీఎల్‌పీవో

పామూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోపాడు పంచాయతీలో నిధులు గోల్‌మాల్ అయినట్లు వచ్చిన ఆరోపణలపై మంగళవారం డీఎల్‌పీవో శోభన్‌బాబు విచారణ చేపట్టారు. రికార్డులను పరిశీలించారు. సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, అప్పటి కార్యదర్శి నాగేశ్వరరావు, ప్రస్తుత కార్యదర్శి ఇండ్ల హరినారాయణను విచారించారు. పంచాయతీ నిధులను సర్పంచ్ గోల్‌మాల్ చేశారని ఆరోపిస్తూ సెప్టెంబరు 30న కలెక్టర్‌కు మీకోసంలో గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.5 లక్షల 16 వేలను పనులు చేపట్టకుండా పామూరు యూనియన్ బ్యాంక్ నుంచి డ్రా చేసినట్లు అందులో వారు ఆరోపించారు. తమకు సంబంధం లేకుండా నగదు డ్రా చేసినట్లు పంచాయతీ కార్యదర్శి గతంలో వివరణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో డీఎల్పీవో విచారణ చేపట్టారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ కేఎల్ శ్రీనివాసరావు ఉన్నారు.

రిమ్స్‌లో శిశు విక్రయం

- మధ్యవర్తితో నగదు విషయంలో వివాదం
- డీఎస్పీకి ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు
- బిడ్డను తల్లి చెంతకు చేర్చిన పోలీసులు

ఒంగోలు క్రైం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అధిక సంతానం, ఆపై పేదరికం.. చేసేదేమీ లేక ఆ తల్లి ఐదో సంతానమైన ఆడబిడ్డను విక్రయించింది. ఈ ఘటన 15 రోజుల క్రితం ఒంగోలులో చోటుచేసుకుంది. నగదు విషయంలో మధ్యవర్తి, తల్లిదండ్రుల మధ్య వివాదం నెలకొనడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. చీమకుర్తి మండలం పల్లామల్లికి చెందిన ఓ మహిళకు నలుగురు ఆడపిల్లలు. నెల క్రితం మరలా ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శిశువు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో తల్లిదండ్రులు ఒంగోలు రిమ్స్‌కు తీసుకొచ్చారు. ఈక్రమంలో పొదిలికి చెందిన ఓ మహిళ ఆసుపత్రి వద్ద పరిచయమైంది. ఇంతమంది బిడ్డలను ఎలా పెంచుతారంటూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పింది. అనంతరం చిన్నపాపను విక్రయిస్తే రూ.2లక్షలు ఇప్పిస్తానని నమ్మబలికింది. దీంతో వారు అంగీకరించారు. ఆ మేరకు బిడ్డను తీసుకొని బాపట్ల జిల్లా కర్లపాలెం వెళ్లారు. అక్కడ ఓ టిఫిన్ హోటల్ నడుపుకుంటున్న వారికి పాపను ఇచ్చారు. అక్కడ వారి వద్ద రూ.2లక్షలు తీసుకున్న మధ్యవర్తి వాటిని తల్లిదండ్రులకు ఇవ్వలేదు. అనంతరం కొద్దిరోజుల తర్వాత మధ్యవర్తి కర్లపాలెం వెళ్లి బిడ్డను కొన్నవారి వద్ద మరికొంత నగదు డిమాండ్ చేసింది. వారు రూ.50వేలు అప్పుచేసి ఆమెకు అందజేశారు. పాప తల్లిదండ్రులకు ఆ రూ.50వేలు ఇచ్చింది. దీంతో తాము మోసపోయామని తెలుసుకున్న వారు మంగళవారం ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావును కలిసి విషయం తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన డీఎస్పీ చీమకుర్తి పోలీసులను కర్లపాలెం పంపి పాపను తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.

కర్లపాలెంలో ఉన్న వారికి సంతానం లేరు. ఎవరిబిడ్డనన్నా పెంచుకోవాలన్న కోరికతో పొదిలికి చెందిన మహిళను సంప్రదించగా గతంలో ఓ పాపను తెచ్చి ఇచ్చింది. ఆ సమయంలో రూ.2లక్షలు తీసుకుంది. అయితే ఆ పాపకు గుండెలో రంధ్రాలు ఉన్నాయని డాక్టర్లు చెప్పడంతో తిరిగి ఆ బిడ్డను మధ్యవర్తి ద్వారా తల్లిదండ్రులకు అప్పగించారు. ఇలా పొదిలికి చెందిన మహిళ చిన్నపిల్లలను విక్రయించేందుకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నాలుగు నెలల క్రితం కూడా ఆమె పొన్నలూరు మండలానికి చెందిన ఓ పాపను రిమ్స్‌లో విక్రయించింది. అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి బిడ్డను తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా ఈ విషయంలో విచారణ చేయాల్సి ఉందని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. బస్సులో మార్గమధ్యంలో బిడ్డను విక్రయించినట్లు తెలిసిందన్నారు.

అప్పు ఇచ్చిన పాపానికి వ్యాపారి దారుణహత్య

- సర్జికల్ బ్లేడుతో మెడ కోసిన నిందితుడు
- ఆర్థిక లావాదేవీలే కారణం


ఎక్కలి కాశీరావు (ఫైల్)

హయత్‌నగర్, డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): ఆర్థిక లావాదేవీల్లో భాగంగా అప్పు ఇచ్చిన వ్యాపారి అప్పు తీసుకున్న వ్యక్తి చేతిలో దారుణ హత్యకు గురైన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. నిందితుడు సర్జికల్ బ్లేడుతో వ్యాపారి మెడ కోసి హత్య చేశాడు. అనంతరం రక్తం బట్టలతోనే హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడని సమాచారం.

హయత్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా దొనకొండ గ్రామానికి చెందిన ఎక్కలి కాశీరావు(37) ఇరవై సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి భాగ్యలత అరుణోదయనగర్ కాలనీ రోడ్డు నంబర్-3లో ఉంటున్నాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాశీరావు సెకండ్ హ్యాండ్ కార్లు అమ్మడం కొనడం, చీటీలు, రియల్ ఎస్టేట్, డైలీ ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అద్దెకు కార్లు ఇవ్వడం వంటి వ్యాపారాలు చేస్తున్నాడు. తన వద్ద ఫైనాన్స్ తీసుకునే వారి ద్వారా నల్లగొండ జిల్లా గట్టుప్పల్‌కు చెందిన శేఖర్‌గౌడ్ (24) కాశీరావుకు పరిచయం అయ్యాడు. స్విగ్గిలో డెలివరీ బాయ్‌గా పనిచేసి మానేసిన శేఖర్‌గౌడ్ ప్రస్తుతం సెకండ్‌హ్యాండ్ కార్ల వ్యాపారం చేస్తున్నాడు.

అప్పుపై ప్రశ్నించినందుకు హత్య

విలాసాలకు, చెడు వ్యసనాలకు అలవాటు పడిన శేఖర్‌గౌడ్ రెండేళ్ల క్రితం కాశీరావు వద్ద ఒకసారి రూ. 1.50లక్షలు, మరోసారి రూ. 3.60లక్షలు అప్పుగా తీసుకున్నాడు. గడువు ముగిసినా తీసుకున్న అప్పు చెల్లించకుండా తప్పించుకు తిరుగుతుండటంతో శేఖర్‌ను పరిచయం చేసిన వ్యక్తుల ద్వారా గట్టుప్పల్ వెళ్లి పట్టుకున్నాడు. తన అప్పు తీర్చేంత వరకు తనతో పాటే ఉండాలంటూ.. శేఖర్‌ను తన ఇంటిపైన పోర్షన్‌లో నివాసం ఉంటున్న ఇద్దరు యువకులు శంకర్, సాయితో జత చేశాడు. ఈ క్రమంలో కొంతకాలంగా కాశీరావు తన వ్యాపారాల నిమిత్తం తనతోపాటు శేఖర్‌గౌడ్‌ను తీసుకెళ్లేవాడు. అందుకు ప్రతిఫలంగా కొంతడబ్బులు ఇచ్చేవాడు.

ఇదిలాఉండగా మంగళవారం ఉదయం 8 గంటలకు పైగదిలో ఉండే శంకర్, సాయిలు డ్యూటీ కి వెళ్లిన సమయంలో.. సుమారు 9.50 గంటలకు కాశీరావు పైపోర్షన్‌కు వెళ్లాడు. అక్కడ గదిలో ఒంటరిగా ఉన్న శేఖర్‌గౌడ్‌తో అప్పు తీసుకున్న డబ్బుల విషయంపై అడిగినప్పుడు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. డబ్బుల కోసం నన్ను ఇంతలా వేధిస్తావా అంటూ.. కోపోద్రిక్తుడైన శేఖర్‌గౌడ్ తన వద్ద ఉన్న సర్జికల్ బ్లేడుతో కాశీరావు మెడను కోశాడు. తీవ్రగాయాలపాలైన కాశీరావు అక్కడికక్కడే రక్తం మడుగులో కుప్పకూలి మృతి చెందాడు. అనంతరం శేఖర్‌గౌడ్ రక్తపు మరకలతో కిందకు వెళ్తుండగా.. కింది అంతస్థులో దుస్తులు ఆరేస్తూ కాశీరావు భార్య సుమలత ఎదురుపడింది. 'నీ భర్తను చంపేశాను వెళ్లి చూసుకోపో' అంటూ సుమలతను హెచ్చరించి వెళ్లిపోయాడు. సుమలత గదిలోనికి వెళ్లి చూడగా భర్త కాశీరావు రక్తం మడుగులో కుప్పకూలిపోయి కనిపించాడు. సుమలత కేకలు వేస్తూ బిగ్గరగా ఏడుస్తుండటంతో చుట్టు పక్కలవారు అక్కడికి చేరుకున్నారు.

లొంగిపోయిన శేఖర్‌గౌడ్?

కాశీరావును హత్య చేసిన శేఖర్‌గౌడ్ రక్తపు దుస్తులతోనే నేరుగా హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు లొంగిపోయినట్లు తెలుస్తోంది. కాశీరావు భార్య సుమలత పోలీసులకు ఫోన్ చేయడంతో వెంటనే వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి, హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్, ఎస్‌ఐ వెంకటరెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీంలను రప్పించి వేలి ముద్రలను సేకరించారు. హత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు చెబుతున్నా లొంగిపోయాడని సమాచారం.

గుర్తుతెలియని వ్యక్తులు కారులో వచ్చారంటోన్న స్థానికులు

హత్య జరగడానికి ముందు కాశీరావు ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చినట్లు కొందరు స్థానికులు తెలిపారు. బలంగా ఉన్న కాశీరావును శేఖర్‌గౌడ్ ఒక్కడే హత్య చేయడం సాధ్యం కాదని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే శేఖర్‌గౌడ్ ఒక్కడే కాశీరావును హత్య చేశాడా..? ఎవరైనా సహకరించారా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. కాశీరావు భార్య సుమలత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభాగ్యురాలికి ఆసరాగా నిలిచిన ఓల్డేజ్ ఏజ్ హోమ్

● కలెక్టర్ చొరవచూపడంతో స్పందించిన మార్కాపురం తహసీల్దార్



ఓల్డేజీ హోం వద్ద వృద్ధురాలు

మార్కాపురం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ చొరవతో అధికారులు ఓ వృద్ధురాలికి ఆసరాగా నిలిచారు. వివరాల్లోకి వెళితే స్థానిక తూర్పువీధికి చెందిన పబ్బతి సుధాకర్ చనిపోయాడు. ఆయన భార్య లక్ష్మీకాంతమ్మ కుమారుడి వద్ద ఉంటోంది. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. జులాయిగా తిరుగుతూ, ఖాళీగా ఉండే కుమారుడు అనారోగ్యంతో ఉన్న తల్లి ఆలనపాలన చూసేందుకు ఇష్టపడక ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. దీంతో ఆమె అనాథగా మిగిలింది. కుర్చీలో నుంచి కదల్లేని దీనావస్థ ఆమెది. ఆమె దీనావస్థపై చలించిన చుట్టుపక్కల వాళ్లు మూడు నెలల నుంచి ఆలనాపాలనా చూశారు. ఈ విషయాన్ని వాళ్లు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా దృష్టికి మంగళవారం తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ తహసీల్దార్ చిరంజీవికి విషయాన్ని తెలిపారు. ఆయన కనిగిరిలో ఉన్న వాసవి వృద్ధాశ్రమం అధ్యక్షులు మార్కాపురం వాసి గొంట్ల కృష్ణతో మాట్లాడి లక్ష్మి కాంతమ్మను వాసవి వృద్ధాశ్రమానికి తరలించారు.

తల్లిదండ్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలి

పెద్దదోర్నాల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : పాఠశాలల్లో ఈ నెల 7న నిర్వహించనున్న మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని(పీటీఎం)ను జయప్రదం చేయాలని ఎంపీడీవో నాసర్‌రెడ్డి అన్నారు. స్థానిక మానవవనరుల కార్యాలయంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎంఈవో మస్తాన్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఎంపీడీవో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా చేపట్టిన పీటీఎం సమావేశం నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు.

క్విస్ విద్యార్థుల అభినందన

ఒంగోలు విద్య, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఒంగోలులో మంగళవారం జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులకు క్విస్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సహకారం అందించారు. దివ్యాంగులకు అవసరమైన వస్తువులను సమకూర్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ అన్సారియా అభినందించారు.


కలెక్టర్ అన్సారియాతో విద్యార్థులు

చినుకుపడితే చిత్తడే..!

● నగరంలోని పలు ప్రాంతాలు జలమయం


కొప్పోలురోడ్డులో నిలిచిన వర్షపునీరు

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో ఒంగోలు తడిసి ముద్దయింది. గత మూడు రోజుల నుంచి కురిసిన వానకు నగరం అస్తవ్యస్తంగా మారింది. కొద్దిపాటి జల్లులతో కూడిన వాన కురిసినా ప్రజలకు పాట్లు తప్పలేదు. లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లపై నీరు నిలిచి బురదమయంగా మారాయి. నగరంలోని ప్రధాన వీధులన్నీ వర్షపునీరు, మరోవైపు లోతట్లు ప్రాంతాల్లో చెరువులను తలపించాయి. అంతేగాకుండా భాగ్యనగర్ 4వ లైనులో పలు వీధుల్లో నీరు నిలిచి ఆ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. స్థానిక కర్నూలురోడ్డు నుంచి మంగమూరు వెళ్ళే రోడ్డు మార్గంలో నీరు నిలవకపోయినా, బురదగా మారడంతో అవస్థలు పడ్డారు. గత ఐదేళ్ళుగా కనీస అభివృద్ధి జరగకపోవడంతో రోడ్లన్నీ గోతులమయం కాగా, వర్షపు నీరు నిలవడంతో కనీసం కాలి నడక కూడా కష్టతరంగా మారింది. కొన్ని ప్రాంతాలలో వర్షపు నీరుపోయే మార్గం లేకపోవడంతో పరిస్థితి మరింత జటిలమైంది. శివారు ప్రాంతాల ప్రజలు కూడా ఇబ్బందిపడ్డారు. ముసురు వాతావరణంతో ప్రజానీకానికి రోజువారీ పనులకు ఆటంకం ఏర్పడింది.

మించితే ముప్పే

(5వ పేజీ తరువాయి)

ఒంగోలు, సంతనూతలపాడుతోపాటు గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోనూ మంచి వర్షాలే కురిశాయి. గరిష్ఠంగా ఈ రెండు రోజుల్లో పీసీపల్లి మండలంలో ఏకంగా 91.0 మిమీ వర్షపాతం నమోదైంది. వెలిగండ్లలో 85.6, కనిగిరిలో 81.80, హనుమంతునిపాడులో 67.60, పొన్నలూరులో 58.80, బేస్తవారపేటలో 52.0, మద్దిపాడులో 50.8, పామూరులో 50.0 మీ.మీ కురిసింది. కొమరోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, జరుగుమల్లి, కంభం, సింగరాయకొండ, ఒంగోలు మండలాల్లో 40 నుంచి 50మి.మీ, గిద్దలూరు, కొండపి, సీఎస్‌పురం, సంతనూతలపాడు, తర్లుపాడు, టంగుటూరు తదితర మండలాల్లో 25 నుంచి 40 మి.మీ పడింది. ఇతర మండలాల్లో ఒక మోస్తరు జల్లులు కురిశాయి.

వణికిపోతున్న రైతులు

తాజా వర్షాలు పశ్చిమప్రాంతంలో పొలంలో ఉన్న పైర్లకు కొంత మేలు చేయగా తూర్పు, దక్షిణ ప్రాంత రైతులను మాత్రం నష్టపరిచాయి. కొండపి, ఒంగోలు, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాల్లో పక్షం రోజులుగా పొగాకు, శనగను స్తారంగా సాగు చేశారు. అలాంటి లేత పొగతోటలు, మొలకెత్తిన శనగ పొలాల్లోకి తాజా వర్షాలతో నీరు చేరడంతో అవి ఉరకెత్తే ప్రమాదం ఉంది. 20 నుంచి 25 వేల ఎకరాల విస్తీర్ణంలో ఇలాంటి పరిస్థితి నెలకొంది. అలాగే జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో కంది, మిర్చి పైర్లు ప్రస్తుతం పూతదశలో ఉండగా వర్షాలతో అది రాలిపోయి నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

సాగు ఆలస్యం

జిల్లాలోని కొన్నిప్రాంతాల్లో కోత దశలో ఉన్న వరి వర్షాలకు దెబ్బతినే పరిస్థితి కనిపిస్తోంది. మరికొన్నిచోట్ల వేసిన లేత వరి నాట్లు వర్షపు నీటిలో మునిగిపోతున్నాయి. మినుము, అలసంద పంటలకు కూడా నష్టమని చెప్తున్నారు. ఇంతటితో వాన తెరపి ఇస్తే అంత ఇబ్బంది లేదని, ఇంకా కురిస్తే నష్టపోతామని రైతులు చెప్తున్నారు. ఇప్పటికే తూర్పు, దక్షిణ ప్రాంతంలో ఆగిన రబీ పంటల సాగు తాజా వర్షాలతో మరింత జాప్యం కానుంది. ప్రధానంగా ఆయా ప్రాంతాల్లో పొగనాట్లు, శనగ సాగు ఆలస్యం కానున్నాయి. వర్షాలకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వాగులు, వంకలలో నీటి ప్రవాహం పెరగడంతోపాటు అక్కడక్కడ రవాణాకు ఆటంకం కూడా ఏర్పడింది.

బైకుతో సహా కొట్టుకుపోయి..


ఒడ్డుకు చేరిన తండ్రి

నాగులుప్పలపాడు మండలం హనుమాపురం వాగును దాటేందుకు ప్రయత్నించిన బాపట్ల జిల్లా చినగంజాం మండలం పెదగంజాం గ్రామానికి చెందిన తండ్రీకుమారుడు బైకుతో సహా వరద ఉధృతిలో కొట్టుకుపోయారు. అయితే వాగులోని చెట్లను పట్టుకొని ఈదుకొంటూ వారు సురక్షితంగా ఒడ్డుకు చేరారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న పోలీసులు వాగు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

మిరప పంట రక్షణకు నిరంతరం పర్యవేక్షణ

● ఉద్యానశాఖ అధికారి గోపీచంద్

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మిరప పంటకు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు పలు సూచనలు, సలహాలు ఇస్తామని ఉద్యానవనశాఖ అధికారి గోపీచంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రజ్యోతిలో సోమవారం ప్రచురితమైన పురుగులు-తెగుళ్ళు అనే శీర్షికకు మంగళవారం వివరణ ఇచ్చారు. జిల్లాలో 22,330 హెక్టార్లలో మిరప సాగు చేశారన్నారు. జిల్లాలో ఉద్యానశాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులకు నిరంతరం సలహాలు, తగిన సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా క్షేత్ర సందర్శన ద్వారా రైతులతో ముఖాముఖిలో పాల్గొంటున్నారన్నారు. మిరప పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతు సేవా కేంద్రం సిబ్బంది ఫోన్, వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంట పొలాలను సందర్శించి చీడపీడల నివారణకు తగు సూచనలు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గాయపడిన గొర్రెపిల్లలకు చికిత్స

సంతనూతలపాడు, డిసెంబరు 3: చిలకపాడులో పాలపర్తి రాంబాబుకు చెందిన గొర్రెలదొడ్డిలో ఆదివారం అర్ధరాత్రి వీధి కుక్కల దాడిలో గాయపడిన గొర్రెపిల్లలకు పశువైద్యశాఖ అధికారి డాక్టర్ ప్రతాప్‌రెడ్డి మంగళవారం వైద్యసేవలు అందించారు. గొర్రెల దొడ్డికి ఎత్తైన గోడను లేదా ఇనుప చువ్వల కంచెను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాగా చిలకపాడులో వీధికుక్కల దాడిలో చనిపోయిన గొర్రెపిల్లలకు నష్టపరిహారం అందించాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం కార్యదర్శి కిలారి పెద్దబ్బాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గాయపడ్డ గొర్రెపిల్లలను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎ.శేషారావు పాల్గొన్నారు.

సర్వే యాప్‌లో నమోదు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వేలో గుర్తించిన ప్రతి జననాన్ని, మరణాలను, శిశు మరణాలను నెలవారీగా క్రమం తప్పకుండా మొబైల్‌యాప్‌లో నమోదు చేయాలని డీఆర్వో చిన్నఓబులేషు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో మంగళవారం అంగన్‌వాడీ, ఆశావర్కర్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో స్టాటిస్టికల్ అధికారులు బిజు జార్జ్, మల్లికార్జునరావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జేసీని కలిసిన రెవెన్యూ అసోసియేషన్

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు మంగళవారం రాత్రి స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఇటీవల ఎన్నికైన కలెక్టరేట్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ నాయకులు పిన్నిక మధుసూదన్ ఈ సందర్భంగా జేసీకి పరిచయంచేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు బి.సత్యసాయి శ్రీనివాసరావు, కార్యదర్శి బి.రాజశేఖర్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తానంటూ రూ.25 లక్షలు తీసుకున్నారు

● డాక్టర్ అశోక్‌బాబు ఫిర్యాదు

ఒంగోలు(క్రైం), డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి): తనకు ఎమ్మెల్యే టిక్కెట్ విషయంలో సహకరిస్తానంటూ ఎంపీపీ అంకమ్మరెడ్డి రూ.25లక్షలు తీసుకున్నారని ఆరోగ్యశ్రీ మాజీ ప్రత్యేకాధికారి డాక్టర్ యాదాల అశోక్‌బాబు తెలిపారు. మంగళవారం ఒంగోలులోని తన ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడారు. చినగంజాం ఎంపీపీ కె.అంకమ్మరెడ్డి తన అవసరాల కోసం రూ.25లక్షలు నగదు తీసుకొని ఎమ్మెల్యే టిక్కెట్ విషయంలో సహకరిస్తానని చెప్పారని, మాజీ మంత్రి బాలినేని కుటుంబంతో మంచి సంబంధాలు ఉన్నాయంటూ హామీ ఇచ్చారని తెలిపారు. అయితే చాలా రోజులుగా తిరిగి నగదు ఇవ్వలేదని, ఈ విషయం బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు ప్రణీత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదన్నారు. ఈక్రమంలో తనకు అంకమ్మరెడ్డి ఇచ్చిన రూ.25 లక్షల చెక్కును బ్యాంక్‌లో మూడు పర్యాయయాలు వేసినా బౌన్స్ అయినట్లు వెల్లడించారు. అదేవిధంగా డబ్బులు అడిగేందుకు వెళితే తనను కులం పేరుతో అంకమ్మరెడ్డి దూషించారని చెప్పారు. ఈమేరకు తాలుకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కులదూషణ, చీటింగ్ కింద కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ విషయంపై తన వెనుక ఎవరూ లేరని ఆయన స్పష్టం చేశారు.

బీమా పథకాలపై అవగాహన

కొత్తపట్నం, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కలిగివుండాలని జిల్లా లీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రమేష్ పేర్కొన్నారు. మంగళవారం కొత్తపట్నంలో పొదుపు సంఘాల మహిళలతో ఆయన ప్రసంగించారు. జిల్లా మత్స్యశాఖ జేడీ చంద్రశేఖరరెడ్డి, కెనారా బ్యాంకు డీఎం రమేష్‌స్వామి, సీనియర్ మేనేజర్ విక్రమ్, ఆదిత్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

మద్దిపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మద్దిపాడులోని పైపాలెంలో గల భవిత సెంటర్‌లో మంగళవారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ఎంఈవోలు ఆంజనేయులు, ఎం.శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శేషగిరి, ఉపాధ్యాయులు కోటిరెడ్డి, నరసింహారావు, నాగలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల తేదీల్లో మార్పులు

● 7 నుంచి ప్రారంభం

సంతనూతలపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు జడ్పీహైస్కూల్లో ఈనెల 5వ తేదీ నుంచి జరగనున్న 71వ ఆంధ్ర సీనియర్స్ పురుషులు, మహిళల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ తేదీల్లో స్వల్ప మార్పులు జరిగినట్లు నిర్వాహకులు సూదనగుంట క్రిష్ణమూర్తి, కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుర్రా భాస్కరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో తేదీల మార్పు జరిగిందన్నారు. ఈపోటీలను ఈనెల 7నుంచి 10వ తేదీ వరకు జరుగుతాయని, కేంద్ర మంత్రి పి.చంద్రశేఖర్ ప్రారంభిస్తారని వారు పేర్కొన్నారు.

రేషన్‌షాపులపై 6ఎ కేసులు

నాగులుప్పలపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరులోని గల రేషన్‌దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం దాడులు చేశారు. 29వ షాపులో 85 బస్తాలు, 30వ షాపులో 25 బస్తాలు రేషన్ బియ్యం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. సదరు రేషన్‌షాపు డీలర్లపై 6ఎ కేసులు నమోదు చేశారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఫిరోజ్ బాషా, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీ పాల్గొన్నారు.

ఐదు మద్యం బాటిళ్లు స్వాధీనం

టంగుటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): టంగుటూరులోకి ప్రవేశించే సర్వీసు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద ఎస్సై నాగమల్లేశ్వరరావు తనిఖీలు చేస్తుండగా స్థానిక వెస్ట్ పోతుల చెంచయ్య కాలనీకి చెందిన షేక్ మౌలాలి ఐదు మద్యం బాటిళ్లతో పట్టుబడ్డాడు. వాటిని స్వాధీనం చేసుకొని అతనిని అరెస్టు చేశారు.

భారీ వర్షం.. పొంగిన వాగులు


ఉధృతంగా హనుమాపురం వాగు

నాగులుప్పలపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో మంగళవారం వేకువజాము నుంచి మండల పరిధిలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఎగువ ప్రాంతంలోని వరద నీరు నాగులుప్పలపాడు-తిమ్మనపాలెం రోడ్డులోని కొత్తకోట, హనుమాపురం వాగులకు చేరి పొంగి ప్రవహించాయి. దాంతో ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కాగా తుఫాన్ ప్రభావంతో మంగళవారం వేకువజాము నుంచి కురిసిన భారీ వర్షానికి చదలవాడ రామన్నచెరువు నిండిపోయింది. దీంతో వర్షపు నీరు ఇటీవల కట్ట తెగిన ప్రాంతం నుంచి 216 జాతీయ రహదారిపైకి చేరింది. దాంతో వాహనాల రాకపోకలను గ్రామంలోని పాత రోడ్డు మార్గం ద్వారా మళ్లించారు.

మహిళకు గాయాలు

మద్దిపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గుండ్లాపల్లి మహి ఆగ్రోస్ సమీపంలో స్కూటీ అదుపుతప్పి మహిళకు గాయాలయ్యాయి. మంగళవారం మార్టూరుకు చెందిన మహాలక్ష్మి తన స్కూటీపై ఒంగోలులో ఒక శుభకార్యానికి హాజరై తిరిగి వెళుతుండగా లారీ వేగంగా రావడంతో ఆమె భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో స్కూటీ అదుపు తప్పి కిందపడటంతో ఆమెకు గాయాలు కాగా ఒంగోలులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

5,6 తేదీల్లో పాలిటెక్నిక్ ఫెస్ట్

ఒంగోలు విద్య, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 5,6వతేదీల్లో రీజనల్ పాలిటెక్నిక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖమంత్రి డీఎస్‌బీవీ.స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

కిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స


మాట్లాడుతున్న వైద్యులు

ఒంగోలు(రూరల్), డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని కిమ్స్ వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్సను వైద్యనిపుణులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ గుండె వైద్యనిపుణుడు లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ 55 ఏళ్ల గల వ్యక్తి ఆయాసం, గుండెదడతో బాధపడుతూ తమ వైద్యశాలకు వచ్చినట్లు చెప్పారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి అసెండింగ్ అయోర్టి అన్యూరిటిజం వ్యాధిగా గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి వ్యాధి వెయ్యి మందిలో ఒకరికో, ఇద్దరికో వస్తుందన్నారు. ఇది చికిత్స సమయంలో ప్రాణాంతకంగా ఉంటుందని, దీంతో శస్త్రచికిత్స ద్వారా కృత్రిమ కవాటం, అయోర్టిక్ రూట్‌ను విజయవంతంగా అమర్చినట్లు వెల్లడించారు. బాధితుడు త్వరగా కోలుకోవడంతో ఐదోరోజునే డిచ్చార్జి చేశామని చెప్పారు. ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్యులు లక్ష్మారెడ్డి, రామకృష్ణ, వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీహరిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో వైద్యశాల ఈడీ టి.గిరినాయుడు పాల్గొన్నారు.

కొరడా ఝుళిపించిన రవాణాశాఖ

● 50 కేసుల నమోదు.. రూ.1.80లక్షల జరిమానా

ఒంగోలు (క్రైం)డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో మంగళవారం రవాణాశాఖ ముమ్మర తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని వాహనదారులపై 50 కేసులు నమోదు చేసి రూ.1.80 లక్షలు జరిమానా విధించినట్లు డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల తెలిపారు. రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ లేకుండా మోటార్‌సైకిళ్ళు నడిపడం, సరైన పత్రాలు లేకుండా వాహనచోదన చేసేవారిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా 20 మోటార్‌సైకిళ్ళు సీజ్ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనచోదకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటార్‌ఇన్‌స్పెక్టర్లు కె.జయప్రకాష్, ధర్మేంద్ర, భానుప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

పన్ను చెల్లించని గృహాలకు కొళాయిల తొలగింపు


● పరిశీలించిన కమిషనర్

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో దీర్ఘకాలికంగా పన్నులు బకాయి ఉన్న గృహాలకు తాగునీటి కొళాయిలను తొలగించారు. కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు రెవెన్యూ, సచివాలయ, ఇంజనీరింగ్ సిబ్బంది వేర్వేరు బృందాలుగా నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ మేరకు వారు ముందుగా పన్ను బకాయిలు చెల్లించాలని సమాచారం అందించడంతోపాటు కొంత గడువు ఇచ్చారు. అయితే కొందరు పన్నులు చెల్లించకపోవడంతో తాగునీటి సరఫరా నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అధిక మొత్తంలో ఉన్నవారు తప్పనిసరిగా పన్నులు చెల్లించాలన్నారు. అలాగే రూ.3వేలకు మించి పైన బకాయిలు ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా చెల్లించాలని కోరారు. కొళాయి తొలగించిన తర్వాత కూడా పన్నులు చెల్లించకుంటే శాఖపరంగా రెడ్ నోటీసులు అందజేసి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి కార్పొరేషన్ కార్యాలయంలో పన్నుల చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, సెలవు రోజుల్లో కూడా పన్నులు చెల్లించవచ్చని కమిషనర్ తెలిపారు.



పన్ను చెల్లించని గృహానికి కొళాయి కట్ చేస్తున్న అధికారులు


జన్మదిన శుభాకాంక్షలు
నిగర్వి, నిస్వార్ధపరుడు, మంచి మనిషి, ప్రజా నాయకుడు, సేవకుడు, హ్యాట్రిక్ విజేత,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామాత్యులు
డాక్టర్ శ్రీ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరెన్నో పుట్టినరోజులు
జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....మీ
శ్రీ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం (పోర్టులు, హార్బర్లు)
కార్పొరేషన్ ఛైర్మన్
పోకూరి రవీంద్రబాబు
టిడిపి మండల అధ్యక్షులు,
జరుగుమల్లి మండలం
పోటు శ్రీనివాసుమురళి (పెదబాబు)
సీనియర్ టిడిపి నాయకులు,
కామేపల్లి గ్రామం, జరుగుపల్లి మండలం
గాలి సందీప్
గ్రామ సర్పంచ్, వర్ధినేనివారిపాలెం,
జరుగుమల్లి మండలం
జరుగుమల్లి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
సహృదయుడు, నిగర్వి, మచ్చలేని మనిషి, అజాత శత్రువు, హ్యాట్రిక్ విజేత,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి
డాక్టర్ శ్రీ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి గారికి
జన్మదిన శుభాకాంక్షలు. నిండు నూరేళ్ళూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ,
మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.... మీ
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం (పోర్టులు, హార్బర్లు) కార్పొరేషన్ ఛైర్మన్
శ్రీ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు
బొడ్డపాటి యల్లమంద నాయుడు, TDP అధ్యక్షులు, కొండపి మండలం
బత్తుల నారాయణస్వామి, బిసి సెల్ రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, ముప్పవరం, కొండపి మండలం
తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు, నెన్నూరుపాడు, కొండపి మండలం
చాగంరెడ్డి నరసారెడ్డి, టీడీపీ నాయకులు, తాటాకులపాలెం, కొండపి మండలం
కొర్రపాటి వీరభోగవసంతరావు, టిడిపి నాయకులు, అనకర్లపూడి
దామా మురళీధర్, టీడీపీ నాయకులు, కట్టుబడివారిపాలెం, కొండపి మండలం
బూదవాటి సోమయ్య, టీడీపీ నాయకులు, కొండపి గ్రామం, కొండపి మండలం
దేపూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు, కొండపి
వీరమోసు మస్తాన్ (గాయత్రి), టిడిపి నాయకులు, కొండపి
ముక్కు ప్రసాద్, టీడీపీ నాయకులు, మిట్టపాలెం
ఐనంపూడి రమేష్, టీడీపీ నాయకులు, మిట్టపాలెం
రావెళ్ల వెంకట రఘునాథ్‌బాబు (రమేష్), టిడిపి నాయకులు, కొండపి
యనమద్ది వెంకటేశ్వర్లు (కోటా), టీడీపీ నాయకులు, కొండపి
చాగంటి శేషయ్య, టీడీపీ నాయకులు, కొండపి గ్రామం
వేముల మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు, చవటపాలెం
తానికొండ ఆంజనేయులు, టీడీపీ నాయకులు, చవటపాలెం
కందిమళ్ళ లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు, పెట్లూరు
మూలె రామిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్, పెట్లూరు
మూలె కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, పెట్లూరు
బొల్లినేని కృష్ణ, టీడీపీ నాయకులు, కోయవారిపాలెం
తుళ్లూరి బాలచెన్నయ్య, టీడీపీ నాయకులు, చిన్నకండ్లగుంట
వేజెండ్ల రవీంద్రబాబు, టీడీపీ నాయకులు, ముప్పరాజుపాలెం
మన్నెం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు, ముప్పరాజుపాలెం
జరుబుల సుధాకరరావు, టీడీపీ నాయకులు, ముప్పరాజుపాలెం
వేజండ్ల సుధాకరరావు, టీడీపీ నాయకులు, ముప్పరాజుపాలెం
చిన్నం వీరాస్వామి, టీడీపీ నాయకులు, మిట్టపాలెం గ్రామం, కొండపి మండలం
కొండాబత్తిన హరిబాబు, టీడీపీ నాయకులు, మిట్టపాలెం
రావిపాటి బాలకృష్ణ, టిడిపి నాయకులు, మిట్టపాలెం
దామా శ్రీహరిరావు, టీడీపీ నాయకులు, కట్టబడివారిపాలెం
గుండపనేని రామ్మూర్తినాయుడు, టిడిపి నాయకులు, కె. ఉప్పలపాడు
నేలపాటి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, కె. ఉప్పలపాడు
బొల్లినేని నరశింహం, టిడిపి గ్రామ నాయకుడు, పెట్లూరు
చింతల వెంకటరావు, టీడీపీ నాయకులు, గోగినేనివారిపాలెం
కొమ్మాలపాటి లక్ష్మీనర్సు, సర్పంచ్, గోగినేనివారిపాలెం
బొద్దులూరి లక్ష్మీ ప్రసన్న మోహన్‌రావు, తెలుగు మహిళా నాయకురాలు, గోగినేనివారిపాలెం
కందిమళ్ల రమేష్, టిడిపి నాయకులు, కొండపి
యనమద్ది వెంకటేశ్వర్లు (పెద్దోడు), టిడిపి నాయకులు, కొండపి
భూమా 2వ కోటిరెడ్డి, టిడిపి గ్రామ నాయకుడు, జాళ్లపాలెం
కొమ్మాలపాటి రాఘవరావు, టిడిపి నాయకులు, చోడవరం
రావిపాటి నారాయణ, మాజీ సర్పంచ్, చోడవరం
ఆరితోటి ఝాన్సీరాణి బాబూరావు, సర్పంచ్, పెట్లూరు
పెరిదేవి, టిడిపి గ్రామ పార్టీ
ఈదర కిరణ్‌కుమార్, టీడీపీ నాయకులు, కొండపి గ్రామం, కొండపి మండలం
కొండపి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



పండుగ సెలవులు నిర్ణయం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు జాతీయ, పండుగ రోజుల్లో వేతనంతో కూడిన సెలవులను ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గుంటూరులోని కార్మికశాఖ కార్యాలయంలో మంగళవారం కార్మికశాఖ సంయుక్త కమిషనర్ ఎస్.శ్రీనివాస కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జాతీయ పండుగలు 5, పండుగ దినాలు 4గా నిర్ణయి చారు. జాతీయ పండుగలు జనవరి 26న గణతంత్ర దినోత్సవం, మే 1న కార్మిక దినోత్సవం, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, అక్టోబరు 2న గాంధీజయంతి, నవంబరు 1న అంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్స వం, పండుగ దినాలు జనవరి 15న కనుమ, మార్చి 31న రంజాన్, ఆగస్టు 27న వినాయక చవితి, డిసెంబరు 25న క్రిస్మస్ పండుగలకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని నిర్ణయించారు.

ప్రకటన

మా క్లయింట్ అయిన ఒంగోలు పట్టణం దిబ్బలరోడ్డు యందు నివాసం రావి తిరుపతయ్య గారి కుమారుడు సురేష్ గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

దిగువ షెడ్యూల్ ఆస్తిని ది.05.11.2024న నాడు మా క్లయింట్ ఒంగోలు రూరల్ మండలం త్రోవగుంట నివాసి చెరుకూరి రామయ్య గారి కుమార్తె ఆదిలక్ష్మి గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందం చేసుకొని రూ.10,00,000/- చెల్లించి విక్రయ ఖరారు అగ్రిమెంటు పొందియుండిన దరిమిల చెరుకూరి ఆదిలక్ష్మి గారు సదరు అగ్రిమెంట్ షరతులు ప్రకారం షెడ్యూల్ ఆస్తిని రిజిస్టర్ చేయక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత ఒంగోలు రెండవ అదనపు జిల్లా కోర్టు వారి యందు O.S.No. 166/2018 అను వెంబడి దావా దాఖలు చేసియుండినారు. సదరు దావా నిల్వలో ఉండినను చెరుకూరి ఆదిలక్ష్మి షెడ్యూల్ ఆస్తిని ఇతరులకు విక్రయించుటకు బేరసారములు చేయుటకు ప్రయత్నం చేయుచున్నట్లుగా మా క్లయింట్‌కు రూఢీగా తెలియవచ్చినది. ఎవరు అయినను షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరిపించినను సదరు లావాదేవీలు క్రయవిక్రయాలు మా క్లయింట్‌ను బద్ధపరుచజాలవు అని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రర్, ఒంగోలు మండలం, ముక్తినూతలపాడు మండలం, ముక్తినూతలపాడు గ్రామం సర్వే నెం. 155/E యందలి ఎ.0.19 1/2 సెంట్ల ఇండ్ల స్థలము దిగువ హద్దుల యందు గల ఆర్.సి.సి. దాబా మరియు ఖాళీ స్థలం. **తూర్పు:** బొయిన పాపారావు గారి ఆస్తి 45 లింకులు, **దక్షిణం:** దగ్గుబాటి చెంచయ్య గారి ఆస్తి 68 లింకులు, **పడమర:** 12 లింకులు బజారు - 43 లింకులు, **ఉత్తరం:** యం.నాగరత్నం గారి ఆస్తి - 76 లింకులు. ఈ హద్దుల యందలి 19 గదులు స్థలం అందుగల భవనం.

ఇట్లు : **ఇనకొల్లు వెంకటేశ్వర్లు, బాలచెన్నయ్య**
న్యాయవాదులు, ఒంగోలు





'అవినీతి కిలాడీ' పుస్తకాల పంపిణీ

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో సీపీఎం నాయకులు మంగళవారం అదానీ అవినీతి కిలాడీ రక్షణలో పాలకులు అనే ప్రత్యేక సంచికను ప్రజలు పంపిణీ చేశారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యుడు జి.రమేష్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో అదానీ అక్రమాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తంబి శ్రీనివాసులు, ఎస్‌డీ.హుస్సేన్, టి.మహేష్, వీవీ.రావు, షేక్ పీరు, శ్రీనివాసరావు, రామకృష్ణ, భావన్నారాయణ పాల్గొన్నారు.

ఐఎంఏ నగర కమిటీ నియామకం

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నగర యూనిట్ నూతన కమిటీ నియామకం మంగళవారం జరిగింది. స్థానిక సంతపేటలోని ఐఎంఏ హాలులో జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారి డాక్టర్ మన్నే వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. అధ్యక్షుడిగా బి.శివసీతారామయ్య, కార్యదర్శిగా జాలాది మణిబాబు, కోశాధికారిగా ఎం.రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా జాకబ్ జెకర్యా, సంయుక్త కార్యదర్శిగా బి.సురేష్‌బాబు, నిర్వాహక సభ్యులుగా తిరుమలరావు, ఎం.రంగనాథ్‌బాబు ఎన్నికయ్యారు.







10న ఎమ్మెల్యే దామచర్లకు సత్కారం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కు ఈనెల 10తేదీన జిల్లా నాయిబ్రాహ్మణ ఆత్మీయ సన్మానం నిర్వహిస్తున్నట్లు టీడీపీ సాధికార సమితి నాయకుడు పిల్లుట్ల సుధాకర్ తెలిపారు. మంగళవారం ఒంగోలులోని హైదరీ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాయిబ్రాహ్మణ కులానికి పెద్దపీట వేశారన్నారు. ఇద్దరికి టీటీడీ దేవస్థానం పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పించారని చెప్పారు. టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారావు, ఎన్.నరేష్, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్‌లో ప్రమాణస్వీకారం చేసిన రుద్రకోటి సదాశివ, జిల్లా నుంచి డైరెక్టర్‌గా నియమితులైన నిడమానూరి రమేష్‌లకు కూడా సన్మానం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గుంటూరు రాంబాబు, కాపరపు శ్రీను, పెళ్లూరు చిన్నవెంకటేశ్వర్లు, కొణిజేటి రామకృష్ణ, నాదెళ్ళ రాఘవ, నిర్మాను హనుమంతరావు, మాజీవరపు అజయ్, అన్నంగి సురేష్, కలవపూడి శివ, కరవది వేణు, ముద్దపాటి వెంకటరావు, విప్పకుంట రామాంజనేయులు, ఆళ్లగడప స్వామి తదితరులు పాల్గొన్నారు.

7లోపు రీకౌంటింగ్‌కు ఫీజు చెల్లించాలి : డీఈవో

ఒంగోలు విద్య, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): డీఈఎల్‌ఈడీ మొదటి సంవత్సరం సప్లమెంటరీ(2018-20) పరీక్ష ఫలితాలపై ఏమైనా అనుమానాలు ఉంటే ఈనెల 7వతేదీ లోపు రీకౌంటింగ్ కోసం ఫీజు చెల్లించాలని డీఈవో కిరణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరక్షా ఫలితాల డమ్మీ మార్కుల జాబితాలు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు ఎవరైనా రీ కౌంటంగ్‌కు దరఖాస్తు చేయాలనుకుంటే సబ్జెక్టుకు రూ.500 చొప్పున సీఎఫ్ఎంఎస్ ద్వారా చలానా తీసి డమ్మీ మార్కుల జాబితాను జతచేసి సెల్ఫ్ అడ్రసు కవర్‌తో నేరుగా అందజేయాలని ఆయన కోరారు.

నాలుగు సెల్ టవర్ల ఏర్పాటుకు అనుమతి

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఆర్‌వోఎఫ్ఆర్ యాక్టును అనుసరించి సెల్ టవర్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. స్థానిక కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం సాయంత్రం కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన సమావేశం జరిగింది. మార్కాపురం డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో సెల్ టవర్స్ అవశ్యకతపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి నాలుగు సెల్ టవర్స్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. సమావేశంలో డీఎఫ్‌వో సందీప్ కృపాకర్, శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకటశివప్రసాద్, ట్రైబల్ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

పథకాల అమలుపై మాగుంట సమీక్ష

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పలు సూచనలు చేశారు. ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో మంగళవారం కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పలు అంశాల వారీగా సమీక్షించారు. సమావేశంలో కేంద్ర అధికారులు పాల్గొన్నారు.

- రాష్ట్రంలో ఖేలో ఇండియా(క్రీడల) పథకం కింద క్రీడల మౌలిక సదుపాయాలపై ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. దీనిపై కేంద్ర క్రీడలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ సమాధానం ఇస్తూ ఖేలో ఇండియా పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.112.44 కోట్లు మంజూరు కాగా రూ.52.47 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.









రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





ఘటనను పరిశీలిస్తున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు(ఇన్‌సెట్లో) కల్యాణ్‌రామ్ (ఫైల్)

విల్లాస్ నిర్మాణ సామగ్రి రోడ్డుపై నిల్వ చేయడంతో ఢీకొట్టిన బైక్

మరో యువకుడికి బలంగా, మరో బైక్‌పై ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలు

నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని కుటుంబ సభ్యుల ఆవేదన

వేటపాలెం/చీరాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : టీనేజీ నిండలేదు.. కానీ నిండు నూరేళ్ల నిండాయి. విహారం కాస్తా విషాదంగా ముగిసింది. తప్పు ఎవరిదైనా ఆ కుటుంబానికి పూడ్చలేని నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే.. వేటపాలెం మండలం నాయినిపల్లికి చెందిన ఎర్రవరపు కల్యాణ్‌రామ్, సర్వోదయ కాలనీకి చెందిన కంచర్ల మనోజ్, వేటపాలేనికి చెందిన ఏ కోటేశ్వరరావు, కే వెంకటేష్‌లు సోమవారం పొట్టిసుబ్బయ్యపాలెం సముద్రతీరానికి రెండు బైక్‌లపై వెళ్లారు. రాత్రికి తిరిగి వచ్చే సమయంలో పొట్టిసుబ్బయ్యపాలెం దాటిన తరువాత క్రిస్టల్ సీఫుడ్స్ కంపెనీ సమీపంలో నిర్మిస్తున్న విల్లాస్ ముందు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. విల్లాస్ నిర్మాణానికి సంబంధించిన సిమెంట్, కంకరు కువ్వ రోడ్డు పైన పోసి ఉంది. కల్యాణ్‌రామ్, మనోజ్‌లు వస్తున్న బైక్ కంకరు కువ్వపైకి ఎక్కి అదుపుతప్పింది. దీంతో కల్యాణ్‌రామ్(19) ఎగిరి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మనోజ్ కాలికి తీవ్ర గాయమైంది. వెనుకనే వస్తున్న కోటేశ్వరరావు, వెంకటేష్ కూడా కింద పడి స్వల్పంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వేటపాలెం ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలసి వచ్చి మృతదేహంతో సహా, క్షతగాత్రులను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.



విషణ్ణ వదనాలతో కుటుంబ సభ్యులు

ఆ కష్టం ఎవరికీ రాకూడదు

కల్యాణ్‌రామ్ కుటుంబ సభ్యులు ఏరియా వైద్యశాలకు వచ్చారు. కల్యాణ్‌రామ్ తండ్రి ఎనిమిదేళ్ల కిందట గుండెపోటుతో మృతి చెందారు. చెల్లెలకు ఇటీవల వివాహమైంది. తల్లి రాజ్యలక్ష్మీ, నాయనమ్మ ఆదిలక్ష్మితో ఉంటాడు. ఐటీఐ చదివిన కొడుకు చేతికందొస్తున్నాడు.. తమ కష్టాలు తీరుతాయని భావించిన వారిపై విధి పగబట్టింది. ఇక మాకు దిక్కెవరంటూ నాయనమ్మ వెక్కి వెక్కి ఏడుస్తుండడం అందర్నీ కలచివేసింది. మృతుని కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు. విల్లాస్ నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుపై వదిలేసిన సిమెంట్, కంకరు కువ్వపైకి బైక్ ఎక్కి అదుపు తప్పి పడిపోవడంతో అతను చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలి

ఏపీఐఐసీ చైర్మన్ రామరాజుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

పర్చూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. మంగళవారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలసి ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తున్న క్రమంలో నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలని కోరారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించాలని కోరారు. పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం కల్పించాలన్నారు.





భూ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి

● కలెక్టర్ ఆదేశం ● వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన సర్వేయర్లకు షోకాజ్ నోటీసులు



మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో భూకబ్జాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి మంగళవారం సాయంత్రం సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూకు సంబంధించిన గ్రీవెన్స్, పత్రికా కథనాలతో పాటు సుమోటోగా ఆయా అంశాలను చేపట్టి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డ్ భూములు కబ్జా, ఆక్రమణలకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించాలని చెప్పారు. ఆ భూముల స్వభావాన్ని బట్టి బాధ్యులకు చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాటిని కాపాడాలన్నారు. కేవలం నోటీసులు ఇచ్చి సరిపెట్టుకోకుండా, ఆ సమస్యను సహేతకంగా పరిష్కారం చూపాలని సూచించారు. కుటుంబ సమస్యలను భూకబ్జాలుగా చూపి రెవెన్యూ సమస్యలుగా పేర్కొనవద్దన్నారు. ఈ నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నందున ఇప్పటికే నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీలను ఆన్‌లైన్ చేసి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేయాలన్నారు. కాగా వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన వెలిగండ్ల, పుల్లలచెరువు సర్వేయర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఆర్వో చినఓబులేషును కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించిన వకాలత్, పునఃసమీక్ష, తదితర పిటీషన్లను సకాలంలో దాఖలు చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ రేషన్ డీలర్ల ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామని చెప్పారు. రేషన్ కార్డులు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో అదనపు దుకాణాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే పంపించాలని ఆదేశించారు. జిల్లా నుంచి వెళ్తున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంశాల వారీగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్, సర్వేశాఖ సహాయ సంచాలకులు గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.







అప్పు ఇచ్చిన పాపానికి వ్యాపారి దారుణహత్య

మృతుడు కాశీరావు సొంతూరు దొనకొండ

సర్జికల్ బ్లేడుతో మెడ కోసిన నిందితుడు

ఆర్థిక లావాదేవీలే హత్యకు కారణం

నిందితుడిని ఇంటి పైగదిలో ఉంచిన వ్యాపారి

అప్పు తీర్చేదాకా ఉండాలని షరతు

అప్పుపై నిలదీయడంతో వ్యాపారి హత్య

లొంగిపోయిన నిందితుడు...?

నిందితుడు శేఖర్‌గౌడ్ స్వస్థలం నల్లగొండ జిల్లా గట్టుప్పల్



కాశీరావు(ఫైల్)

హయత్‌నగర్, డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): ఆర్థిక లావాదేవీల్లో భాగంగా అప్పు ఇచ్చిన వ్యాపారి అప్పు తీసుకున్న వ్యక్తి చేతిలో దారుణ హత్యకు గురైన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. నిందితుడు సర్జికల్ బ్లేడుతో వ్యాపారి మెడ కోసి హత్య చేశాడు. అనంతరం రక్తం దుస్తులతోనే హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడని సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దొనకొండ గ్రామానికి చెందిన యక్కలి కాశీరావు(37) ఇరవై సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి భాగ్యలత అరుణోదయనగర్ కాలనీ రోడ్డు నంబర్-3లో ఉంటున్నాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాశీరావు సెకండ్ హ్యాండ్ కార్లు అమ్మడం కొనడం, చీటీలు, రియల్ ఎస్టేట్, డైలీ ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అద్దెకు కార్లు ఇవ్వడం వంటి వ్యాపారాలు చేస్తున్నాడు. తన వద్ద ఫైనాన్స్ తీసుకునే వారి ద్వారా నల్లగొండ జిల్లా గట్టుప్పల్‌కు చెందిన శేఖర్‌గౌడ్ (24) కాశీరావుకు పరిచయం అయ్యాడు. స్విగ్గిలో డెలివరీ బాయ్‌గా పని చేసి మానేసిన శేఖర్‌గౌడ్ ప్రస్తుతం సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారం చేస్తున్నాడు.

అప్పుపై ప్రశ్నించినందుకు హత్య

విలాసాలకు, చెడు వ్యసనాలకు అలవాటు పడిన శేఖర్ గౌడ్ రెండేళ్ల క్రితం కాశీరావు వద్ద ఒకసారి రూ. 1.50లక్షలు, మరోసారి రూ. 3.60లక్షలు అప్పుగా తీసుకున్నాడు. గడువు ముగిసినా తీసుకున్న అప్పు చెల్లించకుండా తప్పించుకు తిరుగుతుండటంతో శేఖర్‌ను పరిచయం చేసిన వ్యక్తుల ద్వారా గట్టుప్పల్ వెళ్లి పట్టుకున్నాడు. తన అప్పు తీర్చేంత వరకు తనతో పాటే ఉండాలంటూ.. శేఖర్‌ను తన ఇంటిపైన పోర్షన్‌లో నివాసం ఉంటున్న ఇద్దరు యువకులు శంకర్, సాయితో జత చేశాడు. ఈ క్రమంలో కొంతకాలంగా కాశీరావు తన వ్యాపారాల నిమిత్తం తనతోపాటు శేఖర్‌గౌడ్‌ను తీసుకెళ్లేవాడు. అందుకు ప్రతిఫలంగా కొంతడబ్బులు ఇచ్చేవాడు. ఇలా ఉండగా.. మంగళవారం ఉదయం 8 గంటలకు పైగదిలో ఉండే శంకర్, సాయిలు డ్యూటికి వెళ్లిన సమయంలో.. సుమారు 9.50 గంటలకు కాశీరావుపై పోర్షన్‌కు వెళ్లాడు. అక్కడ గదిలో ఒంటరిగా ఉన్న శేఖర్‌గౌడ్‌తో అప్పు తీసుకున్న డబ్బుల విషయంపై అడిగినప్పుడు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. డబ్బుల కోసం నన్ను ఇంతలా వేధిస్తావా అంటూ.. కోపోద్రిక్తుడైన శేఖర్‌గౌడ్ తన వద్ద ఉన్న సర్జికల్ బ్లేడుతో కాశీరావు మెడను కోశాడు. తీవ్రగాయాలపాలైన కాశీరావు అక్కడికక్కడే రక్తం మడుగులో కుప్పకూలి మృతిచెందాడు. అనంతరం శేఖర్‌గౌడ్ రక్తపు మరకలతో కిందకు వెళ్తుండగా.. కింది అంతస్థులో దుస్తులు ఆరేస్తూ కాశీరావు భార్య సుమలత ఎదురుపడింది. 'నీ భర్తను చంపేశాను వెళ్లి చూసుకోపో' అంటూ సుమలతను హెచ్చరించి వెళ్లిపోయాడు. సుమలత గదిలోనికి వెళ్లిచూడగా భర్త కాశీరావు రక్తం మడుగులో కుప్పకూలిపోయి కనిపించాడు. సుమలత కేకలు వేస్తూ బిగ్గరగా ఏడుస్తుండటంతో చుట్టు పక్కల వారు అక్కడికి చేరుకున్నారు.

లొంగిపోయిన శేఖర్‌గౌడ్..?

కాశీరావును హత్య చేసిన శేఖర్‌గౌడ్ రక్తపు దుస్తులతోనే నేరుగా హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు లొంగిపోయినట్లు తెలుస్తోంది. కాశీరావు భార్య సుమలత పోలీసులకు ఫోన్ చేయడంతో వెంటనే వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి, హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్, ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీంలను రప్పించి వేలిముద్రలను సేకరించారు. హత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు చెబుతున్నా లొంగిపోయాడని సమాచారం.

గుర్తుతెలియని వ్యక్తులు కారులో వచ్చారంటున్న స్థానికులు

హత్య జరగడానికి ముందు కాశీరావు ఇంటికి గుర్తుతెలియని వ్యక్తులు కారులో వచ్చినట్లు కొందరు స్థానికులు తెలిపారు. బలంగా ఉన్న కాశీరావును శేఖర్‌గౌడ్ ఒక్కడే హత్య చేయడం సాధ్యం కాదని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే శేఖర్‌గౌడ్ ఒక్కడే కాశీరావును హత్య చేశాడా..? ఎవరైనా సహకరించారా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. కాశీరావు భార్య సుమలత ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.









చంద్రబాబును కలిసిన డాక్టరు మన్నె రవీంద్ర

● మనువరాలి వివాహానికి ఆహ్వానం



ఆహ్వానపత్రికను అందజేస్తున్న రవీంద్ర

పుల్లలచెరువు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఉండవల్లిలోని సీఎం నివాసంలో టీడీపీ సీని యర్ నాయకుడు డాక్టర్ మన్నే రవీంద్ర మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 5న జరుగనున్న తన మనుమరాలి వివాహానికి ఆహ్వానించారు. వివాహ ఆహ్వానపత్రాన్ని అంద జేశారు. సీఎం సైతం తప్పనిసరిగా హాజరు అవుతానని చెప్పినట్లు డాక్టరు మన్నె రవీంద్ర తెలిపారు.

తెగుళ్ల నివారణకు సూచనలు

● పంట పొలాల్లో పర్యటించిన అధికారులు ● వర్షాలకు దెబ్బతిన్న పొలాల గుర్తింపు



మార్కాపురం మండలం గజ్జలకొండలో అధికారుల పర్యటన

బేస్తవారపేట డిసెంబరు 3, (ఆంధ్రజ్యోతి) : కందిపైరులో వాతావరణ మార్పులను బట్టి వెర్రితెగులు ఉధృతి కనిపిస్తోందని ఏడీఏ బాలాజీనాయక్ తెలిపారు. మండలంలోని సోమవారపేట గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఆ తెగులు ఆశించిన కందిలో పూతరాకుండా మొక్కలు గిడసబారి పోతాయన్నారు. ఆ తెగులు నివారణకు కందిలో మూడు గ్రాముల గంధకంపొడిని లేక 4ఎంల్ డైకోఫాల్ మందును ఒకలీటర్ నిటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలన్నారు. చివరి దశలో ఫెన్‌పైరాక్సిమెంట్ 5 శాతం ఈసీ 1.5 ఎం.ఎల్ చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో జక్కం మెర్సీ, ఉద్యానశాఖ అధికారి శ్వేత, సిబ్బంది నారా అదిగణేష్, మహబూబ్‌బాషా, సుజాత, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



త్రిపురాంతకంలో పొలం పిలుస్తోందిలో పాల్గొన్న అధికారులు

మార్కాపురం రూరల్ : మండలంలోని గజ్జలకొండ, బోడపాడు గ్రామాలలో మంగళవారం ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు సిబ్బంది పర్యటించారు. ఆ గ్రామాలలో రైతులు సాగుచేస్తున్న కంది, అలసంద పంటలను పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రైతులు విధిగా ఈ-క్రాప్ చేయిం చుకోవాలన్నారు. పంటలను ఈ-క్రాప్ చేయించుకుంటేనే ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రైతుసేవా కేంద్రాల సిబ్బంది నవీన్ కుమార్, పావనేశ్వరి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గిద్దలూరు : గడికోట ప్రాంతంలో పప్పుశనగ, పొగాకు పైర్లను ఏవో విజయబాస్కర్‌రెడ్డి పరిశీలిం చారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపుకోగలిగితే పంటకు నష్టం ఉండద న్నారు. లేకపోతే మొక్కలు చనిపోయే ప్రమాదం ఉందని సూచించారు.

కొమరోలు : వర్షాభావ పరిస్థితిల్లో పంటపొలాల్లో నీరునిల్వలేకుంగా చూసుకోవాలని ఏవో రాజశ్రీ తెలిపారు. మండలంలోని అల్లీనగరం, మిట్టమీదిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే సాగులో ఉన్న పైర్లపై రైతులు వెంటనే 19.19.19లు గాని, 14.0.35 ఒక ఎకరాకు కిలో చొప్పున పిచికారి చేయాలన్నారు. తద్వారా మొక్క నేరుగా పోషకాలు తీసుకుంటుందన్నారు.

ఎర్రగొండపాలెం రూరల్ : మండలంలోని గంజివారి పల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు పర్యటించారు. కంది, మిరప తదితర పంటలను ఉద్యానశాఖ అధికారి పి.ఆదిరెడ్డి, ఏవో కేవీ.శేషారెడ్డి సిబ్బందితో కలసి పరిశీ లించారు. రైతులకు తగు సూచనలు చేశారు. కార్య క్రమంలో ఏఈవో ఎల్ మాల్యాద్రిరెడ్డి, డి.ధనశ్వర నాయక్, మీరావలి, ఎస్ లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : మిరపలో కుచ్చు ముడత తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలని ఏవో జవహర్‌లాల్ నాయక్ సూచించారు. మండలంలోని నల్ల గుంట్ల, కొర్రప్రోలు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ క్రమంలో మిరపలో కుచ్చుముడుత తెగులు ఆశించడం గమనించారు. నివారణకు కాల్షియం నైట్రేట్ కిలో, మెగ్నీషియం సల్ఫేట్,కేజీ, బోరాన్ 0.5 కేజీ కలిపి ఎకరానికి 5 రోజుల వ్యవదిలో మూడుసార్లు పిచికారి చేయాలన్నారు. భాస్వరం ఎరువులు వేయ రాదన్నారు. నత్రజని, పొటాష్ ఎరువులను వినియో గించాలన్నారు. రబీలో సాగు చేసిన మినుము, జొన్న, మొక్కజొన్న, వరి, శనగ, మిరపలకు ఫసల్‌బీమా ఈ నెల 15 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో చైతన్య కుమార్, వీహెచ్‌ఏ మల్లునాయక్, ఏపీసీఎన్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

త్రిపురాంతకం : మండలంలోని మిరియంపల్లి, కంకణాలపల్లి గ్రామాల్లో ఏవో ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన వరి, మిరప పంటలను వ్యవసాయశాఖ సిబ్బంది రైతులతో కలిసి పరిశీలించారు. పంటలలో వచ్చే పలు రకాల తెగుళ్ల, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. తెగుళ్ల నివారణకు వినియోగించాల్సిన మందులను వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం : ముత్తుముల



ఎమ్మెల్యే ముత్తుముల అశోకొరెడ్డి

గిద్దలూరుటౌన్, డిసెంబరు 3 (ఆంధ్ర జ్యోతి): కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఎమ్మెల్యే ముత్తుముల అశోకొరెడ్డి అన్నారు. మంగళవారం చీతిరాల కల్యాణ మండపంలో బేస్తవారపేట, రాచర్ల మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోకొరెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం చేసిన ప్రతి కార్య క్రమాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బేస్తవారపేట, రాచర్ల మండల పార్టీల అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డి, కటికె యోగానంద్, ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహయాదవ్, ఆయా మండలాల్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మించితే ముప్పే!

(5వ పేజీ తరువాయి)

ఒంగోలు, సంతనూతలపాడుతోపాటు గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోనూ మంచి వర్షాలే కురిశాయి. గరిష్ఠంగా ఈ రెండు రోజుల్లో పీసీపల్లి మండలంలో ఏకంగా 91.0 మిమీ వర్షపాతం నమోదైంది. వెలిగండ్లలో 85.6, కనిగిరిలో 81.80, హనుమంతునిపాడులో 67.60, పొన్నలూరులో 58.80, బేస్తవారపేటలో 52.0, మద్దిపాడులో 50.8, పామూరులో 50.0 మీ.మీ కురిసింది. కొమరోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, జరుగుమల్లి, కంభం, సింగరాయకొండ, ఒంగోలు మండలాల్లో 40 నుంచి 50మి.మీ, గిద్దలూరు, కొండపి, సీఎస్‌పురం, సంతనూతలపాడు, తర్లుపాడు, టంగుటూరు తదితర మండలాల్లో 25 నుంచి 40 మి.మీ పడింది. ఇతర మండలాల్లో ఒక మోస్తరు జల్లులు కురిశాయి.

వణికిపోతున్న రైతులు

తాజా వర్షాలు పశ్చిమప్రాంతంలో పొలంలో ఉన్న పైర్లకు కొంత మేలు చేయగా తూర్పు, దక్షిణ ప్రాంత రైతులను మాత్రం నష్టపరిచాయి. కొండపి, ఒంగోలు, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాల్లో పక్షం రోజులుగా పొగాకు, శనగను స్తారంగా సాగు చేశారు. అలాంటి లేత పొగతోటలు, మొలకెత్తిన శనగ పొలాల్లోకి తాజా వర్షాలతో నీరు చేరడంతో అవి ఉరకెత్తే ప్రమాదం ఉంది. 20 నుంచి 25 వేల ఎకరాల విస్తీర్ణంలో ఇలాంటి పరిస్థితి నెలకొంది. అలాగే జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో కంది, మిర్చి పైర్లు ప్రస్తుతం పూతదశలో ఉండగా వర్షాలతో అది రాలిపోయి నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

సాగు ఆలస్యం

జిల్లాలోని కొన్నిప్రాంతాల్లో కోత దశలో ఉన్న వరి వర్షాలకు దెబ్బతినే పరిస్థితి కనిపిస్తోంది. మరికొన్నిచోట్ల వేసిన లేత వరి నాట్లు వర్షపు నీటిలో మునిగిపోతున్నాయి. మినుము, అలసంద పంటలకు కూడా నష్టమని చెప్తున్నారు. ఇంతటితో వాన తెరపి ఇస్తే అంత ఇబ్బంది లేదని, ఇంకా కురిస్తే నష్టపోతామని రైతులు చెప్తున్నారు. ఇప్పటికే తూర్పు, దక్షిణ ప్రాంతంలో ఆగిన రబీ పంటల సాగు తాజా వర్షాలతో మరింత జాప్యం కానుంది. ప్రధానంగా ఆయా ప్రాంతాల్లో పొగనాట్లు, శనగ సాగు ఆలస్యం కానున్నాయి. వర్షాలకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వాగులు, వంకలలో నీటి ప్రవాహం పెరగడంతోపాటు అక్కడక్కడ రవాణాకు ఆటంకం కూడా ఏర్పడింది.

వాగులో కొట్టుకుపోయి, ఒడ్డుకు చేరి



ఒడ్డుకు చేరిన తండ్రి

నాగులుప్పలపాడు మండలం హనుమా పురం వాగును దాటేందుకు ప్రయత్నించిన బాపట్ల జిల్లా చినగంజాం మండలం పెదగంజాం గ్రామానికి చెందిన తండ్రీకుమారులు బైకుతో సహా వరద ఉధృతిలో కొట్టుకుపోయారు. అయితే వాగులోని చెట్లను పట్టుకొని వారు ఇరువురు ఈదుకొంటూ వారు సురక్షితంగా ఒడ్డుకు చేరారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న పోలీసులు వాగు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం



వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడు

మార్కాపురం వన్‌టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక నెహ్రూబజార్‌లోని షిరిడీసాయి మందిరంలో వెలసిన వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కల్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. షిరిడీసాయి మందిరంలోని చంద్ర మౌళీశ్వర ఆలయంలో వేదపండితులు మైల టూరి రవి, రంగస్వాములు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలుగా శ్రీనాథ్, పద్మావతి వ్యవహరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. షిరిడీ సాయి మందిర అధ్యక్ష, కార్యదర్శులు పేరం సత్యనారాయణ, గోపాలుని హరి హరరావు, కోశాధికారి నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

జగదాంబకు ప్రత్యేక పూజలు

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురంలో వెలసిన జగదాంబ ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అర్చకులు వరుణ్‌తేజశర్మలు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమా లు పర్యవేక్షించారు.

ఆలయాల్లో మార్కాపురం ఎమ్మెల్యే పూజలు



త్రిపురాంతకంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి దంపతులు

త్రిపురాంతకం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకేశ్వరస్వామి, శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారి ఆలయాలలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రదక్షిణల అనంతరం స్వామివారికి మహాన్యాస పూర్వక అభిషేకం, చినమస్తానదేవికి పూజలు, బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారికి అర్చనలు, చండీహోమం నిర్వహించారు. అనంతరం నారాయణరెడ్డి దంపతులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత

● మార్కాపురం డీఎస్పీ నాగరాజు

పెద్దదోర్నాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మార్కాపురం డీఎస్పీ యూ.నాగరాజు పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు, స్టేషనులోని గదులు, పరిసరాలు నిశితంగా పరిశీలించారు. ఇటీవల నూతనంగా స్టేషను ఆవరణలో సుందరీకరణ చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. సాధారణ తనీఖీల్లో భాగంగా వచ్చానని, రికార్డులు అన్ని బాగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అదుపులోకి తీసుకు వచ్చామన్నారు. సైబర్ నేరాలపై, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు తమసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో అసాంఘీక చర్యలకు తావులేకుండా ప్రధాన కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సీఐ సీహెచ్ ప్రభాకర్ రావు, ఎస్సై వీ మహేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పలపాడు వైద్యశాల తనిఖీ

పొదిలి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఉప్పలపాడు ప్రాథమిక వైద్యశాలను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఎస్. శ్రావణ్‌కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వైద్యశాలలో జరుగుతున్న ఆశాడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆశా, ఏఎన్‌ఎంలకు తగు సూచనలు చేశారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వర్షాలకు, వాతావరణ మార్పుతో పలు రకాల వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. కనుక సిబ్బంది, అధికారులు గ్రామాలకు వెళ్లి ఇళ్లముందు, పబ్లిక్ ప్రాంతాల్లో నీటినిల్వలు ఉండే గుంతలు లేకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలుకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా జ్వరాల సర్వేను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పలపాడు వైద్యాధికారి టి.సుష్మా, అసిస్టెంట్ మలేరియా అధికారి పి శ్రీను, ఐ సాగర్, వైద్యసిబ్బంది ఉన్నారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ అధికారులు దాడి

● 175 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

పుల్లలచెరువు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): నల్లమల అటవీ ప్రాంతంలో కాపుకాస్తున్న నాటు సారా బట్టీలపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. మంగళవారం ఎక్సైజ్ ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని చిన్న పీఆర్‌సీ తాండ సమీపంలోని అటవీ ప్రాంతంలో బట్టీలపై దాడులు చేశారు. సారాకోసం నిల్వ వుంచిన 175 లీటర్ల బెల్లం వూటను ధ్వంసం చేశారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐ సీఐ శ్రీనివాసులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పాముకాటుతో బాలుడు మృతి



మృతిచెందిన మనోజ్

గిద్దలూరుటౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నిద్రిస్తున్న బాలుడిని పాముకాటు వేయడంతో బాలుడు మృతిచెందిన ఘటన మండలంలోని బురుజుపల్లె గ్రామంలో మంగళవారం చోటు చేసుకొంది. అందిన సమాచారం మేరకు బురుజుపల్లె గ్రామంలో తురగ మహాలక్ష్మమ్మ తన ఇద్దరు కుమార్తెలు, కుమారుడు మనోజ్(8)తో కలిసి జీవిస్తోంది. సోమవారం అర్ధరాత్రి ఇంటిలోని రేకుల షెడ్‌లో నిద్రిస్తుండగా రేకులపై నుంచి పాము వచ్చి మనోజ్‌ను కాటు వేసింది. మనోజ్ కేక వేయడంతో గమనించిన తల్లి మహాలక్ష్మమ్మ ఇరుగు పొరుగు వారికి తెలియజేసింది. హుటాహుటిన గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మనోజ్ మృతిచెందాడు. కంటిముందే కొడుకు మృతిచెందడంతో తల్లిని ఓదార్చడం ఎవరితరం కాలేదు. మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో భర్త మృతిచెందడంతో తల్లి, పిల్లలు జీవిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ఎర్రగొండపాలెం రూరల్ డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎంపీయూపీ పాఠశాలలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పిచ్చిరావు, ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లు నాయక్‌లు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సార్డ్ సంస్థ ఏపీఏం ఎం.మరియ దాసు, ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.కె సాధిక్, చెన్నకెశవులు, సురేష్, బ్రహ్మయ్య, మల్లికార్జున, సత్యనారాయణ, ఖలీల్ పాల్గొన్నారు.

పొదిలి : భవిత పాఠశాలలో జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో సుధా మారుతీ, ఎంఈవో ఎం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వారికి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీడీపీవో సుధామారుతీ బహుమతులు అందజేశారు. అనంతరం ర్యాలి నిర్వహించారు. మానవత స్వచ్ఛందసేవ సంస్థ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కంభం : వైకల్యాలను ఓటమిగా అంగీకరించవద్దని, లోపాలను శాపాలుగా భావించవద్దని ఎంఈవోలు మాల్యాద్రి, శ్రీనివాసులు తెలిపారు. స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులైన చిన్నారులతో కేక్ కట్ చేయించి పంచిపెట్టారు. ముఖ్యఅతిథులుగా హెచ్‌ఎం రామకృష్ణ, ప్రత్యేక ఉపాధ్యాయులు నూర్జహాన్, క్రాంతికుమార్‌పాల్గొన్నారు.

యువకుడిపై కత్తితో దాడి

మార్కాపురం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కత్తితో యువకుడిపై దాడిచేసిన మార్కాపురం పట్టణంలో చోటుచేసుకొంది. పట్టణ ఎస్సై సైదుబాబు తెలిపిన వివరాల మేరకు స్థానిక దొడ్డబజార్‌కు చెందిన గంజి యశ్వంత్‌రెడ్డి సోమవారం రాత్రి స్నేహితులతో కలిసి అలుగు సమీపంలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో అదే వీధికి చెందిన ఆకుల ఏడుకొండలు అనే వ్యక్తి ద్విచక్రవాహనం (బుల్లెట్‌బండి)పై అటుగా వెళ్తున్నాడు. అక్కడేవున్న యశ్వంత్‌రెడ్డి 'ఈయనకు ఈ బండి అవసరమా' అని ఎగతాళి చేశాడు. అయినా ఏడుకొండలు ఏమీ అనకుండా ఇంటికి వెళ్లిపోయాడు. ఇంటి వద్ద తండ్రి బాధపడుతున్న విషయం తెలుసుకున్న కుమారుడు ఉదయ్ వెంటనే అలుగు దగ్గరకు వెళ్లి యశ్వంత్‌రెడ్డితో గొడవపెట్టుకున్నాడు. కుమారుడు గొడవకు వెళ్లి ఉంటాడని గ్రహించి ఏడుకొండలు హుటాహుటిన అక్కడకు చేరుకున్నాడు. అక్కడ ఉదయ్‌పై యశ్వంత్ అతని స్నేహితులు దాడి చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో సమీపంలోనే ఉన్న ఓ మొద్దు కత్తితో యశ్వంత్‌రెడ్డిపై ఏడుకొండలు దాడిచేశాడు. దీంతో వీపు భాగంలో గాయమైంది. వెంటనే యశ్వంత్‌ను స్నేహితులు ఆటోలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్సై సైదుబాబు దర్యాప్తు చేస్తున్నారు.

శ్మశాన స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

ముండ్లమూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేములబండ శ్మశాన స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మంగళవారం ఆంధ్రజ్యోతిలో 'శ్మశాన స్థలం కబ్జా' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఆర్. శ్రీకాంత్ ఆదేశాల మేరకు శ్మశాన స్థలాన్ని పరిశీలించారు. ఆక్రమణదారులతో మాట్లాడి ఖాళీ చేయాలని ఆదేశించారు.

సర్వే నెంబరు 71లో రెండు ఎకరాల 51 సెంట్లు బండి దారి పోరంబోకు భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకున్నారు. వెంటనే వారందరికీ నోటీసులు అందజేస్తామని ఆర్ఐ పీఎస్ఆర్ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్వేయర్ వీరమణారెడ్డి, వీఆర్వో కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉచితంగా అందించే కంటి వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో కంటి వైద్య విభాగాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక కంప్యూటరీకరణతో కూడిన కంటి పరీక్షల యంత్రం ప్రభుత్వాసుపత్రిలో ఉందన్నారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఈ పరీక్షలు ఉచితంగా పొందవచ్చునని చెప్పారు

అభాగ్యులను ఆదుకునేందుకు మానవతా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మానవతాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో దివ్యాంగులకు ట్రై సెకిల్‌ను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీవీఆర్ మనోహరరావు (చిరంజీవి), కేవీఎస్ గౌడ్, మానవతా సంస్థ నాయకులు సోమిశెట్టి శ్రీనివాసులు, వాగిచర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వాసుపత్రిలో కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

కనిగిరి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయంశక్తితో ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరిలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌లు ఇవ్వనున్నట్టు చెప్పారు. కనిగిరి ప్రాంతంలో ప్రతి కుటుంబంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమన్నారు. కనిగిరి ప్రాంతంలో గార్మెంట్ రంగాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఆయా కంపెనీల్లో మంచి అవకాశాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో మూడు నెలలు పాటు శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్‌లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు ఉన్నారు.

డాక్టర్ లలిత్‌సాగర్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

ముండ్లమూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌కు ముండ్లమూరు మండల నాయకులు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం నరసరావుపేటలో వేములబండకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కంచుమాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి భారీ గజమాల, దుశ్శాలువాతో లలిత్‌సాగర్‌ను ఘనంగా సన్మానించారు.

శుభాకాంక్షలు తెలిపినవారిలో టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, బిజ్జం వెంకట సుబ్బారెడ్డి, టి.ఇంద్రసేనారెడ్డి, కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, దేవినేని కోటేశ్వరరావు, చాగంటి రాంబాబు, దేవినేని కోటేశ్వరరావు, మామిళ్ళపల్లి కోటేశ్వరరావు, సిమ్మిలి రాజేంద్ర ప్రసాద్, కట్టా చినవెంకంబొట్లు, కొర్రపాటి శ్రీనివాసరావు, బుచ్చిబాబు, తూమాటి వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.


కడియాల లలిత సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండల టీడీపీ నాయకులు

జలమయమైన రోడ్లు

పామూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పామూరులో మంగళవారం ఉదయం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి సీఎస్‌పురం రోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద, నెల్లూరు రోడ్డులో వర్షపునీరు నిలబడిపోయింది. దాంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. తూర్పువీధిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మురుగు కాలువల్లో నీరు సక్రమంగా పారేందుకు వీలు లేకపోవడంతో పాత ఎస్‌బీఐ రోడ్డు, పొట్టిశ్రీరాములు వీధిలో మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. పట్టణంలోని పలు అంతర్గత రోడ్లు బురదమయమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.


వర్షాలకు జలమయమైన పామూరులోని సీఎస్‌పురం రోడ్డు

వర్షాలకు దెబ్బతిన్న పంటలు

కనిగిరి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కనిగిరి ప్రాంతంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. శనగ, మినుము, బొబ్బర పంటల్లో నీరు నిలబడటంతో ఉరకెత్తుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పూత కొచ్చిన కంది రాలిపోయి రైతుకు నష్టం తెచ్చిపెట్టింది. బొబ్బరకు ఆకు తొలుచు తెగులు సోకి కాయ, ఆకులు రాలిపోతున్నాయి. మినముకు పల్లాకు (పసుపు పచ్చగా) తెగులు సోకింది. మండలంలోని లింగారెడ్డి, మాచవరం, తక్కెళ్ళపాడు, చాకిరాల, గొల్లపల్లి, కంచర్లవారిపల్లి, బూతంవారిపల్లి, శంఖవరం, చల్లగిరగల, నందనమారెళ్ళలో అత్యధికంగా కందితో పాటు మినుము, బొబ్బర్ల సాగు చేపట్టారు. వర్షాలకు పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.


ముండ్లమూరు:, పసుపుగల్లులో వర్షానికి పడి పోయిన వరి పైరు

భారీ వర్షానికి పడిపోయిన వరి పైరు

ముండ్లమూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం కురిసిన వర్షానికి పలుగ్రామాల్లో వరి పైరు నేలకొరిగింది. మరికొన్ని గ్రామాల్లో వ్యవసాయ బోర్ల కింద కోసిన వరి ఓదెలు తడిచిపోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందారు. మండలంలోని పసుపుగల్లులో తూము రమణారెడ్డితో పాటు మరి కొంతమంది రైతులు సాగు చేసిన వరి పైర్లు నేలమట్టమయ్యాయి. ముండ్లమూరులో మేదరమెట్ల కొండలరావు వ్యవసాయ బోరు కింద కోసిన వరి ఓదెలు నీటిపాలయ్యాయి. మండలంలోని రెడ్డినగర్, శ్రీనివాస నగర్, సింగనపాలెం, చింతలపూడి, బసవాపురం తదితర గ్రామాల్లోనూ వరి పైరు నేల మట్టమైంది.

రూ.67 జీతంతో పనిచేశా!

» పనిచేసిన స్కూల్‌ను సందర్శించిన మాస్టారు

» కవిగానూ గుర్తింపుపొందిన పాండురంగారావు

కనిగిరి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌ను 1954వ సంవత్సరంలో ఉపాధ్యాయుడుగా పనిచేసిన పింగళి పాండురంగారావు(91) మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులతో తన జ్ఞాపకాలను పంచుకున్నారు. 1953లో రూ.67 జీతంతో ఉపాధ్యాయుడిగా చేరినట్టు చెప్పారు. తొలుత పెదారికట్ల స్కూల్‌లో ఆరు నెలలు పనిచేసి, బదిలీపై కనిగిరి ప్రభుత్వ హైస్కూల్‌కు 1954లో వచ్చానని తెలిపారు. 1960 వరకు ఇక్కడ పనిచేసిన కాలంలో స్కూల్‌కు రావాలంటే పడిన ఇబ్బందులు, అప్పుడు ఉన్న రోడ్లు, వాతావరణం, కొండ వెంట నడుచుకుంటూ వచ్చిన విషయాలను వివరించారు. తాను డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందినట్టు తెలిపారు. ఆయన ఎన్నో సాహిత్య రచనలు చేసి కవిగానూ రాణించారు. తొలిసారి రచించిన నీరాజనం ఎంతో ప్రాచుర్యం పొందినట్లు ఆయన తెలిపారు. వందకు పైగా రచనలు చేశారు. ఇందిరాగాంధీ సంస్మరణ కవితా సంకలనంగా 'మహాభినిష్క్రమణ' అనే కవితా సంకలనం అప్పట్లో ప్రజలు ఎంతో ఆదరించినట్లు మాస్టారు తెలిపారు. ఆయన దాదాపు నాలుగు గంటల పాటు హైస్కూల్ లో గడిపి ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు అందించారు. ఆరోజుల్లో గుజ్జుల యలమందారెడ్డి, తాను పక్కపక్క ఇళ్ళలోనే నివసించినట్టు తెలిపారు. జర్మనీలో ఉన్న ఆయన కుమారుడు తన వద్దే చదువుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పాండురంగారావును ఎంఈవో దేవిరెడ్డి రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంజీవి, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.


మాట్లాడుతున్న పింగళి పాండురంగారావు

మినుములో తెల్లదోమ

సీఎస్‌పురం(పామూరు)డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మినుము పైరులో తెల్లదోమ తెగులు ఆశించిందని ఏవో బి.సంపత్ తెలిపారు. వెంటనే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని బాలుపల్లికొట్టాలు, డీటీపల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా సాగులో ఉన్న రాగి, వరి, మినుము, జొన్న పైర్లను పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో విస్తరణాధికారి పి.శ్రీనివాసులు, పి.రవి, జి.రమా శారద, షేక్ పర్వీన్‌బేగం, కె.నవీన్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మించితే ముప్పే!

(5వ పేజీ తరువాయి)

ఒంగోలు, సంతనూతలపాడుతోపాటు గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోనూ మంచి వర్షాలే కురిశాయి. గరిష్ఠంగా ఈ రెండు రోజుల్లో పీసీపల్లి మండలంలో ఏకంగా 91.0 మిమీ వర్షపాతం నమోదైంది. వెలిగండ్లలో 85.6, కనిగిరిలో 81.80, హనుమంతునిపాడులో 67.60, పొన్నలూరులో 58.80, బేస్తవారపేటలో 52.0, మద్దిపాడులో 50.8, పామూరులో 50.0 మీ.మీ కురిసింది. కొమరోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, జరుగుమల్లి, కంభం, సింగరాయకొండ, ఒంగోలు మండలాల్లో 40 నుంచి 50మి.మీ, గిద్దలూరు, కొండపి, సీఎస్‌పురం, సంతనూతలపాడు, తర్లుపాడు, టంగుటూరు తదితర మండలాల్లో 25 నుంచి 40 మి.మీ పడింది. ఇతర మండలాల్లో ఒక మోస్తరు జల్లులు కురిశాయి.

వణికిపోతున్న రైతులు

తాజా వర్షాలు పశ్చిమప్రాంతంలో పొలంలో ఉన్న పైర్లకు కొంత మేలు చేయగా తూర్పు, దక్షిణ ప్రాంత రైతులను మాత్రం నష్టపరిచాయి. కొండపి, ఒంగోలు, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాల్లో పక్షం రోజులుగా పొగాకు, శనగను స్తారంగా సాగు చేశారు. అలాంటి లేత పొగతోటలు, మొలకెత్తిన శనగ పొలాల్లోకి తాజా వర్షాలతో నీరు చేరడంతో అవి ఉరకెత్తే ప్రమాదం ఉంది. 20 నుంచి 25 వేల ఎకరాల విస్తీర్ణంలో ఇలాంటి పరిస్థితి నెలకొంది. అలాగే జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో కంది, మిర్చి పైర్లు ప్రస్తుతం పూతదశలో ఉండగా వర్షాలతో అది రాలిపోయి నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.


బైకుతో సహా కొట్టుకుపోయి ఒడ్డుకు చేరిన తండ్రి

సాగు ఆలస్యం

జిల్లాలోని కొన్నిప్రాంతాల్లో కోత దశలో ఉన్న వరి వర్షాలకు దెబ్బతినే పరిస్థితి కనిపిస్తోంది. మరికొన్నిచోట్ల వేసిన లేత వరి నాట్లు వర్షపు నీటిలో మునిగిపోతున్నాయి. మినుము, అలసంద పంటలకు కూడా నష్టమని చెప్తున్నారు. ఇంతటితో వాన తెరపి ఇస్తే అంత ఇబ్బంది లేదని, ఇంకా కురిస్తే నష్టపోతామని రైతులు చెప్తున్నారు. ఇప్పటికే తూర్పు, దక్షిణ ప్రాంతంలో ఆగిన రబీ పంటల సాగు తాజా వర్షాలతో మరింత జాప్యం కానుంది. ప్రధానంగా ఆయా ప్రాంతాల్లో పొగనాట్లు, శనగ సాగు ఆలస్యం కానున్నాయి. వర్షాలకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వాగులు, వంకలలో నీటి ప్రవాహం పెరగడంతోపాటు అక్కడక్కడ రవాణాకు ఆటంకం కూడా ఏర్పడింది.

నాగులుప్పలపాడు మండలం హనుమాపురం వాగును దాటేందుకు ప్రయత్నించిన బాపట్ల జిల్లా చినగంజాం మండలం పెదగంజాం గ్రామానికి చెందిన తండ్రీకుమారుడు బైకుతో సహా వరద ఉధృతిలో కొట్టుకుపోయారు. అయితే వాగులోని చెట్లను పట్టుకొని ఈదుకొంటూ వారు సురక్షితంగా ఒడ్డుకు చేరారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న పోలీసులు వాగు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎక్స్‌కవేటర్‌తో చిల్లచెట్లు తొలగింపు

పామూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్‌లో దట్టంగా పెరిగిన చిల్లచెట్లను జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జి.వరలక్ష్మి ఆదేశాలతో మంగళవారం ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. గత నెలలో ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా చిల్లచెట్లను వెంటనే తొలగించాలని ఆదేశించిన నేపథ్యంలో చర్యలు చేపట్టారు.

విభిన్న ప్రతిభావంతుల పట్ల చులకనభావం తగదు!

పీసీపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): విభిన్న ప్రతిభావంతుల పట్ల చులకనభావం తగదని మండల విద్యాశాఖాధికారులు సంజీవి, ఆర్.శ్రీనివాసులు అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని గోపవరపువారిపల్లి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి ప్రతిభచాటిన వారికి బహుమతులను అందజేశారు.

ఉన్నత లక్ష్యాలకు వైకల్యం అడ్డురాదు!

వెలిగండ్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉన్నత లక్ష్యాలకు చేరుకోవడానికి అంగ వైకల్యం అడ్డురాదని ఎంఈవోలు దాసుప్రసాద్, రామిరెడ్డి సూచించారు. మంళవారం ఎంఈవో కార్యాలయంలో జరిగిన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కార్యక్రమంలో వారు మాట్లాడారు. భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణమ్మ, దయాకర్, తిరుపతిరెడ్డి, విద్యులత పాల్గొన్నారు

ముడత తెగుళ్లపై త్వరలో శాస్త్రవేత్తల పరిశీలన

తర్లుపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మిరపకు కుచ్చు ముడత తెగుళ్ల సోకిందని, దీనిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి త్వరలో శాస్త్రవేత్తలతో పరిశీలన చేపడతామని డివిజన్ ఉద్యాన శాఖాధికారి రమేష్ తెలిపారు. 'పురుగులు.. తెగుళ్లు' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జిల్లా వ్యవసాయశాఖాధికారి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మండలంలోని గానుగపెంట, పోతలపాడు గ్రామాల్లో హెచ్‌వో మంగళవారం పరిశీలించారు. పదిహేను రోజుల నుంచి వాతావరణం మార్పులతో మిరపకు తెగుళ్ల బెడద పెరిగినట్లు గుర్తించారు. మిరపకు దోమ వ్యాపించటంతో కుచ్చుముడత వచ్చిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం పైరు కాయ, పూత దశలో ఉంది. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రాలిపోయే అవకాశం ఉందన్నారు. 13-0-45 రెండు కిలోల కాంప్లెక్స్ ఎరువును ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. అలాగే తెగులు నివారణకు క్యాల్షియం నైన్‌పిన్ కిలో, మెగ్నీషియం సల్ఫేట్ కిలో, బోరాన్ 0.5 కిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఐదు రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కంది, మినుము, మొక్కజొన్న, శనగ, పొగాకు పంటలపై ఎక్కువగా తెగుళ్ల వచ్చే అవకాశం ఉందని, వర్షం తగ్గిన వెంటనే తెగుళ్ల నివారణకు మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు మునికాశయ్య, మనోజ్, శ్వేత పాల్గొన్నారు.

లీకుల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం

పుల్లలచెరువు,డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి):పుల్లలచెరువు చిన్నకండ్లేరు చెరువు లీకులకు మరమ్మతు చేసేందుకు ప్రాతిపాదనలు తయారు చేసి ప్రభుత్వ అనుమతికి పంపించినట్లు మార్కాపురం ఇరిగేషన్ ఈఈ పి.పురార్ధనరెడ్డి తెలిపారు.మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో 'లీకులు ఎక్కువ ...నిల్వ తక్కువ' అన్న కథనంపై ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించారు. చిన్న కండ్లేరు చెరువు లీకుల విషయం ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన తర్వాత శాశ్వతంగా మరమ్మతులు చేస్తామన్నారు.









ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

బుధవారం 4 డిసెంబరు 2024




రేషన్ దందా.. రూ. 32 కోట్లు

రెచ్చిపోతున్న బియ్యం మాఫియా



ఉచిత బియ్యం.. రూ.32 కోట్లు తెచ్చిపెడుతోంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో నెల నెల అక్రమార్కులు, నేతలు, అధికారులు కలిసి రూ.32 కోట్లు తినేస్తున్నారు. పేదల కడుపు నింపాల్సిన బియ్యం అక్రమార్కుల బొక్కసాలను నింపుతోంది. గతంలో రేషన్ అక్రమాలపై గళమెత్తి.. ఇప్పుడు అధికారం చేపట్టిన నేతలు కూడా అదే తీరుగా దందా సాగిస్తున్నారు. అధికారం మారింది.. బియ్యం వ్యాపారులు మారారు. అంతే అక్రమాలు మాత్రం అప్పటిలాగానే కొనసాగుతున్నాయి. ఎండీయూ ఆపరేటర్లు కొందరు కార్డుదారులకు బియ్యం ఇవ్వకుండా నగదు ఇస్తున్నారు. కార్డుదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యంలో సగానికిపైగా ఇలా తరలిపోతోంది. అధికార పార్టీ నేతలు కొందరు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్నారు. రేషన్ దందాలో అధికార పార్టీ నేతలు భాగస్వామ్యం ఉండటంతో అధికారులు మామూళ్లు పుచ్చుకుని అక్రమాలను పట్టించుకోవడంలేదు. కొన్ని ప్రాంతాల్లో ధైర్యం చేసి తనిఖీలకు వెళ్లినా రేషన్ మాఫియా ఏకంగా అధికారులపైనే దాడులకు దిగుతున్నారు. కాకినాడ పోర్టులో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తనిఖీలు, రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దందా చర్చ నేపథ్యంలో జిల్లాల్లోని పరిస్థితులు ఇలా ఉన్నాయి.

- పాలకులు మారినా ఆగని అక్రమాలు
- రాజకీయ ఒత్తిళ్లతో చేతులెత్తేస్తున్న అధికారులు
- వ్యవస్థలకు సవాల్ విసురుతున్న రేషన్ మాఫియా
- మంత్రి నాదెండ్ల ఇటీవల అక్రమాలు గుర్తించినా అధికారులు మౌనం
- కాకినాడలో ఉపముఖ్యమంత్రి తనిఖీలతో గుజరాత్‌కు తరలిస్తున్న అక్రమార్కులు



పునర్నిర్మాణ పనులకు క్యాబినెట్ ఆమోదం

రూ.11,467 కోట్లు కేటాయింపుతో పనుల పరుగు

లేఅవుట్ల అభివృద్ధి, భవనాలు, వసతులకు ప్రాధాన్యం

గ్రామాలను జోన్లుగా విభజించి అభివృద్ధి పనులకు శ్రీకారం

తొలి విడత పనుల్లో లేఅవుట్లకు అగ్రతాంబూలంపై రైతుల హర్షం

అమరావతికి నవకళ

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో అంధకారంలో చిక్కుకుపోయిన నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతికి నవకళ రాబోతోంది. రాజధాని పునర్నిర్మాణ పనులకు మంగళవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. ఐదేళ్ల క్రితం ఆగిపోయిన నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు రూ.11,467 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలకు సోమవారం సీఆర్‌డీఏ ఆమోదించగా, మంగళవారం రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. దీంతో ఐదేళ్ల క్రితం ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులు ఇక చకచకా పరుగులు పెట్టనున్నాయి. తొలి విడత పనుల్లో అగ్రతాంబూలం లేఅవుట్లకు ఇవ్వడంపై రైతుల ఆనందానికి అవధులే లేకుండాపోయాయి. ఇప్పటికే తుది దశకు చేరిన గెజిటెడ్ ఉద్యోగుల భవనాలు, క్లాస్- 4 ఉద్యోగుల అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి రూ.594.54 కోట్లు కేటాయించింది. ఆ భవనాల వద్ద తాగునీరు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, వరద నీటి కాల్వలు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, భవన సంరక్షణ తదితర మౌలిక సదుపాయాల కోసం మరో రూ.226.26 కోట్లు కేటాయించింది. నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు రూ.594.36 కోట్లు కేటాయించారు. ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల నివాసాల కోసం రూ.516.6 కోట్లు కేటాయించారు.

రైతుల లే అవుట్ల అభివృద్ధికి భారీగా..

భూ సమీకరణ విధానంలో భూములిచ్చిన రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్ల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. తొలివిడతగా 8,496.3 ఎకరాల్లో ప్లాట్ల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి, మంచినీటి సరఫరా, వరదనీరు, మురుగునీరు పారుదల, విద్యుత్, ఐటీసీ కేబుళ్లు, రోడ్ల వెంట

(మిగతా 6లో)

925 క్వింటాళ్ల బియ్యం గుర్తింపు

వినుకొండటౌన్: స్థానిక తిమ్మాయపాలెం రోడ్డులోని వెంకటరమణ ట్రేడర్స్ రైస్ మిల్లు, విఠంరాజుపల్లి సమీపంలోని పిచికలపాలేనికి వెళ్ళే రహదారి వద్ద తిరుమల రైస్ మిల్‌లో ఇన్‌చార్జి డీఎస్‌వో నారదమణి, తహసీల్దార్ సురేష్‌నాయక్‌లు మంగళవారం తనిఖీలు చేశారు. వెంకటరమణ రైస్ మిల్లులో తెల్లగోతాల్లో నింపిన 700 క్వింటాళ్ళ బియ్యంతోపాటు రెండు రాసుల బియ్యాన్ని, తిరుమల రైస్‌మిల్లులో 470 బస్తాలను గుర్తించారు. పీడీఎస్ బియ్యం గుర్తించేందుకు వీలు లేకుండా పాలిష్ పట్టినట్లు అధికారులు తేల్చి వాటిని పరీక్ష లకు పంపారు. అయితే మిల్లుల్లో తనిఖీల సమాచారాన్ని అధికారులు గుట్టుగా ఉంచడంపై అనుమానాలకు తావిస్తోంది. ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి ఆటోలో రెండు బస్తాల రాగులు, ఆరు బస్తాల జొన్నలను ఆటోలో పట్టణంలోని మసీదు సెంటర్‌లోని ఓ వ్యాపారి పట్టపగలు తరలించాడు. రాగు లు, జొన్న లు బ్లాక్‌మార్కెట్‌కు తరలింపుపై తహసీల్దార్‌ను వివరణ కోరగా రేషన్‌షాపులను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.



తిమ్మాయపాలెం రోడ్డులోని వెంకటరమణ రైస్ మిల్లుల్లోని బియ్యాన్ని పరిశీలిస్తున్న సివిల్‌సప్లయ్ అధికారులు



కొమరెపూడి మిల్లులో ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు



చుండూరు మండల పరిధిలోని ఓ రైస్‌మిల్లులో రేషన్‌బియ్యం పట్టుకున్న అధికారులు (ఫైల్ ఫొటో)

(బాపట్ల, నరసరావుపేట - ఆంధ్రజ్యోతి)

పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తోన్న బియ్యం పంపిణీని నగదు బదిలీ పథకంగా అక్రమార్కులు మార్చారు. ఎండీయూ వాహనం వద్దే బియ్యం దందా బాహాటంగా సాగుతోంది. పౌరసరఫరాల శాఖ మంత్రి నేతృత్వం వహిస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. బియ్యం కోటాకు బదులుగా కిలోకు రూ.8 నుంచి రూ.12 లెక్కగట్టి మరీ కార్డుదారులకు నగదు ఇస్తున్నారు. రేషన్ కార్డును కాపాడుకునేందుకు కొందరు నెలావారీగా బియ్యం తీసుకుని దళారులకు విక్రయిస్తున్నారు. మరికొందరు ఆ బియ్యాన్ని తినలేక ఎండీయూ ఆపరేటర్ల నుంచే నగదు తీసుకుంటున్నారు. ఇలా సేకరించిన బియ్యాన్ని ఒక పట్టు పాలిష్ వేసి, గోతాలు మార్చి జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం నిల్వల్లో సగానికిపైగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నదనేది బహిరంగ రహస్యం. రేషన్ పంపిణీపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. నెలవారీ తనిఖీలు నిర్వహించడాన్ని కూడా వారు విస్మరించారు. పల్నాడు.. గుంటూరు.. బాపట్ల జిల్లాల్లో 17,30,810 తెల్లకార్డులు ఉండగా ప్రతీ నెలా 2,55,977 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీటిలో 40 నుంచి 50 శాతం బియ్యం నిల్వలు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నట్లు అంచనా. అంటే దాదాపు 1.15 లక్షల క్వింటాళ్ల వరకు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి. టోకు వ్యాపారి కిలో రూ.28 బియ్యం కొనుగోలు చేస్తుండగా ఈ ప్రకారం దాదాపు ప్రతి నెలా రూ.32 కోట్లకు బియ్యం అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. వైసీపీ అధికారంలో ఉండగా బియ్యం బ్లాక్ మార్కెట్ చేసిన వ్యాపారులనే కూటమి నేతలు కొందరు కొనసాగిస్తున్నారు. వైసీపీ పాలనలో పెద్ద ఎత్తున బియ్యం బ్లాక్ మార్కెట్ జరిగింది. అప్పట్లో బియ్యం అక్రమ నిల్వలను ప్రతిపక్ష నేతలు పట్టించారు. బియ్యం అక్రమ వ్యాపారంపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. అధికారం మారగానే బియ్యం అక్రమ వ్యాపారం నిరోధిస్తారని

(మిగతా 6లో)

పాలిష్ పట్టి ఎగుమతి


కార్డుదారుల నుంచి కిలో రూ.8 నుంచి రూ.12 వరకు కొనుగోలు చేస్తున్నారు. వీరి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి అక్రమార్కులు రూ.14 నుంచి రూ.16 వరకు కొనుగోలు చేస్తున్నారు. టోకు వ్యాపారి కిలో బియ్యం రూ.28 కొనుగోలు చేస్తున్నాడు. స్టాక్ పాయింట్‌లు ఏర్పాటు చేసుకుని రాత్రి వేళల్లో బియ్యం సేకరించి ముందుగా ఏర్పాటు చేసుకున్న స్టాక్ పాయింట్లకు తరలిస్తున్నారు. కొన్ని చోట్ల మిల్లులను లీజుకు తీసుకుని సేకరించిన బియ్యానికి ఒక పట్టు పాలిష్ వేసి గోతాలు మారుస్తున్నారు. 25.. 50 కేజీల ప్యాకింగ్ చేసి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గతంలో కాకినాడ పోర్టుకు బియ్యం నిల్వలు తరలించేవారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కాకినాడ పోర్టులో తనిఖీలతో బియ్యం బ్లాక్ మార్కెట్ రూటు మారింది. జిల్లాలో సేకరించిన బియ్యం నిల్వలను ప్రస్తుతం గుజరాత్‌కు తరలిస్తున్నట్లు అక్రమార్కులు బహిరంగంగానే చెబుతున్నారు.

సాగు సంఘాల ఎన్నికలు... మళ్లీ వాయిదా

వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సాగునీటి సంఘాల ఎన్నికలకు ముహూర్తం కుదరడంలేదు. 8న జరగాల్సిన మళ్లీ ఎన్నికలు మళ్లీ వాయిదా పడ్డాయి. వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికలు వాయిదా వేసినట్టు జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ముందస్తు ప్రక్రియ పూర్తయింది. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కూడా పూర్తి చేశారు. అయితే తదుపరి ఉత్తర్వులు విడుదలయ్యే వరకు ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. 274 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటి పరిధిలో 2,628 టీసీ(టెరిటోరియల్ కానిస్టెన్సీ)లు ఉన్నాయి. ఒక్కో సంఘం పరిధిలో దాదాపు 12 టీసీలు ఉన్నాయి. తొలుత టీసీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. టీసీలకు ఎన్నికైన వారు నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. నీటి సంఘాలకు కాలువ ఎగువ భూముల పరిధిలోని టీసీని అధ్యక్షుడిగా ఎన్నుకుంటే దిగువ భూముల టీసీని ఉపాధ్యక్షుడిగా ఎన్నికుంటారు. నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు. 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. డీసీలు ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటుంది. 8న నీటి సంఘాలకు, 11న డీసీలకు, 14న ప్రాజెక్టు కమిటీకి జరగాల్సిన ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసింది.



జైలు నుంచి వచ్చి

దొంగతనాలు

12 రోజులు.. 8 చోరీలు.. రూ.20 లక్షల సొత్తు చోరీ

ఇద్దరు అంతర్ జిల్లా దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

అద్దంకి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పలు కేసుల్లో జైలుకు వెళ్లినా తీరు మార్చుకోలేదు. బెయిల్‌పై వచ్చి మరీ చేతులకు పని చెప్పారు. 12 రోజుల్లో 8 చోరీలకు పాల్పడి, రూ.20 లక్షల సొత్తును అపహరించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలేనికి చెందిన కరుటూరి సాయిసూర్యతేజ, గుంటూరు స్వర్ణభారత్‌నగర్ 2వ లైన్‌కు చెందిన బెల్లంకొండ విజయ్‌కృష్ణలు జైలులో స్నేహితులుగా మారి చోరీలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో వీరిని అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు చీరాల డీఎస్పీ మొయిన్, బాపట్ల సీసీఎస్ డీఎస్పీ జగదీష్‌నాయక్ తెలిపారు. అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు తెలిపారు. తల్లి మరణంతో తండ్రి మరో వివాహం చేసుకోగా కుటుంబానికి దూరంగా ఉంటూ సాయిసూర్యతేజ చెడు వ్యసనాలకు, విలాసవంతమైన జీవనానికి అలవాటు పట్టాడు. రాత్రిళ్ల గ్యారేజీ షట్టర్ల పగలగొట్టి దొంగలించిన కార్లలో తిరుగుతూ చోరీలకు పాల్పడి రాజమండ్రి, కుప్పం, చిత్తూరు, గుంటూరు అర్బన్, విజయవాడ జిల్లాలోని జైళ్లలో 2019 నుంచి శిక్షలు అనుభవించాడు. గంజాయి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న విజయ్‌కృష్ణతో సాయి సూర్య తేజకు పరిచయం ఏర్పడగా ఇద్దరూ కలిసి చోరీలకు పాల్పడ్డారు. సాయిసూర్యతేజ నవంబరు 9న కుప్పం జైలు నుంచి విడుదల కాగా గతంలో పరిచయం ఉన్న విజయకృష్ణతో కలిసి 13వ తేదీ నుంచి 25వ తేదీ మధ్య 8 చోరీలకు పాల్పడ్డారు. 13న కోవూరులో కారును దొంగలించి, అదే కారులో వెళ్లి దర్గామిట్టలోని ఓ దుకాణంలో దొంగతనం చేశారు. అనంతరం మంగళగిరి, వినుకొండ, పొదిలి, పర్చూరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారు. 25న అద్దంకిలోని పోతురాజుగండి వద్ద శ్రీరామ్ ఏజెన్సీ షట్టర్ పగలగొట్టి రూ.15లక్షల నగదు అపహరించారు. మొత్తం 8 చోట్ల సుమారు 20లక్షల నగదు, రెండు కార్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను సొత్తును దొంగిలించారు. అద్దంకిలో పెద్ద మొత్తంలో నగదు అపహరణకు గురికావడంతో ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మంగళవారం పట్టణ సమీపంలో కొంగపాడు క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు చేస్తుండగా సాయిసూర్యతేజ, విజయ్‌కృష్ణ పట్టుబడ్డారు. వారి నుంచి 12,25,000 నగదు, సోనీ సౌండ్ సిస్టం, టీవీ, 4 సెల్‌ఫోన్లు, రెండు కార్లు, 7 ఇంజన్‌ఆయిల్ డబ్బాలు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన అద్దంకి సీఐ కృష్ణయ్య బాపట్ల సీసీఎస్ సీఐ ప్రేమయ్య, ఎస్‌ఐలు ఖాదర్‌బాషా, రఫీ, కమలాకర్, వినోద్‌తో పాటు ఏఎస్‌ఐలు వసంత, బాజీ, ఎస్‌బీ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు, సిబ్బందిని ఎస్పీ తుషార్‌డూడీ అభినందిస్తూ రివార్డులను ప్రకటించినట్లు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న కార్లు, నగదు

జగనన్న కాలనీలో.. విద్యుత్ వైర్ల చోరీ

9.30 కి.మీ మేర చోరీకి గురైన వైర్లు



వేమూరు జగనన్న కొత్త కాలనీలో దొంగలు కట్ చేసిన విద్యుత్ లైన్లు

వేమూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రం వేమూరు జగనన్న కాలనీలో విద్యుత్ తీగల చౌర్యం జరిగింది. అంబేద్కర్‌నగర్ కాలనీ సమీపంలో 700 మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. లబ్ధిదారులందరికీ వారి గృహాలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు నాలుగు లైన్ల మెయిన్ తీగలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా ఇచ్చారు. సంబంధించిన స్థలాలలో 400 మంది లబ్ధిదారులు నిర్మాణాలను ప్రారంభించారు. కానీ పనులు పూర్తి కాకుండా వివిధ దశల్లో వదిలివేశారు. కేవలం ముగ్గురు లబ్ధిదారులు మాత్రమే నిర్మాణాలు పూర్తి చేశారు. రోడ్డు మార్గాలు సక్రమంగా లేని కారణంగా ఇతరత్రా సౌకర్యాలు లేవని ఆ ముగ్గురు నివాసం ఉండటం లేదు. కాలనీలో ఏ ఒక్కరూ నివాసం లేరన్న ఉద్దేశంతో విద్యుత్ శాఖ సరఫరాను పూర్తిగా నిలిపి వేసింది. ఈ విషయాన్ని గ్రహించిన దొంగలు 9.30 కి.మీ మేర ఏర్పాటు చేసిన నాలుగు లైన్ల ప్రధానమైన విద్యుత్ లైనులను దొంగించారు. విషయం విద్యుత్ శాఖకు ఆలస్యంగా తెలిసింది. దాదాపుగా రూ.10 లక్షల విలువ చేసే వైర్లను దొంగిలించినట్లు అంచనా. దీనిపై ట్రాన్స్ కో అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విద్యుత్ మెయిన్ లైను వైర్లు చోరీకి గురికాగా మిగిలిన స్తంభాలు

- జీరో, కటింగ్, బిల్ టూ బిల్ వ్యాపారాలు నిలిపేయాలి
- ఉదయం 8 గంటల వరకే సరుకు రాకకు అనుమతి
- 7 గంటలకు బిడ్డింగ్, ఆ వెంటనే కాటాలు మొదలు కావాలి
- మిర్చి వ్యాపారుల సమావేశంలో మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు

ఈ-నామ్‌ని పాటించాల్సిందే

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఈనామ్ అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. ప్రభుత్వ ఆదేశాలకు లోబడే ఎవరైనా యార్డులో కార్యకలాపాలు కొనసాగించుకోవాలి. నిబంధనలను పాటించకపోతే చర్యలు తీసుకొంటామని మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత ఆదేశాల మేరకు ఆయన గుంటూరు మిర్చియార్డు పరిపాలన భవనంలో ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులు, వేమెన్‌లతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈనామ్ అమలులో ఏమైనా లోపాలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి అవకాశం ఉంది, అంతేకానీ ఆ విధానానికి వ్యతిరేకంగా ఏమి చేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు. మిర్చియార్డు సీజన్ ప్రారంభం కాబోతున్న దృష్ట్యా ఏ రోజు వచ్చిన సరుకు ఆ రోజు బయటకు వెళ్లేలా చూడాల్సి ఉంది. ఇందుకోసం ఉదయం 8 గంటల వరకు మాత్రమే యార్డులోనికి లారీలను అనుమతిస్తామన్నారు. ఉదయం 7 గంటలకే బిడ్డింగ్ మొదలు పెట్టి ఆ వెంటనే కాటాలు వేసేలా చూస్తామని చెప్పారు. గేట్ ఎంట్రీ వద్ద లాట్ ఐడీల ఉత్పత్తికి తక్షణ చర్యలు తీసుకొంటామని, సిస్టమ్‌లు, ట్యాబ్‌ల సంఖ్య పెంచి అదనపు డీఈవోలను నియమిస్తామన్నారు. యార్డులోకి వాహన ప్రవేశం, నిష్క్రమణ రెండూ తప్పనిసరిగా ఆన్‌లైన్ లాట్ ఐడీ, గేట్ పాస్ ఈనామ్‌లో రూపొందించబడిందని నిర్ధారించుకోవాలని, మాన్యువల్ గేట్‌పాస్ పూర్తిగా నిషేధిస్తున్నామన్నారు. లైసెన్సు పొందిన తూకందారులందరికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి. ఐడీ కార్డులు, యూనిఫాం ధరించి విధులకు హాజరు కావాలన్నారు.

యార్డులో రికార్డులను సరిగ్గా తనిఖీ చేసి యార్డులో కాటాదారుల భౌతిక ఉనికిని క్రాస్‌చెక్ చేస్తామన్నారు. లావాదేవీలు అన్ని ఈనామ్‌లో అమలయ్యేలా సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పిస్తాం. పొరుగుసేవలతో పాటు రెగ్యులర్ సిబ్బందిని సరైన డ్యూటీ ఆర్డర్‌లతో రొటేషన్ ప్రాతిపదికన తగిన ప్రదేశాలలో నియమిస్తామన్నారు. జీరో, బిల్ టూ బిల్, కటింగ్ బిజినెస్‌లు పూర్తి నియంత్రించాలి. అలానే మచ్చుకాయలు తీయడాన్ని కూడా నిలిపేయాలన్నారు. సమావేశంలో పాల్గొన్న వ్యాపారస్థులు మాట్లాడుతూ బిల్ టూ బిల్ వలన రైతు, మార్కెట్ కమిటీ, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదన్నారు. ఒక వ్యాపారి వద్ద తగినంత క్రెడిట్ లేకపోతే మరో వ్యాపారి పేరుతో రైతు సరకుని విక్రయిస్తున్నామన్నారు. రైతు తీసుకొచ్చిన సరకుకు ఒక లాట్ ఐడీని ఉత్పత్తి చేస్తున్నారని, అయితే ఆ రైతు యార్డులో వేర్వేరు దుకాణాల్లో సరుకు అమ్ముతున్నారని, దాని వలన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. కటింగ్, జీరో బిజినెస్‌లు పూర్తిగా నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ డీడీ ఝాన్సీరాణి, సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరీ వినుకొండ ఆంజనేయులు, సెక్రెటరీలు సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, వ్యాపార సంఘాల నాయకులు ఎల్ అప్పిరెడ్డి, పమిడి కృష్ణ, సుధాకర్, నరేంద్ర, తోట రామకృష్ణ, కర్లపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విల్లాస్ నిర్మాణ సామగ్రి రోడ్డుపై నిల్వ చేయడంతో ఢీకొట్టిన బైక్

మరో యువకుడికి బలంగా, మరో బైక్‌పై ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలు

నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని కుటుంబ సభ్యుల ఆవేదన

వేటపాలెం/చీరాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : టీనేజీ నిండలేదు.. కానీ నిండు నూరేళ్లు నిండాయి. విహారం కాస్తా విషాదంగా ముగిసింది. తప్పు ఎవరిదైనా ఆ కుటుంబానికి పూడ్చలేని నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే.. వేటపాలెం మండలం నాయినపల్లికి చెందిన ఎర్రవరపు కల్యాణ్‌రామ్, సర్వోదయ కాలనీకి చెందిన కంచర్ల మనోజ్, వేటపాలేనికి చెందిన ఏ కోటేశ్వరరావు, కే వెంకటేష్‌లు సోమవారం పొట్టిసుబ్బయ్యపాలెం సముద్రతీరానికి రెండు బైక్‌లపై వెళ్లారు. రాత్రికి తిరిగి వచ్చే సమయంలో పొట్టిసుబ్బయ్యపాలెం దాటిన తరువాత క్రిస్టల్ సీఫుడ్స్ కంపెనీ సమీపంలో నిర్మిస్తున్న విల్లాస్ ముందు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. విల్లాస్ నిర్మాణానికి సంబంధించిన సిమెంట్, కంకరు కువ్వ రోడ్డు పైన పోసి ఉంది. కల్యాణ్‌రామ్, మనోజ్‌లు వస్తున్న బైక్ కంకరు కువ్వపైకి ఎక్కి అదుపుతప్పింది. దీంతో కల్యాణ్‌రామ్(19) ఎగిరి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మనోజ్ కాలికి తీవ్ర గాయమైంది. వెనుకనే వస్తున్న కోటేశ్వరరావు, వెంకటేష్ కూడా కింద పడి స్వల్పంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వేటపాలెం ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలసి వచ్చి మృతదేహంతో సహా, క్షతగాత్రులను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.


విషణ్ణ వదనాలతో కుటుంబ సభ్యులు



ఘటనను పరిశీలిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు(ఇన్‌సెట్లో) కల్యాణ్‌రామ్ (ఫైల్)

ఆ కష్టం ఎవరికీ రాకూడదు

కల్యాణ్‌రామ్ కుటుంబ సభ్యులు ఏరియా వైద్యశాలకు వచ్చారు. కల్యాణ్‌రామ్ తండ్రి ఎనిమిదేళ్ల కిందట గుండెపోటుతో మృతి చెందారు. చెల్లెలకు ఇటీవల వివాహమైంది. తల్లి రాజ్యలక్ష్మి, నాయనమ్మ ఆదిలక్ష్మితో ఉంటాడు. ఐటీఐ చదివిన కొడుకు చేతికందొస్తున్నాడు.. తమ కష్టాలు తీరుతాయని భావించిన వారిపై విధి పగబట్టింది. ఇక మాకు దిక్కెవరంటూ నాయనమ్మ వెక్కి వెక్కి ఏడుస్తుండడం అందర్నీ కలచివేసింది. మృతుని కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు. విల్లాస్ నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుపై వదిలేసిన సిమెంట్, కంకరు కువ్వపైకి బైక్ ఎక్కి అదుపుతప్పి పడిపోవడంతో అతను చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు.

నేర వార్తలు

గంజాయిని తరలిస్తున్న ఐదుగురు అరెస్టు

166 గ్రాముల సరుకు స్వాధీనం

టంగుటూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : గంజాయిని తరలిస్తున్న ఐదుగురిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద 166 గ్రాముల సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు కథనం మేరకు.. టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలో మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఐదుగురు లారీ దిగి వెళ్లడం కనిపించింది. వారిని ఆపి ప్రశ్నించగా రకరకాల సమాధానాలు చెప్పారు. అనుమానంతో తనిఖీ చేయగా గంజాయి దొరికింది. ఐదుగురినీ అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

ఐదు మద్యం బాటిళ్లు స్వాధీనం

టంగుటూరులోకి ప్రవేశించే సర్వీసు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద ఎస్సై నాగమల్లేశ్వరరావు తనిఖీలు చేస్తుండగా స్థానిక వెస్ట్ పోతుల చెంచయ్య కాలనీకి చెందిన షేక్ మౌలాలి ఐదు మద్యం బాటిళ్లతో పట్టుబడ్డాడు. వాటిని స్వాధీనం చేసుకొని అతనిని అరెస్టు చేశారు.

కుక్కల దాడిలో గాయపడిన గొర్రెపిల్లలకు చికిత్స


గాయపడిన గొర్రెపిల్లలను పరిశీలిస్తున్న పశువైద్యుడు ప్రతాప్‌రెడ్డి

సంతనూతలపాడు, డిసెంబరు 3: చిలకపాడులో పాలపర్తి రాంబాబుకు చెందిన గొర్రెలదొడ్డిలో ఆదివారం అర్ధరాత్రి వీధి కుక్కల దాడిలో గాయపడిన గొర్రెపిల్లలకు పశువైద్యశాఖ అధికారి డాక్టర్ ప్రతాప్‌రెడ్డి మంగళవారం వైద్యసేవలు అందించారు. గొర్రెల దొడ్డికి ఎత్తైన గోడను లేదా ఇనుప చువ్వల కంచెను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గొర్రెపిల్లల మృతితో నష్టపోయిన వారికి పరిహారం అందేలా ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. కాగా చిలకపాడులో వీధికుక్కల దాడిలో చనిపోయిన గొర్రెపిల్లలకు నష్టపరిహారం అందించాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం కార్యదర్శి కిలారి పెద్దబ్బాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గాయపడ్డ గొర్రెపిల్లలను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎ.శేషారావు పాల్గొన్నారు.

రేషన్‌షాపులపై 6ఏ కేసులు

నాగులుప్పలపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరు గ్రామంలోని 29, 30 నంబర్లు గల రేషన్‌దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం దాడులు చేశారు. 29వ షాపులో 85 బస్తాలు, 30వ షాపులో 25 బస్తాలు రేషన్ బియ్యం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. సదరు రేషన్‌షాపు డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేశారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఫిరోజ్‌బాషా, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీ పాల్గొన్నారు.

మహిళకు గాయాలు

మద్దిపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గుండ్లాపల్లి మహి ఆగ్రోస్ సమీపంలో స్కూటీ అదుపుతప్పి మహిళకు గాయాలయ్యాయి. మంగళవారం మార్టూరుకు చెందిన మహాలక్ష్మి తన స్కూటీపై ఒంగోలులో ఒక శుభకార్యానికి హాజరై తిరిగి వెళుతుండగా లారీ వేగంగా రావడంతో ఆమె భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో స్కూటీ అదుపు తప్పి కిందపడటంతో ఆమెకు గాయాలు కాగా అనంతరం ఒంగోలులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

5,6 తేదీల్లో పాలిటెక్నిక్ ఫెస్ట్

ఒంగోలు విద్య, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 5,6వతేదీల్లో రీజనల్ పాలిటెక్నిక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖమంత్రి డీఎస్‌బీవీ.స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ, వలంటీర్లకు ఉపాధి కూలి

ప్రజావేదికలో వెలుగుచూసిన అక్రమాలు

డ్వామా పీడీ విజయలక్ష్మి

యద్దనపూడి/మార్టూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు, వలంటీర్లకు కూడా ఉపాధి కూలి చెల్లింపులు జరిగాయని డ్వామా పీడీ ఏవీ విజయలక్ష్మి తెలిపారు. వారంరోజుల నుంచి ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులపై గ్రామాలలో ప్రత్యేక బృందాలు సామాజిక తనిఖీ చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో షేక్ మహమ్మద్ ఖలీబ్ జావెద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న పీడీ విజయలక్ష్మి ఉపాధి పథకంలో జరిగిన అక్రమాలను వివరించారు. వీటిని సామాజిక తనిఖీ బృందాలు గుర్తించాయని ఆమె వెల్లడించారు. ఉపాధి పనులలో అంగన్‌వాడీ కార్యకర్త, వలంటీర్లకు హాజరు వేసి కూలి డబ్బులు చెల్లించారన్నారు. యద్దనపూడి మండలం పోలూరులో ఇద్దరు వలంటీర్లు, గన్నవరంలో అంగన్‌వాడీ కార్యకర్త, వలంటీర్ ఉన్నట్లు గుర్తించారు. బాధ్యుల నుంచి రికవరీ చేయాలని పీడీ ఆదేశించారు. మరికొన్ని గ్రామాలలో కూడా పనికి రాకుండా హాజరువేయించుకొని ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించారన్నారు. మండలంలోని గ్రామాలలో జరిగిన అవకతవక పనులకు సంబంధించి రూ.21లక్షలను సంబంధిత ఉద్యోగుల నుంచి రికవరీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ.3లక్షలు మాత్రమే రికవరీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఏపీడీ కోటయ్యానాయక్, ఎస్ఆర్‌పీ వెంకటేష్ నాయక్, ఏపీవో రమేష్, వివిధ గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.


సామాజికతనిఖీలో పాల్గొన్న డ్వామా పీడీ విజయలక్ష్మి

భూ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి

- కలెక్టర్ అన్సారియా ఆదేశం
- వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన ఇరువురు సర్వేయర్లకు షోకాజ్‌లు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో భూకబ్జాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి మంగళవారం సాయంత్రం సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూకు సంబంధించిన గ్రీవెన్స్, పత్రికా కథనాలతో పాటు సుమోటోగా ఆయా అంశాలను చేపట్టి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు, అసైన్డ్ భూములు కబ్జా, ఆక్రమణలకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించాలని చెప్పారు. ఆ భూముల స్వభావాన్ని బట్టి బాధ్యులకు చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాటిని కాపాడాలన్నారు. కేవలం నోటీసులు ఇచ్చి సరిపెట్టుకోకుండా, ఆ సమస్యను సహేతకంగా పరిష్కారం చూపాలని సూచించారు. కుటుంబ సమస్యలను భూకబ్జాలుగా చూపి రెవెన్యూ సమస్యలుగా పేర్కొనవద్దన్నారు. ఈ నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నందున ఇప్పటికే నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీలను ఆన్‌లైన్ చేసి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేయాలన్నారు. కాగా వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన వెలిగండ్ల, పుల్లలచెరువు సర్వేయర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఆర్వో చినఓబులేషును కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించిన వకాలత్, పునఃసమీక్ష, తదితర పిటీషన్లను సకాలంలో దాఖలు చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ రేషన్ డీలర్ల ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామని చెప్పారు. రేషన్ కార్డులు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో అదనపు దుకాణాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే పంపించాలని ఆదేశించారు. జిల్లా నుంచి వెళ్తున్న హైవే నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంశాల వారీగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

రేషన్ దందా.. రూ.32 కోట్లు

(5వ పేజీ తరువాయి)

ప్రజలు భావించారు. అయితే అప్పటి లాగానే బియ్యం నల్లబజారుకు తరలిపోతోంది. నాడు ప్రతిపక్షంలో విమర్శలు చేసిన నేతలు నోరు మెదపకపోవడం, కొన్ని దగ్గర్ల వారే రేషన్ మాఫియాకు అండగా ఉండటంపై విమర్శలు వస్తున్నాయి. అక్రమార్కులు పోటీపడిన ప్రాంతాల్లో బియ్యానికి ఎక్కువ ధర లభిస్తున్నట్లు సమాచారం. ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా పల్నాడు, గుంటూరు జిల్లాల్లో తనిఖీలు చేసి వందలాది క్వింటాళ్ల బియ్యం నిల్వలను గుర్తించారు. ఈ కేసులను అధికారులు నీరుగార్చారన్న విమర్శలున్నాయి. 6(ఏ) కేసులతో చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలున్నాయి. బియ్యం నిల్వలు స్వాధీనం చేసుకున్న మిల్లుల విద్యుత్ బిల్లులు.. ధాన్యం కొనుగోలు రికార్డులు పరిశీలిస్తే అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉన్నా ఈ దిశగా అధికారులు స్పందించలేదని విమర్శలున్నాయి. మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తించిన బియ్యం నిల్వల విషయంలోనే అధికారులు మొక్కుబడి చర్యలు తీసుకోవడంతో బ్లాక్ మార్కెట్‌కు అడ్డంకి లేకుండా పోయిందన్న వాదన ఉంది. నరసరావుపేట మండలం ములకలూరులో రెవెన్యూ అధికారులు ఓ డీలరు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఉండాల్సి నిల్వ కన్నా అధికంగా బియ్యం నిల్వలు ఉన్నట్టు గుర్తించారు. ఇదేలా సాధ్యమని అధికారులు లోతుగా పరిశీలిస్తే బియ్యం నిల్వలు డీలర్ వద్దకు చేరిన వెంటనే కార్డుదారులకు నగదు బదిలీ చేసి వేలి ముద్రలు తీసుకున్నట్లు తేలింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర పరిధిలోని నల్గొండ పోలీసులు 500 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోగా వాటి మూలాలు బాపట్లలో ఉన్నాయనేది విచారణలో తేలింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఆరు నెలల వ్యవధిలోనే రేషన్ మాఫియా అక్రమార్కులపై బాపట్ల జిల్లాలో 48 వరకు 6ఏ కేసులు నమోదు చేశారు. అయితే ఇవన్నీ మొక్కుబడి కేసులు తప్పితే వీటివల్ల అక్రమార్కులు భయపడే పరిస్థితే లేదు. గత ప్రభుత్వంలో విజయకృష్ణన్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు రేషన్ మాఫియాలో కీలకంగా వ్యవహరిస్తున్న ముగ్గురిపై పీడీ యాక్టు ప్రతిపాదనలను ఎస్పీ కార్యాలయానికి పంపగా రాజకీయ ఒత్తిళ్లతో ఆ ప్రతిపాదనలకు సమాధి కట్టారు తప్పితే ఇప్పటికీ ఆచరణ దాల్చలేదు.

అధికారులపై ఒత్తిళ్లు.. దాడులు

బియ్యం అక్రమ వ్యాపారం, బియ్యం రీసైక్లింగ్ జరిగే మిల్లుల చిరునామాలతో సహా సమాచారం ఉన్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. కొందరు అధికారులు అక్రమార్కులకు సహకరిస్తున్నా కొందరు అధికారులు బియ్యం బ్లాక్ మార్కెట్‌పై స్పందించి తనఖీలు నిర్వహించినా చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. బ్లాక్ మార్కెట్ చేస్తోంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో అధికారులు మిన్నకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. మండలం, నియోజకవర్గం గంపగుత్తగా మాట్లాడుకుని నిర్ణీత మొత్తం కీలక నాయకుడికి చెల్లించేలా రేషన్ దందా నడుస్తోంది. అడపాదడపా దాడులకు వెళ్లిన అధికారులపై ఒత్తిళ్లు తెస్తుండగా మాట వినని వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. కొన్ని రోజుల క్రితం నిజాంపట్నం పరిధిలో బియ్యం నిల్వలు ఉన్నాయనే సమాచారంతో అధికారులు తనిఖీలకు వెళ్లగా వారిని నిలువరించే సాహసానికి అధికారపార్టీ ద్వితీయశ్రేణి నేతాగణం చేసిందంటే రేషన్ దందా ఆగడాలు ఏ విధంగా శృతిమించాయో అర్థమవుతోంది. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఈ మాఫియాకు కర్త, కర్మ, క్రియ అంతా అమాత్యుల అనుచరగణమేనన్న విమర్శలున్నాయి. ఇక్కడ తనిఖీలకు వెళ్లిన అధికారులకు వాహనాలను అడ్డు పెట్టి గతంలో విచ్చలవిడితనం ప్రదర్శించారు. బాపట్లలో ప్రారంభంలో రేషన్ మాఫియా ఆగడాలను అరికట్టడంపై అధికారులకు స్వేచ్ఛ ఇచ్చినా తర్వాత ఇక్కడ కూడా తిలాపాపం తలా పిడికెడు అన్న చందానే తయారైంది. పర్చూరు నియోజకవర్గంలో రేషన్ దందా వైసీపీ హయాంలో ఓ వెలుగు వెలిగింది. గత ప్రభుత్వంలో ఈ ఒక్క నియోజకవర్గ పరిధిలోనే 200 వరకు 6ఏ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వేమూరు, చీరాలలో సైతం రేషన్ దందా వర్ధిల్లుతూనే ఉంది.

గతంలో వైసీపీ.. ఇప్పుడు కూటమి..

వైసీపీ హయాంలో పెద్దఎత్తున బియ్యం బ్లాక్ జరిగింది. అదే వరవడిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అక్రమార్కులు కొనసాగిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌కు పూర్తిగా నిరోధిస్తుందని ప్రజలు భావించారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా బియ్యం బ్లాక్ మార్కెట్‌ను నిరోధించలేకపోవడంతో ప్రజల్లో పాలకులపై నమ్మకం సన్నగిల్లుతోంది. తెనాలికి చెందిన నాదెండ్ల మనోహర్ పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలసి కాకినాడ పోర్టులో తనిఖీలు నిర్వహించి వేలాది టన్నుల బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే తరహాలో ఉమ్మడి జిల్లాలో రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముడుపులతో మౌనం..

బియ్యం అక్రమ వ్యాపారంలో నెల నెలా రూ.కోట్లల్లో ముడుపులు చేతులు మారుతున్నట్లు ఆరోపణలున్నాయి. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో రెండు మూడు నియోజకవర్గాలు మినహా అన్ని చోట్ల అధికార పార్టీ నేతలు అక్రమార్కుల నుంచి ముడుపులు తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాల ప్రచారం. ఒక చోట బియ్యం అక్రమ వ్యాపారం నిర్వహణకు నెలకు రూ.27 లక్షలు చెల్లిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరి కొన్ని చోట్ల నెలకు రూ.20 లక్షల వరకు చేతులు మారుతున్నట్లు సమాచారం. కొన్ని శాఖల అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్లు తెలిసింది. ఒక శాఖలోని కొందరు అధికారులకు ఒక్కొక్క చోట నెలకు రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. మరో శాఖకు సంబంధించి నెలకు ఒక్కొక్క చోట నెలకు రూ.50 వేల వరకు ఇస్తున్నారని ప్రచారం.

అమరావతికి నవకళ

(5వ పేజీ తరువాయి)

వాకింగ్ ట్రాకులు, సైక్లింగ్ ట్రాకుల నిర్మాణానికి రూ.3,859.66 కోట్లు కేటాయించారు. రాజధాని గ్రామాలను జోన్లుగా విడదీసి వాటిని అభివృద్ధి చేయనున్నారు. జోన్- 1ఏ కింద నెక్కల్లులో 1390.1 ఎకరాలు, జోన్- 1బీ కింద నెక్కల్లు, శాఖమూరులో 760.27 కోట్లు, జోన్- 2ఏ కింద అనంతవరం, నెక్కల్లు, నేలపాడు, శాఖమూరు, తుళ్లూరులో 1,223.76 ఎకరాలు, జోన్- 2 బీ కింద అవే గ్రామాల్లోని మరో 862.8 ఎకరాలు, జోన్- 5బీ కింద అబ్బరాజుపాలెం, బోరుపాలెం, దొండపాడు, రాయపూడి గ్రామాల్లోని 1,788.42 ఎకరాలు, జోన్- 5డీ కింద అబ్బరాజుపాలెం, తుళ్లూరు, రాయపూడి గ్రామాల్లోని 1,488.81 ఎకరాలు, జోన్-6 కింద కొండమరాజుపాలెం, రాయపూడి గ్రామాల్లోని 981.72 ఎకరాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ప్రధాన రహదారుల పనులకు రూ.2,498 కోట్లు, పాలవాగు, కొండవీటి వాగు, గ్రావిటేషన్ కాల్వ అభివృద్ధి, రిజర్వాయర్ల నిర్మాణానికి రూ.1,585 కోట్లు కేటాయించారు. ఐదేళ్ల క్రితం ఆగిపోయిన రాజధాని పనులను ప్రారంభించడంతో పాటు రైతుల ప్లాట్ల అభివృద్ధికి దాదాపు 4వేల కోట్లు కేటాయించడంపై రాజధానివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాము కలలుగన్న రాజధాని అభివృద్ధి చెందడంతోపాటు, తమకు కేటాయించిన ప్లాట్లు తమకు దక్కబోతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబుకు కృతజ్ఞతలు



చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో రాజధాని అమరావతికి మళ్లీ ప్రాణం వచ్చింది. చంద్రబాబు చొరవ, కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో అమరావతికి మహర్దశ వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రాజధాని పునర్నిర్మాణం చేపట్టిన చంద్రబాబుకు కృతజ్ఞతలు.

\- బత్తుల కోటేశ్వరరావు, ఉద్దండరాయునిపాలెం

భారీగా నిధుల కేటాయింపు



కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని పనులు మొదలు పెట్టారు. రైతుల ఆశలు, ఆకాంక్షలను గుర్తించి వారి ప్లాట్ల అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు కేటాయించారు. రైతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు చూపుతున్న ఔదార్యం మరిచిపోలేనిది. చంద్రబాబును రాజధాని రైతులు ఎప్పటికీ మరిచిపోరు. ఆయనకు రైతులంతా రుణపడి ఉంటారు.

\- లంకా సుధాకర్, వెంకటపాలెం

అవీఇవీ

పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలి

ఏపీఐఐసీ చైర్మన్ రామరాజుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ


ఏపీఐఐసీ చైర్మన్‌తో ఎమ్మెల్యే ఏలూరి, పక్కనే దామచర్ల సత్య

పర్చూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. మంగళవారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలసి ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తున్న క్రమంలో పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలని కోరారు. నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం కల్పించాలన్నారు. దీనిపై స్పందించిన రామరాజు తనవంతు కృషిచేస్తానని చెప్పారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల తేదీల్లో మార్పులు

- 7 నుంచి ప్రారంభం

సంతనూతలపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు జడ్పీహైస్కూల్లో ఈనెల 5వ తేదీ నుంచి జరగనున్న 71వ ఆంధ్ర సీనియర్స్ పురుషులు, మహిళల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ తేదీల్లో స్వల్ప మార్పులు జరిగినట్లు నిర్వాహకులు నూదనగుంట క్రిష్ణమూర్తి, కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుర్రా భాస్కరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో తేదీల మార్పు జరిగిందన్నారు. ఈ పోటీలను ఈనెల 7నుంచి 10వ తేదీ వరకు జరుగతాఆయని, పోటీలను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభిస్తారని వారు పేర్కొన్నారు.

పన్ను చెల్లించని గృహాలకు కొళాయి తొలగింపు


పన్ను చెల్లించని గృహానికి కొళాయి కట్ చేస్తున్న రెవెన్యూ అధికారులు


ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో దీర్ఘకాలికంగా పన్నులు బకాయి ఉన్న గృహాలకు తాగునీటి కొళాయిలను తొలగించారు. కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు రెవెన్యూ, సచివాలయ, ఇంజనీరింగ్ సిబ్బంది వేర్వేరు బృందాలుగా నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ మేరకు వారు ముందుగా పన్ను బకాయిలు చెల్లించాలని సమాచారం అందించడంతోపాటు కొంత గడువు ఇచ్చారు. అయితే కొందరు పన్నులు చెల్లించకపోవడంతో తాగునీటి సరఫరా నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అధిక మొత్తంలో ఉన్నవారు తప్పనిసరిగా పన్నులు చెల్లించాలన్నారు. అలాగే రూ.3వేలకు మించి పైన బకాయిలు ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా చెల్లించాలని కోరారు. కొళాయి తొలగించిన తర్వాత కూడా పన్నులు చెల్లించకుంటే శాఖపరంగా రెడ్ నోటీసులు అందజేసి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి కార్పొరేషన్ కార్యాలయంలో పన్నుల చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, సెలవు రోజుల్లో కూడా పన్నులు చెల్లించవచ్చని కమిషనర్ తెలిపారు.

జాతీయ, పండుగ సెలవులు ఇలా...


మాట్లాడుతున్న సహాయ కమిషనర్ శ్రీనివాసకుమార్

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు జాతీయ, పండుగ రోజుల్లో వేతనంతో కూడిన సెలవులను ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గుంటూరులోని కార్మికశాఖ కార్యాలయంలో మంగళవారం కార్మికశాఖ సంయుక్త కమిషనర్ ఎస్.శ్రీనివాసకుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యజమానులు, వర్తక సంఘాలు, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. జాతీయ పండుగలు 5, పండుగ దినాలు 4గా నిర్ణయించారు. జాతీయ పండుగలు జనవరి 26న గణతంత్ర దినోత్సవం, మే 1న కార్మిక దినోత్సవం, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, అక్టోబరు 2న గాంధీజయంతి, నవంబరు 1న ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం, ఇక పండుగ దినాలు జనవరి 15న కనుమ, మార్చి 31న రంజాన్, ఆగస్టు 27న వినాయకచవితి, డిసెంబరు 25న క్రిస్మస్ పండుగలకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని నిర్ణయించారు. అనంతరం శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ యజమానులు విధిగా తమ దుకాణాలను రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించుకోవాలన్నారు. వారి వద్ద పనిచేసే కార్మికులకు కార్మిక సంక్షేమ నిధిని కట్టాలని చెప్పారు. ఉపకార్మిక కమిషనర్ గాయిత్రీదేవి, సహాయ కమిషనర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

జేసీని కలిసిన రెవెన్యూ అసోసియేషన్


జేసీ గోపాలకృష్ణకు బొకే ఇస్తున్న సంఘ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు మంగళవారం రాత్రి స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఇటీవల ఎన్నికైన కలెక్టరేట్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ నాయకులు పిన్నిక మధుసూదన్ ఈ సందర్భంగా జేసీకి పరిచయంచేశారు. కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు బి.సత్యసాయి శ్రీనివాసరావు, కార్యదర్శి బి.రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

7లోపు రీకౌంటింగ్‌కు ఫీజు చెల్లించాలి : డీఈవో

ఒంగోలు విద్య, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): డీఈఎల్‌ఈడీ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ(2018-20) పరీక్ష ఫలితాలపై ఏమైనా అనుమానాలు ఉంటే ఈనెల 7వతేదీ లోపు రీకౌంటింగ్ కోసం ఫీజు చెల్లించాలని డీఈవో కిరణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డమ్మీ మార్కుల జాబితాలు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. రీకౌంటంగ్‌కు సబ్జెక్టుకు రూ.500 చొప్పున సీఎఫ్ఎంఎస్ ద్వారా చలానా తీసి డమ్మీ మార్కుల జాబితాను జతచేసి సెల్ఫ్ అడ్రసు కవర్‌తో నేరుగా అందజేయాలని ఆయన కోరారు.

ముగ్గురు ఎస్ఐలకు స్థాన చలనం

ఒంగోలు(క్రైం)డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ముగ్గురు ఎస్ఐలకు స్థానచలనం కల్పిస్తూ ఎస్పీ ఏఆర్.దామోదర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న బి.మహేంద్రను జరుగుమల్లికి, అక్కడ పనిచేస్తున్న యు.పున్నారావును ఒంగోలు టూటౌన్‌కు బదిలీ చేశారు. ఇక ఒంగోలు టూటౌన్‌లో పనిచేస్తున్న ఎం.శివనాంచారయ్యను వీఆర్‌కు పంపించారు.

రేషన్‌షాపులపై 6ఏ కేసులు

నాగులుప్పలపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరు గ్రామంలోని 29, 30 నంబర్లు గల రేషన్‌దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం దాడులు చేశారు. 29వ షాపులో 85 బస్తాలు, 30వ షాపులో 25 బస్తాలు రేషన్ బియ్యం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. సదరు రేషన్‌షాపు డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేశారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఫిరోజ్‌బాషా, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీ పాల్గొన్నారు.

5,6 తేదీల్లో పాలిటెక్నిక్ ఫెస్ట్

ఒంగోలు విద్య, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 5,6వతేదీల్లో రీజనల్ పాలిటెక్నిక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖమంత్రి డీఎస్‌బీవీ.స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీలో శిక్షణ

సంతనూతలపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎండ్లూరు డొంక వద్దనున్న మహిళాప్రాంగణంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ అధికారి రవితేజయాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 15-45 సంవత్సరాల వయస్సు గల మహిళలు అర్హులని, పూర్తి వివరాలకు 9963005209 సెల్ నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల తేదీల్లో మార్పులు

● 7 నుంచి ప్రారంభం

సంతనూతలపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు జడ్పీహైస్కూల్లో ఈనెల 5వ తేదీ నుంచి జరగనున్న 71వ ఆంధ్ర సీనియర్స్ పురుషులు, మహిళల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ తేదీల్లో స్వల్ప మార్పులు జరిగినట్లు నిర్వాహకులు సూదనగుంట క్రిష్ణమూర్తి, కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుర్రా భాస్కరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో తేదీల మార్పు జరిగిందన్నారు. ఈ పోటీలను ఈనెల 7నుంచి 10వ తేదీ వరకు జరుగతాయని, పోటీలను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభిస్తారని వారు పేర్కొన్నారు.

జేసీని కలిసిన 'రెవెన్యూ' నాయకులు



జేసీ గోపాలకృష్ణకు బొకే ఇస్తున్న సంఘ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు మంగళవారం రాత్రి స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఇటీవల ఎన్నికైన కలెక్టరేట్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ నాయకులు పిన్నిక మధుసూదన్ ఈ సందర్భంగా జేసీకి పరిచయంచేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు బి.సత్యసాయి శ్రీనివాసరావు, కార్యదర్శి బి.రాజశేఖరరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పండుగ సెలవులు నిర్ణయం



మాట్లాడుతున్న సహాయ కమిషనర్ శ్రీనివాసకుమార్

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు జాతీయ, పండుగ రోజుల్లో వేతనంతో కూడిన సెలవులను ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గుంటూరులోని కార్మికశాఖ కార్యాలయంలో మంగళవారం కార్మికశాఖ సంయుక్త కమిషనర్ ఎస్.శ్రీనివాసకుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యజమానులు, వర్తక సంఘాలు, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. జాతీయ పండుగలు 5, పండుగ దినాలు 4గా నిర్ణయంచారు. జాతీయ పండుగలు జనవరి 26న గణతంత్ర దినోత్సవం, మే 1న కార్మిక దినోత్సవం, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, అక్టోబరు 2న గాంధీజయంతి, నవంబరు 1న ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం, ఇక పండుగ దినాలు జనవరి 15న కనుమ, మార్చి 31న రంజాన్, ఆగస్టు 27న వినాయకచవితి, డిసెంబరు 25న క్రిస్మస్ పండుగలకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని నిర్ణయించారు. అనంతరం శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ యజమానులు విధిగా తమ దుకాణాలను రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించుకోవాలన్నారు. వారి వద్ద పనిచేసే కార్మికులకు కార్మిక సంక్షేమ నిధిని కట్టాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపకార్మిక కమిషనర్ గాయిత్రీదేవి, సహాయ కార్మిక కమిషనర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

మద్దిపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మద్దిపాడు పైపాలెంలోని భవిత సెంటర్‌లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులతో ర్యాలీ, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ఎంఈవోలు ఆంజనేయులు, ఎం.శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శేషగిరి, ఉపాధ్యాయులు కోటిరెడ్డి, నరసింహారావు, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి

● కలెక్టర్ అన్సారియా ఆదేశం ● వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన సర్వేయర్లకు షోకాజ్ నోటీసులు



మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో భూకబ్జాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి మంగళవారం సాయంత్రం సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూకు సంబంధించిన గ్రీవెన్స్, పత్రికా కథనాలతో పాటు సుమోటోగా ఆయా అంశాలను చేపట్టి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డ్ భూములు కబ్జా, ఆక్రమణలకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించాలని చెప్పారు. ఆ భూముల స్వభావాన్ని బట్టి బాధ్యులకు చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాటిని కాపాడాలన్నారు. కేవలం నోటీసులు ఇచ్చి సరిపెట్టుకోకుండా, ఆ సమస్యను సహేతకంగా పరిష్కారం చూపాలని సూచించారు. కుటుంబ సమస్యలను భూకబ్జాలుగా చూపి రెవెన్యూ సమస్యలుగా పేర్కొనవద్దన్నారు. ఈ నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నందున ఇప్పటికే నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీలను ఆన్‌లైన్ చేసి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేయాలన్నారు. కాగా వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన వెలిగండ్ల, పుల్లలచెరువు సర్వేయర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఆర్వో చినఓబులేషును కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించిన వకాలత్, పునఃసమీక్ష, తదితర పిటీషన్లను సకాలంలో దాఖలు చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ రేషన్ డీలర్ల ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామని చెప్పారు. రేషన్ కార్డులు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో అదనపు దుకాణాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే పంపించాలని ఆదేశించారు. జిల్లా నుంచి వెళ్తున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంశాల వారీగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్, సర్వేశాఖ సహాయ సంచాలకులు గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించని ఇళ్లకు కొళాయి తొలగింపు

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో దీర్ఘకాలికంగా పన్నులు బకాయి ఉన్న గృహాలకు తాగునీటి కొళాయిలను తొలగించారు. కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు రెవెన్యూ, సచివాలయ, ఇంజనీరింగ్ సిబ్బంది వేర్వేరు బృందాలుగా నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ మేరకు వారు ముందుగా పన్ను బకాయిలు చెల్లించాలని సమాచారం అందించడంతోపాటు కొంత గడువు ఇచ్చారు. అయితే కొందరు పన్నులు చెల్లించకపోవడంతో తాగునీటి సరఫరా నిలుపుదల చేశారు. కమిషనర్ మాట్లాడుతూ రూ.3వేలకు మించి పైన బకాయిలు ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా చెల్లించాలని కోరారు. కొళాయి తొలగించిన తర్వాత కూడా పన్నులు చెల్లించకుంటే శాఖపరంగా రెడ్ నోటీసులు అందజేసి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి కార్పొరేషన్ కార్యాలయంలో పన్నుల చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, సెలవు రోజుల్లో కూడా పన్నులు చెల్లించవచ్చని కమిషనర్ తెలిపారు.



కొళాయి కనెక్షన్‌ను కట్ చేస్తున్న రెవెన్యూ అధికారులు



భాగ్యనగర్ రోడ్డుపై నిలిచిన నీరు



కొప్పోలు రోడ్డులో

చినుకు పడితే చిత్తడే..!

● తడిసి ముద్దయిన నగరం ● వర్షానికి పలు ప్రాంతాల్లో అస్తవ్యస్తం

ఒంగోలు, కార్పొరేషన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఫెంగల్ తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరం తడిసి ముద్దయింది. గత మూడు రోజుల నుంచి కురిసిన వానకు నగరం అస్త్యవస్తంగా మారింది. కొద్దిపాటి జల్లులతో కూడిన వాన కురిసినా ప్రజలు పాట్లు తప్పలేదు. లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచి, బురదమయంగా మారాయి. నగరంలోని ప్రధాన వీధులన్నీ వర్షపునీరు, మరోవైపు లోతట్టు ప్రాంతాల్లో చెరువులను తలపించాయి. అంతే కాకుండా కురిసిన వర్షానికి భాగ్యనగర్ 4వ లైనులో పలు వీధుల్లో నీరు నిలిచి ఆ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇదిలా ఉండగా స్థానిక కర్నూలు రోడ్డు నుంచి మంగమూరు వెళ్ళే రోడ్డు మార్గం లో నీరు నిలవకపోయినా, బురదమయంగా మారడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. గత ఐదేళ్ళుగా కనీస అభివృద్ధి జరగకపోవడంతో రోడ్లన్నీ గోతులమయం కాగా, వర్షపు నీరు నిలవడంతో కనీసం కాలి నడక కూడా కష్టతరంగా మారింది. కొన్ని ప్రాంతాలలో వర్షపు నీరుపోయే మార్గం లేకపోవడంతో పరిస్థితి మరింత జఠిలమైంది. దీంతో నగర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముసురు వాతావరణంతో, చిరుజల్లులు కురవగా, ప్రజానీకానికి రోజువారీ పనులకు ఆటంకం ఏర్పడింది.

లోతట్టు ప్రాంతాల్లో అవస్థలు

ఎడతెరిపి లేకుండా ముసురుతో కూడిన వర్షంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. వెంకటేశ్వర కాలనీ, బలరాం కాలనీ, బిలాల్ నగర్, కరుణా మిలటరీ కాలనీ, బాలినేని భరత్ కాలనీ, ఇందిరాకాలనీ, గుర్రంజాషువా కాలనీ, మదర్ థెరిస్సా కాలనీ, ప్రగతి కాలనీ, చినమల్లేశ్వర కాలనీలతోపాటు నగరంలోని కర్నూలు రోడ్డు, నెల్లూరు బస్టాండ్, ఆర్టీసీ ఆవరణం, స్టేషన్ రోడ్, పలు ప్రాంతాలలో నీరు నిలిచి ప్రజలు, ఇబ్బందులు పడ్డారు. పలువురు వాహనదారులకు వర్షం ఇక్కట్లు తప్పలేదు. రోడ్లపై నీరు నిలవడంతో ఇంజన్‌లు తడిసి వాహనాలు స్టార్ట్ కాక మొండికేశాయి. రహదారులపై అమ్మకాలు చేపట్టే చిరువ్యాపారులు, చెప్పులు కుట్టుకునేవారు, తోపుడు బండ్లు వ్యాపారులు వర్షం ప్రభావంతో ఆవేదన చెందారు.

మెగా సమావేశాన్ని ఘనంగా నిర్వహించాలి

నాగులుప్పలపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 7న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా సమావేశాన్ని ఘనంగా నిర్వహించాలని ఎంపీడీవో వై.మహాలక్ష్మి సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంచి మెరుగైన ఫలితాలను సాధించేందుకు ప్రభుత్వం మెగా సమావేశం నిర్వహిస్తుందన్నారు. పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అపార్ ఐడీ కార్డులను ప్రతి పాఠశాలల్లో నూరుశాతం పూర్తి చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు తిరుమలశెట్టి రవి, ఈవీ.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళకు గాయాలు

మద్దిపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గుండ్లాపల్లి మహి ఆగ్రోస్ సమీపంలో స్కూటీ అదుపుతప్పి మహిళకు గాయాలయ్యాయి. మంగళవారం మార్టూరుకు చెందిన మహాలక్ష్మి తన స్కూటీపై ఒంగోలులో ఒక శుభకార్యానికి హాజరై తిరిగి వెళుతుండగా లారీ వేగంగా రావడంతో ఆమె భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో స్కూటీ అదుపు తప్పి కిందపడటంతో ఆమెకు గాయాలు కాగా అనంతరం ఒంగోలులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

జీవం పోసుకున్న పొగ తోటలు

మద్దిపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మద్దిపాడు మండలంలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పొగాకు రైతులు ఒకింత ఆనందంగా ఉన్నారు. నీళ్ల లేక పొగ మొక్కలు వాడిపోతున్న క్రమంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో జీవం పోసినట్లయింది. గుండ్లాపల్లి, అన్నంగి, రాచవారిపాలెం, మద్దిపాడు, బసవన్నపాలెం, సీతారాంపురం రైతులు పొగాకు సాగు చేశారు. పొగాకు పంటకు నష్టం ఏమీ లేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతుండగా ఉద్యాన పంటలకు మాత్రం నష్టం వాటిల్లింది. జామ, సపోటా, మామిడి పూత రాలిపోయింది. మల్లవరం పత్తి, మిర్చి చేలలో నీరు చేరడంతో బయటికి పంపేందుకు రైతులు అష్టకష్టాలు పడ్డారు.

'అవినీతి కిలాడీ' పుస్తకాల పంపిణీ

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో సీపీఎం నాయకులు మంగళవారం అదానీ అవినీతి కిలాడీ రక్షణలో పాలకులు అనే ప్రత్యేక సంచికను ప్రజలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యుడు జి.రమేష్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో అదానీ అక్రమాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తంబి శ్రీనివాసులు, ఎస్‌డీ.హుస్సేన్, టి.మహేష్, వీవీ.రావు, షేక్ పీరు, శ్రీనివాసరావు, రామకృష్ణ, భావన్నారాయణ, దామా శ్రీనివాసులు, విశ్వసేన్, టి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

10న ఎమ్మెల్యే దామచర్లకు సత్కారం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కు ఈనెల 10తేదీన జిల్లా నాయీబ్రాహ్మణ ఆత్మీయ సన్మానం నిర్వహిస్తున్నట్లు టీడీపీ సాధికార సమితి నాయకుడు పిల్లుట్ల సుధాకర్ తెలిపారు. మంగళవారం ఒంగోలులోని హైదరీ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాయీబ్రాహ్మణ కులానికి పెద్దపీట వేశారన్నారు. ఇద్దరికి టీటీడీ దేవస్థానం పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పించారని చెప్పారు. టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారావు, ఎన్.నరేష్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్‌లో ప్రమాణస్వీకారం చేసిన రుద్రకోటి సదాశివ, జిల్లా నుంచి డైరెక్టర్‌గా నియమితులైన నిడమానూరి రమేష్‌లకు కూడా సన్మానం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గుంటూరు రాంబాబు, కాపరపు శ్రీను, పెళ్లూరు చిన్నవెంకటేశ్వర్లు, కొణిజేటి రామకృష్ణ, నాదెళ్ళ రాఘవ, నిర్మాను హనుమంతరావు, మాజీవరపు అజయ్, అన్నంగి సురేష్, కలవపూడి శివ, కరవది వేణు, ముద్దపాటి వెంకటరావు, విప్పకుంట రామాంజనేయులు, ఆళ్లగడప స్వామి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఎస్సైలకు స్థానచలనం

ఒంగోలు (క్రైం)డిసెంబరు3,ఆంధ్రజ్యోతి: ముగ్గురు ఎస్సైలకు స్థానచలనం కల్పిస్తు ఎస్పీ ఏఆర్.దామోదర్ మంగళవారం ఉత్తర్వులు జారీచేసారు. ప్రస్తుతం వీఆర్‌లో ఉన్నబి.మహేంద్ర జరుగుమల్లి , అక్కడ పనిచేస్తున్న యు.పున్నారావును ఒంగోలు టూటౌన్ బదిలీ చేసారు. ఒంగోలు టూటౌన్‌లో పనిచేస్తున్న యం.శివనాంచారయ్యను ప్రస్తుతం వీఆర్‌కు పంపిచారు.

ఐఎంఏ నగర కమిటీ నియామకం



ఐఎంఏ నూతన కమిటీ సభ్యులు

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నగర యూనిట్ నూతన కమిటీ నియామకం మంగళవారం జరిగింది. స్థానిక సంతపేటలోని ఐఎంఏ హాలులో జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారి డాక్టర్ మన్నే వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. అధ్యక్షుడిగా బి.శివసీతారామయ్య, కార్యదర్శిగా జాలాది మణిబాబు, కోశాధికారిగా ఎం.రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా జాకబ్ జెకర్యా, సంయుక్త కార్యదర్శిగా బి.సురేష్‌బాబు, నిర్వాహక సభ్యులుగా తిరుమలరావు, ఎం.రంగనాథ్‌బాబు ఎన్నికయ్యారు.

సర్వే యాప్‌లో నమోదు చేయాలి



మాట్లాడుతున్న డీఆర్వో చినఓబులేషు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వేలో గుర్తించిన ప్రతి జననాన్ని, మరణాలను, శిశు మరణాలను నెలవారీగా క్రమం తప్పకుండా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని డీఆర్వో చిన్నఓబులేషు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో మంగళవారం అంగన్‌వాడీ, ఆశావర్కర్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జనన, మరణాలను నమోదు చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో స్టాటిస్టికల్ అధికారులు బిజు జార్జ్, మల్లికార్జునరావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నాలుగు సెల్ టవర్ల ఏర్పాటుకు అనుమతి

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఆర్‌వోఎఫ్‌ఆర్ యాక్టును అనుసరించి సెల్ టవర్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. స్థానిక కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం సాయంత్రం కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన సమావేశం జరిగింది. మార్కాపురం డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో సెల్ టవర్స్ అవశ్యకతపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి నాలుగు సెల్ టవర్స్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. సమావేశంలో డీఎఫ్‌వో సందీప్ కృపాకర్, శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకటశివప్రసాద్, జిల్లా ట్రైబల్ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

7న చీమకుర్తి ఆస్పత్రిలో బ్లడ్‌బ్యాంకు ప్రారంభం

● హాజరుకానున్న కలెక్టర్, ఎమ్మెల్యే బీఎన్



చీమకుర్తి సీహెచ్‌సీ

సంతనూతలపాడు (చీమకుర్తి), డిసెంబర్ 3 (ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి పీహెచ్‌సీలో బ్లడ్ బ్యాంకు సెంటర్‌ను ప్రారం భించనున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.వేణుగోపాలరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్‌సీకి బ్లడ్‌బ్యాంకు సెంటర్‌ను కేటాయించడంపై చీమకుర్తితో పాటు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ బ్లడ్‌బ్యాంకు సెంటర్ ప్రారంభోత్సవానికి కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎమ్మెల్యే బీఎస్.విజయ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

చీమకుర్తి సీహెచ్‌సీకి కాయకల్ప అవార్డు

రాష్ట్రంలో ఏరియా హాస్పిటల్స్, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లకు కాయకల్ప అవార్డు-2024 కింద గత నెల 30న అవార్డులు ప్రకటించారు. ఈక్రమంలో చీమకుర్తి పీహెచ్‌సీని బెస్ట్ సెంటర్‌గా నిర్ణయించి కాయకల్ప అవార్డు కింద రూ.లక్షన్నర బహుమతికి ఎంపిక అయ్యిందని సూపరింటెండెంట్ ఆర్.వేణుగోపాలరెడ్డి తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు రావడానికి పీహెచ్‌సీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కారణమని, వారిందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పథకాల అమలుపై మాగుంట సమీక్ష

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పలు సూచనలు చేశారు. ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో మంగళవారం కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పలు అంశాల వారీగా సమీక్షించారు. సమావేశంలో కేంద్ర అధికారులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియాపై పశ్న

రాష్ట్రంలో ఖేలో ఇండియా(క్రీడల) పథకం కింద క్రీడల మౌలిక సదుపాయాలపై ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. దీనిపై కేంద్ర క్రీడలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ సమాధానం ఇస్తూ ఖేలో ఇండియా పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.112.44 కోట్లు మంజూరు కాగా రూ.52.47 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

7లోపు రీకౌంటింగ్‌కు ఫీజు చెల్లించాలి : డీఈవో

ఒంగోలు విద్య, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): డీఈఎల్‌ఈడీ మొదటి సంవత్సరం సప్లమెంటరీ(2018-20) పరీక్ష ఫలితాలపై ఏమైనా అనుమానాలు ఉంటే ఈనెల 7వతేదీ లోపు రీకౌంటింగ్ కోసం ఫీజు చెల్లించాలని డీఈవో కిరణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరక్షా ఫలితాల డమ్మీ మార్కుల జాబితాలు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు ఎవరైనా రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేయాలనుకుంటే సబ్జెక్టుకు రూ.500 చొప్పున సీఎఫ్‌ఎంఎస్ ద్వారా చలానా తీసి డమ్మీ మార్కుల జాబితాను జతచేసి సెల్ఫ్ అడ్రసు కవర్‌తో నేరుగా అందజేయాలని ఆయన కోరారు.

దివ్యాంగులకు క్విస్ విద్యార్థుల సహకారం

ఒంగోలు విద్య, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఒంగోలులో మంగళవారం జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులకు క్విస్ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సహకారం అందించారు. దివ్యాంగులకు అవసరమైన వస్తువులను సమకూర్చారు. వారికి అవసరమైన సహకారాన్ని అందించారు.

మత్తు పదార్థాలతో యువత భవిత చిత్తు

ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు

చీరాలటౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మాదక ద్రవ్యాలు, వివిధ రకాల మత్తు పదార్థాలకు బానిసలైన యువత భవిష్యత్ చిత్తవుతుందని ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గౌతమి డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యసనాలకు బానిసలుగా మారితే జీవితాలు నాశనమవుతాయన్నారు. యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. నియంత్రణకు యువత చేయి కలపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీహరి కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వాడరేవు గ్రామంలో దాడులు నిర్వహించారు. ఒకరిని అదుపులోకి తీసుకొని 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

ఏబీసీపై బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం

- పరిమితికి మించి బరువు ఉన్న గ్రానైట్ రాయితో రవాణా
- ఆందోళనలో ప్రయాణికులు, రైతులు



వల్లాపల్లి సమీపంలో ఉన్న బ్రిడ్జిపై పరిమితికి మించిన లోడుతో వెళ్తున్న గ్రానైట్ లారీ

బల్లికురవ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో దశాబ్దాల కిందట అద్దంకి బ్రాంచి కాలుపై నిర్మించిన బ్రిడ్జికి ఇప్పుడు ప్రమాదం పొంచి ఉంది. బల్లికురవ మండల పరిధిలోని వల్లాపల్లి సమీపంలో ఉన్న ఏబీసీ కాలువ 33వ మైలు వద్ద కాలువపై ఉన్న బ్రిడ్జిపై గుండా ప్రతి రోజు గ్రానైట్ ముడిరాయిని పరిమితికి లారీలలో రవాణా చేస్తున్నారు. బ్రిడ్జిపైకి లారీలు రాగానే వెనక ముందు ఉన్న ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. కొండల మాదిరిగా ఉన్న బండరాళ్లను ఒక్కో లారీపై రెండు మూడు వేసి తరలిస్తున్నారు. బల్లికురవ మండల పరిధిలో ఉన్న వీర్లకొండ వద్ద గల క్వారీల నుంచి మేదరమేట్ల గుళ్లాపల్లి, ఒంగోలు తదితర ప్రాంతాలకు ముడి రాయి రవాణా పెద్ద ఎత్తున జరుగుతోంది. బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, పెద్ద రాళ్ల లారీలు వెళుతుంటే ఏ సమయంలో ఏం ప్రమాదం జరుగుతుందోనని భయమేస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. లారీలపైకి సుమారు వంద టన్నుల బరువు ఉన్న రాళ్లను తీసుకు వెళుతున్నారని అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని ఈ బ్రిడ్జి కూలి పోతే అద్దంకి బల్లికురవ రోడ్డు రాకపోకలు పూర్తిగా స్తంభించి పోతాయని వారు తెలిపారు. ఏబీసీలో నీటి సరఫరాకు కూడా అంతరాయం కలిగే ప్రమాదం పొంచి ఉందని రైతులు అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పరిమితికి మించి రవాణా చేస్తున్న వాహనాలను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



తూటుకాడతో నిండి ఉన్న కుందేరు

తూటుకాడతో నిండిన కుందేరు

- సక్రమంగా సాగని పారుదల
- భూగర్భ జలాలు రంగుమారుతున్నాయని ప్రజల ఆందోళన

కొత్తపేట(చీరాల), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : చీరాల, కొత్తపేట మధ్య ఉన్న కుందేరు తూటుకాడతో నిండిపోయింది. దీంతో పారుదల సక్రమంగా సాగడం లేదు. ఈ క్రమంలో తమకు భూగర్భ జలాలు రంగుమారుతున్నాయని, నీరు కలుషితమవుతున్నాయని కుందేరు ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. కొంత మేర కలుషిత నీటితో చర్మ వ్యాధులకు కూడా కొందరికి వస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

8న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశం

మార్టూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారం కోసం ఈ నెల8వ తేదీ ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు సంఘం జిల్లా కన్వీనర్ షేక్ తాజ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రకాశం, బాపట్ల జిల్లాకు చెందినవారు హాజరు కావాలని కోరారు.

పంగులూరులో కోతుల బెడద

పంగులూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పంగులూరులో కోతుల బెడదతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గుంపులుగా తిరుగుతూ బీభత్సం సృష్టిస్తున్న కోతులు సోమ, మంగళవారాలలో గ్రామంలో పది మందికి పైగా గాయపరిచాయి. వీధుల్లో సంచరిస్తూ, ఇళ్లలోకి చొరబడుతున్న కోతులను తోలేందుకు ప్రయత్నించిన పలువురు మహిళలను గాయపరిచాయి. కోతుల గుంపులను బయటకు పంపి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు అధికారులను వేడుకుంటున్నారు.

బడ్డీకొట్టు నిర్వాహకుడిపై ముగ్గురు దాడి

ఈపూరుపాలెం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : బడ్డీ కొట్టు నిర్వాహకుడిపై ముగ్గురు దాడిచేసి గాయపరిచారు. ఈఘటన సోమవారం రాత్రి ఈపూరుపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలేరమ్మ గుడి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోరంట్ల చంద్రాయుడు బడ్డీ కొట్టు నడుపుకుంటున్నాడు. ఈక్రమంలో రాత్రి సమయంలో కొనుగోలు చేసేందుకు వచ్చిన ముగ్గురు యువకులు అతనితో గొడవపడి దాడిచేసి గాయ పరిచారు. బాధితుడు చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందాడు. ఈమేరకు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించారు.

రెండు ఆటోలు ఢీకొని పలువురికి గాయాలు

కుక్కను తప్పించబోయి ప్రమాదం

ఈపూరుపాలెం(చీరాలటౌన్), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కుక్కను తప్పించబోయిన ఆటో డ్రైవర్ మరో ఆటోను ఢీకొట్టాడు. దీంతో రెండు ఆటోలలో ఉన్న పలువురు గాయపడ్డారు. అందిన వివరాల మేరకు.. మంగళవారం మధ్యాహ్నం ఈపూరుపాలెం మీసేవా కేంద్రం ఎదురుగా ఆటో డ్రైవర్ కుక్కను తప్పించబోయి ఎదురుగా వస్తున్న మరో ఆటోను ఢీకొన్నాడు. దీంతో రెండు ఆటోలలో ఉన్న నరసాయపాలెంకు చెందిన వృద్ధురాలు, ఈపూరుపాలెంకు చెందిన నసీమూన్, భాగ్యలక్ష్మి, మరో వృద్ధురాలికి గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న ఈపూరుపాలెం రైటర్ కొమ్మనబోయిన శ్రీనివాసరావు, మహిళా పోలీస్ క్షతగాత్రులను 108లో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈమేరకు కేసు నమోదైంది.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



సిబ్బందితో చర్చిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీంద్ర

అద్దంకి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్‌లో లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు చేయించాలని ప్రభుత్వ లక్ష్యం పెట్టుకున్న నేపథ్యంలో అద్దంకి పట్టణంలో 75 ఇళ్ల గృహ ప్రవేశాలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. మంగళవారం సిబ్బందితో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. అనంతరం కమిషనర్, ఏఈ కిరణ్ నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు.

అద్దంకిటౌన్ : ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో సింగయ్య సూచించారు. మంగళవారం మండలంలోని కలవకూరు సచివాయం పరిధిలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను హౌసింగ్ ఏఈ కిరణ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సక్రమంగా పనిచేయని ఫిల్టర్ బెడ్‌లు

- పాత ఇసుకను మార్చి కొత్తది నింపాలి
- అపరిశుభ్రమైన నీటి సరఫరాపై ప్రజల ఆందోళన

మార్టూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మార్టూరు రక్షిత మంచి నీటి పథకంలో రెండు ఫిల్టర్ బెడ్స్‌లో ఇసుకను తక్షణమే మార్చాల్సిన అవసరం ఉంది. గ్రామానికి చెరువు నుంచి విడుదల చేసే తాగునీరు ఫిల్టర్‌బెడ్‌లో సక్రమంగా ఫిల్టర్ కాకపోవడంతో అపరిశుభ్రంగా సరఫరా అవుతున్నాయి. దీంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ పాలనలో రూ.5 లక్షలకు పైగా వ్యయంతో ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక మార్చి శుభ్రం చేసినప్పటికీ నాసిరకమైన ఇసుకను వినియోగించడంతో అది నిరుపయోగమైంది. ప్రస్తుతం ఆ ఇసుకను తొలగించి నాణ్యమైన ఇసుకను వేసి మంచి నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం వానలు కురుస్తుండడంతో ఇసుకను పూర్తిస్థాయిలో మార్చడానికి అవకాశం లేదని పంచాయతీ సిబ్బంది చెప్తున్నారు. 25వేల జనాభా కలిగిన మర్టూరు గ్రామ పంచాయతీలో తాగునీటి సరఫరాలో గ్రామ పంచాయతీ పకడ్బందీగా చర్యలు తీసుకోవలసిన అవసరమున్న నేపథ్యంలో ఫిల్టర్ బెడ్స్‌ను శుభ్రంచేసి మంచినీటిని సరఫరా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఫిల్టర్ బెడ్లకు వినియోగించే ఇసుక నాణ్యమైనదిగా ఉండడంతోపాటు పాత ఇసుకను పంచాయతీ సక్రమంగా విని యోగించాలని ప్రజలు కోరుతున్నారు.



ఫిల్టర్ బెడ్‌ను శుభ్రం చేస్తున్న కార్మికులు (ఫైల్)



బస్సు మరమ్మతుకు గురికావడంతో రోడ్డుపై నిరీక్షిస్తున్న ప్రయాణికులు

కాలం చెల్లిన ఆర్టీసీ బస్సు

- నడిరోడ్డుపై ఆగిన వాహనం
- ప్రయాణికులకు ఇక్కట్లు

పర్చూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులతో ప్రయాణికులతోపాటు డ్రైవర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. గమ్యస్థానాలకు వెళ్లే క్రమంలో బస్సు ఎక్కడ ఆగిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాల పరిధిలో తరచూ ఎక్కడో ఒకచోట బస్సులు మరమ్మతులకు గురై మార్గమధ్యంలో నిలిచిపోతున్నాయి. ఊళ్లకు చేరుకోలేక ప్రయాణికులు నానా పాట్లు పడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మంగళవారం పర్చూరు - చీరాల రోడ్డులోని జీవీఎం కళాశాల సమీపంలో మరమ్మతులకు గురై బస్సు రోడ్డుపైనే ఆగిపోయింది. మరో వాహనం కోసం ప్రయాణికులు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. కాలంచెల్లిన బస్సుల స్థానంలో కొత్త వాహనాలను సమకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.

భూసార పరీక్షల ఆధారంగా సాగు చేయాలి

సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మృధుల

పంగులూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : భూసార పరీక్షల ఆధారంగానే పంట సాగు చేపట్టాలని బాపట్ల ఉప్పునీటి పరిశోధనా సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మృధుల అన్నారు. మండలంలోని జనకవరం, కొండమూరు గ్రామాలలో మంగళవారం జరిగిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం ఉష మాట్లాడుతూ శనగ సాగులో విత్తన శుద్ధి ప్రాధాన్యత, తెగుళ్ల, పురుగుల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. మార్టూరు ఏడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడాలన్నారు. ఏవో సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొండమూరు సర్పంచ్ బండి శివకుమారి, కాటా అంజయ్య, జనకవరం గ్రామ టీడీపీ అధ్యక్షుడు బాచిన హరిబాబు, గుర్రం వెంకటరావు, వ్యవసాయ సహాయకులు దినేష్, నవనీతం, రైతులు పాల్గొన్నారు.

కొత్తపేట : రైతులు ప్రతి ఒక్కరు తాము సాగు చేసిన పంటలకు బీమా చేయించుకోవాలని ఏవో కాశీవిశ్వనాథ్, వ్యవసాయశాఖ అధికారులు చెప్పారు. మంగళవారం రైతులతో సమీక్ష నిర్వహించారు. పంట బీమా ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో వీఏఏలు పాల్గొన్నారు.

పర్చూరు : ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.మోహనరావు అన్నారు. మంగళవారం మండలంలోని దేవరపల్లి, ఇనగల్లు గ్రామాల్లో నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్, : ఈ-పంట నమోదు ద్వారా ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మంగళవారం వెంకటాపురం, విప్పర్లవారిపాలెం పొలాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ గ్రామాల సర్పంచ్‌లు పాకనాటి అంజిరెడ్డి, బోనిగల శాంతమ్మ, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న వీఏఏ సీత పాల్గొన్నారు.

చీరాలటౌన్ : రైతులు రబీలో సాగు చేసే పంటను ఆర్ఎస్‌కెలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుమతి పేర్కొన్నారు. మంగళవారం చీరాల మండల పరిధిలోని బోయినవారి పాలెం, తోటవారి పాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. బీమాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఏఏలు ఎస్‌కె ఆసిఫా, సిహెచ్ ప్రసన్నకుమారి, మరియు జడ్‌బీఎన్‌ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వర్షాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

బల్లికురవ : గ్రామాలలో రెండు రోజుల నుంచి చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయని, బోరు బావుల కింద వరి సాగు చేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కుమారి పేర్కొన్నారు. మండలంలోని గొర్రెపాడు, కూకట్లపల్లి గ్రామాలలో వర్షాల వలన పడిపోయిన వరి పంటను ఏవో మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా కుమారి మాట్లాడుతూ రైతులు వర్షాలు తగ్గే వరకు వరి పంట కోత కోయవద్దని తెలిపారు. రైతులు పంటలకు ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. అంబడిపూడి, బల్లికురవ గ్రామాలలో ఉన్న కామన్ సర్వీసు సెంటర్లలలో వరి పంటకు ఎకరాకు రూ.126, మొక్కజొన్నకు రూ.105 చొప్పున ఈనెల 15వ తేదీలోపు రైతులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో వంశీ, వీఏఏలు వెంకటేశ్వర్లు, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

వర్షం.. పంటలకు అనుకూలం

సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు



పంగులూరు ప్రధాన కూడలిలో నిలిచిన వాన నీరు

పంగులూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ కారణంగా మండలంలో మంగళవారం రెండు గంటల పాటు వర్షం కురిసింది. పంగులూరు పరిసర గ్రామాలలో రోడ్లు జలమయమయ్యాయి. ఈ వర్షం సాగులో ఉన్నవి, సాగుకు సిద్ధంగా ఉన్న పంటలకు ఉపకరిస్తుందని వ్యవసాయాధికారి డీ సుబ్బారెడ్డి అన్నారు. ఉదయం ఏడున్నర గంటల నుంచి 10 గంటల వరకు రెండు సెంటీ మీటర్లకు పైగా వర్షం కురిసింది. మండలంలో 800 హెక్టార్లలో మొక్కజొన్న, 1100 ఎకరాలలో వరి, 2,200 ఎకరాలలో పొగాకు, 900 ఎకరాలలో శనగ, 350 ఎకరాలలో మిరప సాగులో ఉండగా, మరో 2వేల ఎకరాలలో మొక్కజొన్న, రెండు వేల ఎకరాలలో పొగాకు, వెయ్యి ఎకరాలలో శనగ సాగు చేపట్టే అవకాశం ఉందని ఏవో తెలిపారు.

ఇంకొల్లు : మండల కేంద్రం ఇంకొల్లులో మంగళవారం భారీ వర్షం కురిసింది. రోడ్లు జలమయమయ్యాయి. సుమారు గంట పాటు కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు నీటితో నిండాయి. గంగవరం, ఇంకొల్లు, పూసపాడు, హనుమోజిపాలెం గ్రామాలలో భారీగా పడింది.

నీరు నిలువ కుండా చూసుకోండి

మేదరమెట్ల : అల్పపీడనంతో కురుస్తున్న వర్షపు నీటిని పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని ఏవో శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం రావినూతల, కుర్రవానిపాలెం గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగ, పొగాకు తోటల్లో నీరు నిలిస్తే దెబ్బ తింటుందన్నారు. కార్యక్రమంలో పశు సంవర్థక శాఖకు చెందిన పీ. వెంకటేశ్వర్లు, మా ర్కెట్ కమిటీ రత్నం, వీఏఏలు రాకేష్, మౌనిక, వీహెచ్ఏ రాణి పాల్గొన్నారు.



డాక్టర్ బాలరాజేశ్వరికి వినతిపత్రం అందిస్తున్న ఆశాలు

ఏఎన్ఎంపై చర్యలకు ఆశాల డిమాండ్

పంగులూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో వేధింపులకు గురిచేస్తూ తన ఇంటిలో పనిచేయాలని ఆశాను ఒత్తిడి చేస్తున్న ఏఎన్ఎంపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. మండలంలోని కొండమంజులూరు సచివాలయంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న జయమ్మ అదే గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కొలకలూరి బేబీ పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడుతూ దాడికి పాల్పడుతున్నారని పిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతూ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాలరాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఆమెతోపాటు పలువురు ఆశాకార్యకర్తలు ఉన్నారు.

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

అద్దంకి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో భూసమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5వ తేదీ నుంచి రెవన్యూ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీచరణ్ తెలిపారు. 5వ తేదీన కలవకూరు, 6న మణికేశ్వరం, 10న వెంపరాల, 11న మైలవరం, 12న చ క్రాయపాలెం, 13న గోపాలపురం, 17న ధేనువకొండ, 19న మోదేపల్లి, 21న కుంకుపాడు, 24న తిమ్మాయపాలెం, 26న కొటికలపూడి, 28న బొమ్మనంపాడు, 31న చినకొత్తపల్లి, జనవరి 2, 3 తేదీలలో అద్దంకి పట్టణంలోని గాజులపాలెం సచివాలయం, 4న ధర్మవరం, 7న ఉప్పలపాడు, 8వ తేదీన గోపాలపురం (నరసింహపురం రెవెన్యూ)లో రెవెన్యూ గ్రామ సభలు జరుగుతాయని తహసీల్దార్ శ్రీచరణ్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చినగంజాం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు మంగళవారం తెలిపారు. 5వ తేదీన చినగంజాం, 11న పెదగంజాం గ్రామసచివాలయం-1, 14న సచివాలయం-2, 17న మోటుపల్లి, 20న సంతరావూరు, 27న చింతగుంపల్లి, జనవరి 3వ తేదిన గొనసపూడి, 8న కడవకుదురులో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సచివాలయాల వద్ద ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యలపై ఆర్జీలు అందజేయాలని తహసీల్దార్ కోరారు.

దివ్యాంగులకు గౌరవం ఇవ్వాలి



పంగులూరులో బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

అద్దంకిటౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందించి వారి అభివృద్ధికి సాయ పడాలని ఎంఈవో బూదాటి సుధాకరరావు అన్నారు. మంగళవారం భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం వేదవతి, ఐఈఆర్‌టీలు శ్రీనివాస్, యోనా, పీఆర్పీ రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ, మండల న్యాయ అధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు.

బల్లికురవ : దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం ఇవ్వాలని కొనిదెన ఉన్నత పాఠశాల హెచ్ఎం కేబీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా ప్రభుత్వం ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అందిస్తున్న పథకాల గురించి అధికారులు వివరించారు. అనంతరం దివ్యాంగులు, వారి తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ సరళకుమారి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం రవీంద్రబాబు, గ్రామ పెద్దలు గాలం ప్రబాకరరావు, భవిత కేంద్రం ఐఈఆర్‌టీలు నాగబాబు, వెంకటేశ్వర్లు, నాజీని పాల్గొన్నారు.

పంగులూరు : దివ్యాంగుల అభ్యున్నతి కోసమే భవిత కేంద్రాలు కృషి చేస్తున్నాయని ఎంఈవో జి.వీరాంజనేయులు కోరారు. పంగులూరులోని భవిత కేంద్రంలో మంగళవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ 18ఏళ్ల లోపు విభిన్న ప్రతిభావంతుల పిల్లలందరికీ అందిస్తున్న ఫిజియోథెరపీ, అలవెన్సులు, ఉపకరణాలను వినియోగించుకోవాలని కోరారు. ఉన్నత విద్య చదివే వారికి ఎస్‌బీఐ ద్వారా విద్యా రుణం అందిస్తామని బ్యాంక్ మేనేజర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం పోటీలను నిర్వహించి దివ్యాంగులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్ భాస్కరమూర్తి, ఐఈడీ ఆర్పీలు యోహాన్, అరుణ, హెచ్ఎం లలితకుమారి, దుర్గా ప్రసాద్, జోసఫ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విజేతలకు చెన్నుపాటి వసుంధరాదేవి బహుమతులను సమకూర్చారు.

మార్టూరు :ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం స్థానికంగా ఆర్‌జేఎస్‌టీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో వస్రాంనాయక్ పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పలుపోటీలలో విజేతలకు ఎంఈవో బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, నాగకుమారి, ఆయేషా ఫర్వీన్ పాల్గొన్నారు.

యద్దనపూడి : విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ప్రధానోపాధ్యాయులు యం దేవేంద్రరావు అన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం యద్దనపూడిలోని భవిత కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు దేవేంద్రరావు అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ పోటీలలో చక్కని ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివపార్వతి, తేళ్ల సుబ్బారావు, రజని, రిసోర్స్ పర్సన్లు చిన్న కోటేశ్వరరావు, సురేఖ పాల్గొన్నారు.

చినగంజాం : విభిన్న ప్రతిభావంతులపై వివక్ష చూపకుండా, విద్యతోపాటు అన్నింటిలోనూ అవకాశాలను కల్పించాలని ఎంఈవో-2 కోటేశ్వరరావు అన్నారు. మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఐఈఆర్‌టీ టీ.బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి, విజేతలైన దివ్యాంగులకు ఎంఈవో, చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం. డి.రత్నకుమారి బహుమతులను అందజేశారు. భారత్ నిర్మాణ్ వలంటీర్ గోవిందస్వామి, టి.ముసలయ్యలు విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్.ఎం రసూల్ ఉన్నిసాబేగం, ఉపాధ్యాయులు నరసింహారావు, నాగార్జునరెడ్డి, ఐఈడీఎస్ఎస్ ఉపాధ్యాయుడు కోటిరెడ్డి, ఐఈఆర్‌టీ డి.నాగార్జున, సీఆర్పీలు సురేంద్రకుమార్, ఆశీష్‌కుమార్, ఆయా రాజేశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : భవిత కేంద్రంలో విభిన్నప్రతిభావంతులకు అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఎంఈవో శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు రవిబాబు, అనిత,ఫిజియోథెరపిస్ట్ పూజిత పాల్గొన్నారు.

చీరాలటౌన్ : మంగళవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఈపూరుపాలెంలో గల భవిత కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు, వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డా. రవికుమార్ విద్యార్థులకు పలు సూక్తులు బోధించి ఉత్సాహ పరిచారు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు మరోసారి వాయిదా

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి) : సాగునీటి సంఘాల ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. ప్రస్తుతం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అంతా నష్ట నివారణ పనుల్లో నిమగ్నమై ఉంది. దీంతో తాత్కాలికంగా ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 5వ తేదీన ఎన్ని కల ప్రక్రియ పునఃప్రారంభం కావాల్సి ఉంది. 14వ తేదీన ప్రాజెక్ట్ కమిటీల ఎన్నికతో ఈ ప్రక్రియ ముగియాలి. అయితే తాజాగా వాయిదా వేసిన ప్రభుత్వం తదుపరి ఎప్పుడు ప్రారంభించాలన్నది త్వరలోనే ప్రకటించనుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

అవధుల్లేని విషాదం

అవును.. మూడు కుటుంబాల్లో నెలకొన్న తీవ్ర విషాద ఘటనలు ఇవి. సంగం మండలంలో పిడుగుపాటుకు గురై ఓ రైతు మృత్యువాతపడగా, ఈయన భార్య ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రిపాలైంది. ఒక నెల్లూరు శివార్లలో జరిగిన ప్రమాదంలో భర్త కళ్లెదుటే ఓ ఇల్లాలు ప్రాణాలొదిలింది. ఇక క్షణికావేశంలో భార్యనే నరికి చంపిన ఓ కసాయి భర్త ఉదంతం ఉదయగిరిలో చోటుచేసుకుంది.. మంగళవారం జరిగిన ఈ దారుణాలు ఆయా కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చాయి.

‘పిడుగు’ మింగేసింది!

పెళ్లీడుకు వచ్చిన ఇద్దరు కొడుకులు.. అన్నింటా వెన్నంటి నడిచే భార్య... ఎంతో సంతోషంగా సాగిపోతున్న ఆ రైతు కుటుంబంపై ‘పిడుగు’ పడింది!. భార్యతో కలిసి పొలం పనులు చేస్తున్న భర్తపై పిడుగు పడటంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపడిపోయాడు. పక్కనే ఉన్న భార్యకు తీవ్రగాయాలు అయ్యాయి. ఉదయం సంతోషంగా పొలం పనులకు వెళ్లిన తండ్రి తిరిగిరాని లోకాలకు చేరడం, తల్లి అపస్మారకస్థితికి చేరుకోవడంతో ఆ కొడుకుల రోదన మిన్నంటింది. సంగం మండలం మర్రిపాడులో మంగళవారం ఉదయం జరిగిన ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదం నింపింది.


వెంకటేశ్వర్లు మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

సంగం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని మర్రిపాడు గ్రామానికి చెందిన సీహెచ్ వెంకటేశ్వర్లు (47), ఆదిలక్ష్మమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు అశోక్, శ్రీనాథ్ ఉన్నారు. ఉన్న నాలుగెకరాల పొలంలో వ్యవసాయం చేసుకుని పిల్లల్ని పెంచి పోషించారు. ఈ పద్యంలో నారు పీకేందుకు మంగళవారం ఉదయం భార్యాభర్తలిద్దరూ పొలానికి వెళ్లారు. వర్షం కురుస్తుండటంతో తలపై ప్లాస్టిక్ గూడ (కవర్) కప్పుకుని నారు పీకుతున్నారు. ఈ క్రమంలో ఉరుములు, మెరుపులతో పెద్ద శబ్దంతో వెంటేశ్వర్లు తలపై పిడుగు పడింది. దీంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలి కిందపోయాడు. పక్కనే ఉన్న ఆదిలక్ష్మమ్మకు తీవ్రగాయాలై అస్వస్థతకు గురయ్యింది. సమీపంలో ఉన్న రైతులు గుర్తించి పరుగున అక్కడకు చేరుకుని వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మమ్మలను గట్టు మీదకు చేర్చారు. ఆ తర్వాత ఇంటికి తీసుకొచ్చారు. సమాచారం అందుకుని వచ్చిన 108 సిబ్బంది వెంకటేశ్వర్లును పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. ఆదిలక్ష్మమ్మను వైద్యశాలకు తరలించారు. పోస్టుమర్టం నిమిత్తం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


అస్వస్థతకు గురైన ఆదిలక్ష్మమ్మ

కట్టుకున్నోడే కడతేర్చాడు!

ఉదయగిరి రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నిండు నూరేళ్ల తోడుగా ఉంటానన్న భర్తే ఆమెపాలిట యముడయ్యాడు. కత్తితో విచక్షణారహితంగా పొడిచి హతమార్చాడు. మంగళవారం రాత్రి ఉదయగిరిలోని ఎస్టీ కాలనీలో ఈ దారుణం చోటుచేసుకొంది. ఎస్టీ కాలనీకి చెందిన కట్టా మస్తాన్‌కు ఇందిర (20) అలియాస్ ఇందూతో మూడేళ్ల క్రితం వివాహ మైంది. వీరికి రానా అనే ఒక కుమారుడు ఉన్నాడు. దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో మూడు నెలలుగా వేర్వేరుగా ఉంటున్నారు. మంగళవారం అటవీ ప్రాంతంలో మేకలు మేపుకుంటు న్న ఇందిర వద్దకు వెళ్లి మస్తాన్ వెళ్లి గొడవకు దిగాడు. అక్కడే ఉన్న స్థానికులు సర్దిచెప్పడం తో వెళ్లిపోయాడు. తిరిగి సాయంత్రం ఇందిర ఇంట్లో ఉన్న కుమారుడ్ని మస్తాన్ తన తల్లి పోలమ్మ ఇంటికి తీసుకెళ్లాడు. ఎంతసేపటికి కుమారుడ్ని తీసుకురాకపోవడంతో ఇందిర, మరో మహిళ కలిసి మస్తాన్ వద్దకు వెళ్లారు. ఊయలలో ఉన్న కుమారుడ్ని తీసుకొనేందుకు ఇందిర ప్రయత్నిం చగా అప్పటికే తన వద్ద ఉన్న కత్తితో మస్తాన్ విచక్షణారహితం గా దాడి చేశాడు. తొలుత ఎడమ యదపై కత్తితో పొడవగా ఇందిర కేకలు వేస్తూ వెనక్కి తిరగడంతో మరోసారి వీపుపై రెండుమార్లు కత్తితో పొడిచాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఉదయగిరి సీఐ ఎస్.వెంకట్రావు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనా రెడ్డిలు వైద్యశాలకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మస్తాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.


కుమారుడు రాణాతో మస్తాన్, ఇందిర (ఫైల్)

భర్త కళ్లముందే ప్రాణాలొదిలిన భార్య

చిరుద్యోగులుగా పని చేస్తున్న ఆ భార్యాభర్తలు స్కూటీపై బయలుదేరి గమ్యస్థానాలకు చేరేందుకు 15 నిమిషాలు ప్రయాణించారు. వీరిపై మృత్యువుకు కన్ను కుట్టిందో ఏమోగానీ రోడ్డుపై గుంత రూపంలో ఇల్లాలిని పొట్టనపెట్టుకుంది. కళ్లముందే భార్య మృతి చెందడంతో ఆ యువకుడి రోదన మిన్నంటింది. నెల్లూరురూరల్ మండలం అల్లీపురం డంపింగ్ యార్డు వద్ద మంగళవారం ఈ విషాదం చోటుచేసుకుంది.

ఘటనా స్థలిలో సుప్రజ మృతదేహం



నెల్లూరురూరల్ (ఆంధ్రజ్యోతి) : 2వ డివిజన్ పెద్దచెరుకూరులో ఓ అద్దె ఇంట్లో ఉంటున్న మదమంచి సుప్రజ (31) బాలాజీనగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా చేస్తోంది. ఈమె భర్త పెంచలప్రసాద్ కొత్తూరు వద్దనున్న యూనియన్ బ్యాంకులో ఆఫీసు సబార్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. దంపతులిద్దరూ ఉద్యోగాలకు వెళ్లేందుకు ఉదయం ఇంటి వద్ద స్కూటీపై బయలుదేరారు. 15 నిమిషాలపాటు ముచ్చట్లాడుతూ అల్లీపురం వద్దనున్న డంపింగ్ యార్డు వద్దకు చేరుకున్నారు. ముందు వెళ్తున్న వరిపొట్టు ట్రాక్టర్‌ను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో వీరి స్కూటీ గుంతలో పడింది. దీంతో వెనుక కూర్చొని ఉన్న సుప్రజ అదుపుకోల్పోయి పక్కకు పడటంతో ట్రాక్టర్ వెనుక టైర్లు ఆమె పైకి ఎక్కాయి. దీంతో సుప్రజ అక్కడికక్కడే మృతి చెందింది. అయినా ప్రాణాలు ఉంటాయన్న గంపెడాశతో పెంచలప్రసాద్ ఆటోలో ఎక్కించుకుని సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి హుటాహుటిని వెళ్లాడు. అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వీరికి ఒక పాప, బాబు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు సీఐ వేణు తెలిపారు.

‘సోమశిల’కు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

అనంతసాగరం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : సోమశిల జలాశయానికి ఎగువ నుంచి మంగళవారం 10,664 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. డ్యాం సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా 70.343 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కండలేరుకు 2,000, ఉత్తర కాలువకు 600, దక్షిణ కాలువకు 150, డెల్టాకు 1,800 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

● ‘గండిపాళెం’లో 14 అడుగులు


గండిపాళెం జలాశయంలో వరద నీరు

ఉదయగిరి రూరల్, (ఆంధ్రజ్యోతి) : గండిపాళెం జలాశయంలో 14 అడుగులకు నీటి మట్టం చేరినట్లు జలవనరుల శాఖ డీఈ చంద్రమౌళి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం వస్తోందని తెలిపారు.

● లింగసముద్రం (ఆంధ్రజ్యోతి) : రాళ్లపాడు ప్రాజెక్టులో నీటిమట్టం 17.8 అడుగులకు చేరింది. ప్రాజెక్టులోకి 230 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయగిరి ప్రాంతంలో రెండు రోజుల నుంచి కురిసిన వర్షపు నీరు బుధవారానికి ప్రాజెక్టులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ఉద్యాన పంటలకు రాయితీలు

● 50 శాతం సబ్సిడీతో షేడ్ నెట్, పాలిహౌస్‌ల నిర్మాణం

నెల్లూరు (వ్యవసాయం), డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రక్షిత వ్యవసాయ పథకం కింద షేడ్ నెట్, పాలిహౌస్‌ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ప్రోత్సాహకాలు అందిస్తోందని ఉద్యాన శాఖ అధికారి సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వ్యక్తిగతంగా షేడ్ నెట్ హౌస్ నిర్మాణానికి ఎకరాకు రూ.28.4 లక్షలు, పాలిహౌస్ నిర్మాణానికి రూ.37.4 లక్షలు ఖర్చవుతుండగా 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాలిహౌస్, షేడ్ నెట్‌లలో చామంతి సాగుకు ఎకరాకు రూ.8.52 లక్షలు, కీర దోస, క్యాప్సికం తదితర కాయగూరల సాగుకు ఎకరాకు రూ.2.8 లక్షలు రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 799 5086780 నెంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్‌ఎంఈ) సర్వే కోసం రాష్ట్ర పరిశ్రమలశాఖ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం సర్వే అండ్ సపోర్ట్ అనే యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. ఎంఎస్‌ఎంఈల సమస్త సమాచారాన్ని ఒకే పోర్టల్‌లో నిక్షిప్తం చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈ సర్వే ప్రారంభించింది. అన్నీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులను ఈ సర్వేలో భాగస్వాములను చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంఎస్‌ఎంఈల గుర్తింపు సర్వే నవంబరు 29న ప్రారంభమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 వరకు ఇది కొనసాగనుంది.

దుకాణాలూ ఎంఎస్‌ఎంఈలే!



దుకాణాల వద్ద సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

సర్వేకు ప్రభుత్వం శ్రీకారం
- సర్వే అండ్ సపోర్టు యాప్‌తో అమలు

జిల్లాలో 18,167 ఎంఎస్‌ఎంఈలు
- ‘ర్యాంప్’తో భారీగా పెరగనున్న సంఖ్య

వివిధ శాఖల నుంచి సమాచారం
- 1,05,171 విద్యుత్ కనెక్షన్ల గుర్తింపు

కార్మిక శాఖ, జీఎస్టీ వివరాలతోనూ పరిశీలన
- ఒకే పోర్టల్‌లోకి సమస్త సమాచారం

వ్యాపారులకు ప్రభుత్వ చేయూత

నెల్లూరు (వెంకటేశ్వరపురం), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఇప్పటి వరకు ఎంఎస్‌ఎంఈల పరిధి తయారీ, సేవల రంగాలకే పరిమిత మైంది. అయితే కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రపంచ బ్యాంకు సహకారంతో తీసుకొచ్చిన ర్యాంప్ (రైజింగ్ అండ్ యాక్సల రేటింగ్ ఆఫ్ ఎంఎస్‌ఎంఈ పెర్ఫార్మెన్స్) పథకంతో చిన్నచిన్న వ్యాపార సంస్థలు, దుకాణాలు కూడా ఎంఎస్‌ఎంఈల కిందకు రానున్నాయి. చిన్న బంకు నుంచి ఉత్పత్తి రంగం లోని పరిశ్రమల వరకూ అన్నీ ఎంఎస్‌ఎంఈ పరిధిలోకి వస్తాయి. కాగా, జిల్లాల పునర్వి భజనకు ముందు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో దాదాపు 36వేల ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయి. విభజనతో గూడూరు, నాయుడుపేట, సూళ్లూరు పేట తదితర ప్రాంతాలు తిరుపతి జిల్లాకు వెళ్లిపోయాయి. దీంతో ప్రస్తుత జిల్లాలో ఎంఎస్‌ఎంఈలు 18,167 మాత్రమే ఉన్నాయి. అయితే ర్యాంప్ పథ కం అమలుతో జిల్లాలో ఎంఎస్‌ఎంఈల సంఖ్య గణనీయంగా పెరగనుంది.



పలు విధాలుగా సర్వే

ఎంఎస్‌ఎంఈల సర్వేలో సిబ్బంది పలు అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. వాటిలో ముఖ్యంగా విద్యుత్ కనెక్షన్ మీటర్ గ్రేడ్‌ను కూడా పరిశీలిస్తున్నారు. దాని ప్రకారం జిల్లాలో 1,05,171 వ్యాపార దుకాణాలు ఉన్నట్లు గుర్తించారు. ఇదేవిధంగా కార్మికశాఖ, జీఎస్టీ విభాగం తదితర శాఖల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగానూ సర్వే చేస్తున్నారు.

రిజిస్ట్రేషన్‌తో ప్రయోజనం

ఎంఎస్‌ఎంఈల సర్వే ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా సహాయ సహకాలు అందించనున్నది. ప్రధానంగా తక్కువ వడ్డీకి బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం, విద్యుత్ బిల్లులో రాయితీ, మార్కెట్‌లో పెండింగ్ బిల్లులను 45 రోజుల్లో ఇప్పించడం, ప్రభుత్వం నిర్వహించే టెండర్లలో ప్రాధాన్యం ఇవ్వడం, మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా సరుకు ఉత్పత్తి చేసేలా అవగాహన కల్పించడం వంటి చేస్తుంది. అలాగే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ ఎగ్జిబిషన్లలో పాల్గొనేందుకు అనుమతులు మంజూరు చేస్తుంది. వీటి వల్ల వ్యాపారాన్ని విస్తరించుకునే అవకాశం కలుగుతుంది.

సర్వేతో అనేక లాభాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్‌ఎంఈల అభ్యున్నతికి అనేక కార్యక్రమా లు చేపడుతున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ పథకం ద్వారా వ్యాపార దుకాణాలను సైతం ఎంఎస్‌ఎంఈల కిందకు తీసుకురావాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈ సర్వే చేపట్టింది. తద్వారా విద్యుత్ రాయితీలు, తక్కువ వడ్డీతో రుణాలు అందించడ వంటి అనేక ప్రయోజనాలు కల్పించనుంది. ప్రతీ ఒక్కరూ సర్వే సభ్యులకు సహకరించి పూర్తి వివరాలు అందించాలి.

- మారుతీ ప్రసాద్, పరిశ్రమల శాఖ జీఎం


కందుకూరు ప్రాంతంలో నీటమునిగిన వరినారును చూపుతున్న రైతు

‘ఫెంగల్’ నష్టం అపారం

- ఎడతెరిపిలేని వర్షంతో అన్నదాత కుదేలు
- 2,442 హెక్టార్లలో దెబ్బతిన్న సాగు
- కొనసాగుతున్న నష్ట అంచనాలు

నెల్లూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఫెంగల్ తుఫాన్ జిల్లాకు తీరని నష్టాన్ని మిగిల్చింది. నాలుగు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు రూ.కోట్లలో నష్టం వాటిల్లింది. ప్రధానంగా సాగుకు సిద్ధమైన రైతాంగంపై తుఫాన్ ప్రభావం తీవ్రంగా పడింది. ప్రస్తుతం చాలా చోట్ల వరి విత్తనాలు పోసుకుంటుంగా, ఇంకొన్నిచోట్ల నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. భారీ వర్షాలకు విత్తనాలు, నాట్లు నీట మునిగాయి. జిల్లాలో 2442 హెక్టార్లలో (సుమారు 6100 ఎకరాలు) సాగు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. అందులో 264 హెక్టార్లలో అప్పుడే పోసుకున్న విత్తనాలు దెబ్బతినగా, మరో 1,491 హెక్టార్లలో నాట్లు వేసుకున్నాక దెబ్బతిన్నది. అలానే వేరుశనగ 50 హెక్టార్లలో, మినుము 57 హెక్టార్లలో, కంది 10 హెక్టార్లలో, శనగ 570 హెక్టార్లలో నీట మునిగింది. ఇప్పటివరకూ వేసిన అంచనా ప్రకారం 21 మండలాల్లోని 151 గ్రామాల్లో పంట నష్టం జరగ్గా, 2,420 మంది రైతులు నష్టపోయారు. వర్షాలు ఇంకా కొనసాగుతుండటంతో పూర్తి నష్టాన్ని అంచనా వేసేందుకు మరికొంత సమయం పడుతుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా తుఫాన్ ప్రభావంతో పలు చోట్ల రోడ్లు కూడా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు చాలా వరకూ సర్ఫేస్ ధ్వంసమైంది. ఈ రోడ్లకు ప్యాచ్‌లు వేయాల్సి ఉంది. వర్షాలు కురుస్తుండటంతో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రోడ్లకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడం సాధ్యపడడం లేదు.

● ‘ఇరిగేషన్’కు అపార నష్టం

అదే సమయంలో ఇరిగేషన్ శాఖకు కూడా భారీగా నష్టం జరిగింది. ఒక్క వెంకటగిరి డివిజన్‌లోని కలువాయి, రాపూరు, సైదాపురం మండలాల్లో సుమారు రూ.4 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ఇరిగేషన్ అధికారులు అంచనా వేశారు. మిగిలిన డివిజన్లకు సంబంధించి నష్ట అంచనా ప్రక్రియ జరుగుతోంది. కాగా ఫెంగల్ తుఫాన్ తీరం దాటి రెండు రోజులు గడిచినా ఇంకా జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టడం లేదు. మంగళవారం కూడా ఉదయం ఎండ వచ్చినట్టు వచ్చి మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. సాయంత్రం వరకూ విడతల వారీగా భారీ వర్షం కురిసింది.

● 22.6 మి.మీ వర్షం

మంగళవారం జిల్లాలో సరాసరి 22.6 మి.మీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సీతారామపురంలో 69.2 మి.మీ, ఉదయగిరిలో 55.4 మి.మీ, సంగంలో 42.4 మి.మీ, వరికుంటపాడులో 41.8 మి.మీ, దుత్తలూరులో 40 మి.మీ, అనంతసాగరంలో 44.8 మి.మీ చొప్పున వర్షం కురిసింది. బుధవారం కూడా కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. కాగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు సోమశిల, కండలేరు, గండిపాళెం, రాళ్లపాడు తదితర జలాశయాలకు వరద కొనసాగుతోంది.

ఏసీబీ వలలో ముత్తుకూరు తహసీల్దారు

- అడంగల్ 1బి సవరణకు లంచం డిమాండ్
- రూ.25వేలు తీసుకుంటూ దొరికిపోయారు

ముత్తుకూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఓ రైతు వద్ద లంచం తీసుకుంటూ ముత్తుకూరు తహసీల్దారు లక్కిరెడ్డి బాలకృష్ణారెడ్డి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ఏసీబీ డీఎస్పీ శిరీష కథనం మేరకు... మండలంలోని పంటపాలెం గ్రామానికి చెందిన మహిళా రైతు వడ్లమూడి కాంతమ్మ తన భూమి రికార్డుల సవరణ కోసం విపతపత్రం ఇవ్వగా తహసీల్దారు రూ.50 వేల లంచం డిమాండ్ చేశారు. చివరకు అడంగల్ 1బీలో ఖాతా నెంబరు మార్చి సవరించి మంజూరు చేసేందుకు రూ.40 వేలు ఇవ్వాలని పట్టుబట్టారు. ఈ విషయమై ఆమె కుమారుడు వడ్లమూడి రమణయ్య నాయుడు పలుమార్లు తహసీల్దారును కలిసి ప్రాధేయ పడినా నగదు ఇవ్వనిదే పని కాదని తేల్చి చెప్పారు. దీంతో రమణయ్య ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ శిరీష ఆధ్వర్యంలో అధికారులు వల పన్ని రంగం సిద్ధం చేశారు. మంగళవారం మధ్యాహ్నం తహసీల్దారు బాలకృష్ణారెడ్డి తన కార్యాలయంలో ఉండగా రమణయ్య ఆయన వద్దకు వెళ్లారు. తహసీ ల్దారుకు రూ.25వేల నగదు ఇస్తుండగా ఏసీబీ బృందం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. వెంటనే ఆయనకు రసాయన పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేసుకున్నారు. నగదును స్వాధీనం చేసుకొని బాలకృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. కార్యాల యంలో సిబ్బంది వద్ద, వెలుపల వాహనాల్లోనూ ఏసీబీ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు.

● లంచం అడిగితే ఫోన్ చేయండి

ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ కాల్ సెంటర్ నెంబర్ 9440440057, తన నెంబరు 9440446184కు ఫోన్ చేయాలని ఏసీబీ డీఎస్పీ శిరీష కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని పేర్కొన్నారు.

● గతంలోనూ..

ఏసీబీ అధికారులకు తహసీల్దారు పట్టుబడటం ముత్తుకూరులో సంచలనం రేపింది. పంటపాలెంకు చెందిన వడ్లమూడి రమణయ్య గతంలో 2011లో అప్పటి ముత్తుకూరు పశువైద్యాధికారి ఇందిరారెడ్డి రుణమంజూరు విషయంలో అనుమతి కోసం లంచం అడుగుతున్నారని ఫిర్యాదు చేసి ఏసీబీకి ఆమెను పట్టించారు. ప్రస్తుతం అదే రమణయ్య తహసీల్దారు బాలకృష్ణారెడ్డిని ఏసీబీ అధికారులకు పట్టించారు.


లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ తహసీల్దారు బాలకృష్ణారెడ్డి, పక్కనే నగదు


బాధిత రైతు వడ్లమూడి రమణయ్య

వంటింట దీపం వెలుగులు

- 2,23,903 మంది అర్హులకు రూ.17.02 కోట్ల సబ్సిడీ జమ
- ఈకేవైసీ కానివారికి ఆలస్యంగా నగదు
- లబ్ధిదారుల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

నెల్లూరు (హరనాథపురం), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన దీపం-2 ఉచిత గ్యాస్ పథకం పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. సూపర్ సిక్స్‌లో భాగంగా అక్టోబరు 31న ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. తొలుత సిలిండర్‌ను రూ.840లకు కొనుగోలు చేయాలి. ఆ తర్వాత కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న రూ.18.74 సబ్సిడీ బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. 2, 3 రోజుల అనంతరం మిగిలిన సబ్సిడీ నగదు రూ.822 బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. అయితే కొందరికి ఈ సబ్సిడీ నగదు జమ కాకపోవడంతో వారిలో ఆందోళన నెలకొంది. అధికారులను ప్రశ్నిస్తే 1967 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్‌చేస్తే కారణాలు తెలుస్తాయని చెబుతున్నారు. అయితే, ఆ నెంబరుకు ఫోన్ చేస్తే స్పందనే ఉండటం లేదు.

● ఈకేవైసీ తప్పనిసరి

ఏదైనా ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే ఈకేవైసీ తప్పనిసరి. సాధారణంగా ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ తీసుకునే సమయంలో ఆధార్ లింకు చేయాలి. ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతాతో గ్యాస్ కనెక్షన్‌ను అనుసంధానం చేయాలి. ఈ మొత్తం ప్రక్రియను ఈకేవైసీ అంటారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈకేవైసీని ఆయిల్ సంస్థలు అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై అవగాహన లేక చాలా మంది ఈకేవైసీని నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు ఈకేవైసీ ఉంటేనే సబ్సిడీ నగదు అందుతుండటంతో అందరూ డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంవత్సరానికి మూడు సిలిండర్లకు అర్హత పొందాలంటే రేషన్ కార్డు, ఈకేవైసీ చేయించుకుని ఉండాలి. ఈ రెండింటిలో ఏది లేకపోయినా ఆ పథకానికి అనర్హుడిగా ప్రకటిస్తారు.



● 2,37,440 మందికి సబ్సిడీ

జిల్లాలో 7,33,520 గ్యాస్ కనెక్షన్లు ఉండగా, వీటిలో దీపం-2 పథకానికి 4.06 లక్షల మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. వీరిలో ఇప్పటి వరకు 2,23,903 మంది ఉచిత గ్యాస్ సబ్సిడీ అందింది. రూ.17.02 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యింది. 13,537 మందికి సబ్సిడీ జమ కావాల్సి ఉంది. ఈకేవైసీ, ఇతర నిబంధనలకు అనుగుణంగా సిలిండర్ తీసుకున్న 48 గంటల్లోనే లబ్ధి ఖాతాల్లో నగదు జమ అయ్యింది. గ్యాస్ కనెక్షన్లు కలిగిన వారంతా ఈకేవైసీ చేయించుకుంటే మరి కొంతమంది అర్హులుగా తేలే అవకాశం ఉంది.

● గ్యాస్ సిలిండర్ కోసం నమోదు - మిగతా 6లో

వెట్టిచాకిరీ నిర్మూలన కమిటీకి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు 3 : జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలన కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సోషల్ వెల్ఫేర్ డీడీ శ్రీనివాసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో నివసించే ముగ్గురు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన సామాజిక కార్యకర్తలు, ఇద్దరు డీఆర్‌డీఏకు చెందిన వారిని కమిటీలో నియమిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు బుధవారం నుంచి కార్యాలయ పనివేళల్లో దరఖాస్తులు అందచేయాలని కోరారు.

దివ్యాంగుల సంక్షేమానికి అనేక పథకాలు

• జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ • ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న ఆనం అరుణమ్మ, చిత్రంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి, న్యాయాధికారి వాణి తదితరులు

నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. మంగళ వారం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అరుణమ్మ మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో సమానంగా, గౌరవంగా జీవించేందుకు సమాన అవకాశాలు పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు కృషి చేస్తున్నాయ న్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులందరికీ మనోధైర్యం, స్ఫూర్తి కలిగించ డమే దివ్యాంగుల దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు నెలకు రూ.6వేలు పింఛను, ట్రైసైకిళ్లు, వాహనాలు, పరికరాలు అందిస్తోందని చెప్పారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి కే వాణి మాట్లాడుతూ దివ్యాంగులు కూడా అందరితో సమానంగా జీవించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు ప్రభుత్వమే ఉచితంగా వైద్య బీమా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఇన్‌చార్జి ఏడీ వినీల్‌కుమార్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకులంలో మంత్రి ఆకస్మిక తనిఖీ



మాట్లాడుతున్న మంత్రి బాలవీరాంజనేయస్వామి

బిట్రగుంట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను, గ్రామ సచివాలయాలను సాంఘిక, సంక్షేమ శాఖమంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులానికి వచ్చిన ఆయన ప్రిన్సిపాల్ పద్మజతో కలసి బాత్‌రూమ్స్, మరుగుదొడ్లు, సీటీవసతి, విద్యార్థుల విశ్రాంతి గదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణంలోని మురుగుగుంట , పరిసర ప్రాంతాలను పరిశీలించారు. డైనింగ్ హాలో విద్యార్థినులతో కలసి భోజనం చేశారు. సమావేశ ప్రాంగణంలో వారితో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు టీడీపీ ప్రభుత్వం పలు వసతులు కల్పిస్తుందని తెలిపారు. బాగా చదువుకుని తల్లితండ్రులకు, దేశానికి మంచిపేరు తీసుకురావాలని విద్యార్థి నులను ఆయన కోరారు. ఇటీవల ఓ విద్యార్థిని పాము కాటుకు గురైన విషయంపై ప్రిన్సిపాల్‌తో చర్చించారు. వెంటనే స్పందించిన ఉపాధ్యాయు లు, చికిత్స తరలించిన ఎస్ఐ భోజ్యా సిబ్బందిని మంత్రి అభినందించారు. టీడీపీ మండల దివ్యాంగుల సంఘం నేత యూ. రవికి మంత్రి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట రూరల్ సీఐ పాపారావు, టీడీపీ నేతలు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లురెడ్డి, సుధీర్‌బాబు, ప్రభాకర్, ఎహెజ్‌కేల్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులూ... బాగా చదవాలి

మంత్రి బాలవీరాంజనేయ స్వామి

సమస్యల సంద్రంలో టిడ్కో ఇళ్ల సముదాయం



డ్రైనేజీ పైపుల లీకేజీతో..



టిడ్కో ఇళ్ల వద్ద చెత్తా చెదారం

నివాసాల మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు



చెత్తకుప్పలు.. మురుగు కంపు!

ఎటు చూసినా చెత్తకుప్పలు.. మురుగు ప్రవాహం... విచ్చలవిడిగా పెరిగిన పిచ్చిమొక్కలు.. పందుల స్వైరవిహారం టిడ్కో ఇళ్ల సముదాయంలో ఉన్న సమస్యలివి. నెల్లూరు శివార్లలోని వెంకటేశ్వరపురంలో దాదాపు 4800 ఇళ్ల సముదాయం ఉండగా, దాదాపు 70శాతం ప్రజలు అక్కడ నివాసం ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా గాలికి వదిలేయడంతో అభివృద్ధి మాట అటుంచితే, కనీసం చెత్త ఎత్తే నాథుడే కరువయ్యారు. మురుగునీటి ప్రవాహానికి కాలువలు లేకపోవడంతో రోడ్లపైనే నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. విచ్చిలవిడిగా చెట్లు పెరిగిపోవడంతో విషపురుగుల బెడద ఎక్కువయ్యిందని నిర్వాసితులు వాపోతున్నారు. దీనికితోడు ఆకతాయిలు, దొంగలు చొరబడి చోరీలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి టిడ్కో ఇళ్ల సముదాయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

- నెల్లూరు (వెంకటేశ్వరపురం, ఆంధ్రజ్యోతి)



ఈ ప్రాంతం బాలలకు సురక్షితమేనా!?

రోడ్డుపైనే మురుగు నిల్వ



• నేలకొరిగిన వరి, కంది పైర్లు • మినుము, శనగ పంటల్లో నీటి నిల్వ

• నీట మునిగిన వరినాట్లు • లబోదిబోమంటున్న రైతన్నలు

వర్షం.. అపార నష్టం!

ఉదయగిరి రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఫెంగల్ తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు కర్షకులు కలవరం చెందుతున్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలు, రబీ సీజన్‌లో ముందస్తుగా వేసిన పంటలు దెబ్బతింటున్నాయి. ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి కోత దశకు వచ్చింది. ఈ తరుణంలో కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాల్లో వరి నేలకొరిగింది. అలాగే పూత, పిందె దశల్లో ఉన్న మినుము, కంది పంటలో నీరు చేరడంతో పంట దెబ్బతినే అవకాశముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఇలానే కురిస్తే నేలకొరిగిన ఆయా పంటల గింజ మొలకెత్తి తీవ్రంగా నష్టపోయే ప్రమాదముంది. దుత్తలూరు మండలంలో ఇటీవల 330 హెక్టార్లలో పచ్చిశనగ సాగు చేయగా, చేలల్లో నీరు చేరడంతో పంట దెబ్బతింటుందని రైతులు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి వెంకటసుబ్బారెడ్డి తోటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు.



ఉదయగిరి రూరల్ : వర్షాలకు నేలకొరిగిన వరి పంట



ఉదయగిరి రూరల్ : మినుము పంటలో చేరిన వర్షపు నీరు

నీటమునిగిన వరినాట్లు.

మనుబోలు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడంతో సర్వేపల్లి నియోజకవర్గంలో 2వేల ఎకరాల్లో వరినాట్లు, 500ఎకరాల్లో నారుమళ్ళు నీటమునిగాయి. త్వరలోనే మరో అల్పపీడనం ఉందన్న ప్రచారం జరుగుతుండ టంతో అన్నదాతల్లో కలవరం మొద లైంది. పొదలకూరులో వెయ్యి ఎకరాల్లో వరినాట్లు, 2వేల ఎకరాల్లో నారుమళ్లు, 10ఎకరాల్లో కంది పంట నీటమునిగింది. తోటపల్లిగూడూరు లో 400ఎకరాల్లో వరినాట్లు, 200 ఎకరాల్లో నారుమళ్ళు, మనుబోలులో 100ఎకరాల్లో వరి నాట్లు, 50ఎకరాల్లో నారుమళ్ళు, ముత్తుకూరులో 50 ఎకరాల్లో వరినాట్లు, వెంకటాచలంలో 15 ఎకరాల్లో వరినాట్లు నీటమునిగినట్లు వ్యవసాయ అధికారులు తేల్చారు. రెండు రోజులుగా మండలాల్లో వ్యవసాయాధికారులు నీట మునిగిన నారు మళ్ళు, వరినాట్లను పరిశీలించి రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.

● కోవూరు (ఆంధ్రజ్యోతి) : కోవూరు నియోజకవర్గ పరిధిలోని పంట పొలాల్లో వరినాట్లు నీట మునగడంతో రైతులు దిక్కుతోచని స్థితికి చేరుకుంటున్నారు. కోవూరు మండలంలోని పాటూరు, పోతిరెడ్డిపాళెం, కోవూరు, ఇనమడుగు, విడవలూరు మండలంలోని విడవలూరు, పార్లపల్లి, వావిళ్ళ, కొడవలూరు మండలంలోని వెంకన్నపాళెం, దామేగుంట , బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల, దామరమడుగు పరిసర ప్రాంతాల్లో వరినాట్లు నీటమునిగాయి. ఎక్కువ కాలం నీటిలో మునిగి ఉంటే నాట్లు పాచిపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోవూరు, విడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం మండలాల్లో నీటమునిగిన పొలాలను కృషి విజ్ఞానకేంద్రం, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

కందుకూరు కర్షకుడికి కొంత మోదం - కొంత ఖేదం

కందుకూరు (ఆంధ్రజ్యోతి) : ఫెంగల్ తుఫాను కందుకూరు ప్రాంత రైతులకు కొంత మోదం కొంత ఖేదం మిగిల్చింది. గత ఏడేళ్లుగా నిండని చెరువులు జలకళను సంతరించుకోగా భారీ వర్షాల కారణంగా మినుము, వరి సాగు చేసిన రైతులకు నష్టం వాటిల్లింది. ముదురు పొగతోటలకు కూడా ఈ వర్షం కనిపించని నష్టం చేయగా లేత తోటల పరిస్థితి వాతావరణం తెరపిస్తే కానీ అర్థం కాదని రైతులు చెబుతున్నారు.

చెరువులకు జలకళ

కందుకూరు సబ్ డివిజన్‌లో ప్రధాన నీటి వనరులుగా ఉన్న రాళ్లపాడు రిజర్వాయరు ఆయకట్టులో ఈ వర్షంతో వరినాట్లకి రైతులు సిద్ధపడుతుండగా కందుకూరు మండలంలో అత్తాకోడళ్ల చెరువులుగా ప్రసిద్ధి చెందిన మోపాడు, మాచవరం చెరువులు నిండుతున్నాయి. అలాగే కరేడు ఆనకట్ట సిస్టమ్ పరిధిలో ఉన్న కరేడు, చాకిచర్ల చెరువులు పూర్తిస్థాయిలో నిండగా ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో ఎల్‌యూ సప్లై ఛానల్ పరిధిలో ఉన్న చెరువులు, ఇతరత్రా నీటివనరుల ఆధారంగా ఉన్న చెరువులు కూడా నిండుతున్నాయి. వలేటివారి పాలెం, లింగసముద్రం మండలాల్లోని జలవనరులకు 80 శాతం మేర నీరు చేరింది. కందుకూరు సబ్ డివిజన్‌లో ఏడేళ్ల తర్వాత రైతులు అన్ని చెరువుల కింద వరిసాగుకు సన్నద్ధమవుతున్నారు.



ఉలవపాడు : చాకిచర్లలో నీటమునిగిన వరినాట్లు

పంట నష్టం అపారం



కందుకూరు ప్రాంతంలో నీళ్లలో ఉన్న లేత పొగనాట్లు

ఇక వర్షాల కారణంగా పంటలకు అపార నష్టం వాటిల్లింది. గత నెల ద్వితీయార్థంలో కురిసిన భారీ వర్షాలతో మినుము చేలల్లో నీరు నిలిచి అధికతేమ, అదుపులోకి రాని దోమ కారణంగా పల్లాకు తెగులు సోకింది. దీంతో పూత, పిందె పూర్తిగా రాలిపోగా నష్టనివారణ చర్యలు చేపట్టేలోగా ఫెంగల్ ప్రభావంతో మళ్లీ వర్షాలు కురవటంతో మినుము పొలాలు ఎక్కడా చూసినా పండిపోయి దర్శనమిస్తున్నాయి. ఇక ఎన్ని మందులు స్ప్రేచేసినా ప్రయోజనం లేదని మినుమును వదిలేసుకోవటమేనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రూ.20వేలకుపైగా పెట్టుబడి పెట్టామని ఒక్క రూపాయి కూడా చేతికొచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఉలవపాడు మండలం చాగొల్లు, చాకిచర్ల గ్రామాల పరిధిలో 500 ఎకరాలలో వరినాట్లు నీటమునిగాయి. కందుకూరు మండలంలోనూ వరినాట్లు దెబ్బతినగా రాళ్లపాడు రిజర్వాయరు ఆయకట్టులో వరినారుమడులు దెబ్బతిన్నాయి. ముదురు పొగతోటల రైతులకూ ఈ వర్షం నష్టం చేకూర్చింది. తేలికనేలల్లో సాగుచేసిన పొగతోటలు ప్రస్తుతం రెలుపుల దశలో ఉండగా ఈ వర్షంతో కనీసం రెండు రెలుపులు నాణ్యత లేని ఆకు వస్తుందని దీంతో కనిపించని నష్టం జరుగుతుందని రైతులు చెబుతున్నారు. లేత పొగనాట్లు ఏమేరకు దెబ్బతింటాయనేది ఎండకాస్తే తప్ప అర్థం కాదని తెలిపారు.

20 ఎకరాలలో నష్టం



వలేటివారిపాలెం సమీపంలో 20 ఎకరాల్లో పొగనాట్లు వేశా ను. నాణ్యమైన దిగుబడి వస్తుందను కుంటున్న దశలో ఈ వర్షంతో ఏపుగా పెరిగిన తోటలో జిగురు పూర్తిగా కారిపోయింది. మరో రెండు రెలుపులు నాణ్యత దెబ్బతినడమేగాక ఆకు తేలికగా మారి బరువు తగ్గిపోతుంది. దీంతో కనిపించని నష్టం జరుగుతుంది. నా ఒక్కడిదే కాదు తేలికనేలల్లో పొగాకు సాగుచేసిన ముదురు తోటల రైతులు అందరి పరిస్థితీ ఇదే.

- కట్టా హనుమంతరావు, పొగాకు రైతు, వలేటివారిపాలెం

3 ఎకరాల్లో నాట్లు మునిగిపోయాయి



చాగొల్లు పెద్ద చెరువు అలుగు ఉధృతంగా పారడంతో వరినాట్లు నీటమునిగి పోయాయి. ఈ వరద మరో మూడు నాలుగురోజులు తగ్గే పరిస్థితి లేనందున పూర్తిగా నాట్లు కుళ్లిపోతాయి. నాట్లు వేయటానికి ఎకరానికి రూ20 వేలు ఖర్చు చేశాను. అయితే చెరువులు నిండినందున మళ్లీ నాట్లు వేసుకునే అవకాశం ఉన్నా మళ్లీ పెట్టుబడి పెట్టాలి. నారు సంపాదించడం కష్టం. ముదురు పైరు అయితే చివర్లో కూడా నీటి ఎద్దడి లేకుండా మంచి దిగుబడి సాధించుకునేవాళ్లం.

- కారుసాల శ్రీనివాసులు, వరి రైతు, చాగొల్లు, ఉలవపాడు మండలం

దీపం వెలుగులు

(5వ పేజీ తరువాయి)

చేసుకున్న వారంతా మొదట పూర్తి ధరను చెల్లించి సిలిండర్‌ను తీసుకోవాలి. ఆ తరువాత అర్హులైన వారికి బ్యాంకు ఖాతాలకు సబ్సిడీ నగదు జమ అవుతుంది.

● ఉచిత గ్యాస్ పొందాలంటే రేషన్‌కార్డు, ఆధార్, గ్యాస్ కనెక్షన్ తప్పనిసరిగా ఉండాలి

● ఒక వ్యక్తి రెండు కంపెనీల నుంచి గ్యాస్ కనెక్షన్ పొంది ఉన్నా, అర్హుడైతే ఒక కంపెనీ నుంచి ఉచిత గ్యాస్ సబ్సిడీ అందుతుంది.

● కుటుంబసభ్యుల్లో ఎవరి పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఉందో ఆ వ్యక్తి పేరు రేషన్‌కార్డులో ఉంటేనే రాయితీ వస్తుంది.

● భార్య పేరుతో రేషన్ కార్డు, భర్త పేరుతో గ్యాస్ కనెక్షన్ ఉన్నా అర్హులే. ఒక రేషన్ కార్డులోని సభ్యుల పేర్లతో రెండు, మూడు కనెక్షన్లు ఉంటే రాయితీ ఒక కనెక్షన్‌కే వర్తిస్తుంది.

1967కు ఫోన్ చేయాలి

గ్యాస్ కనెక్షన్లు కలిగి ఉన్న వారికి సబ్సిడీ బ్యాంకులో జమకాకపోతే 1967 నెంబరుకు ఫోన్ చేయాలి. ఎందుకు సబ్సిడీ రాలేదో తెలుస్తుంది. మొదటి ఉచిత సిలిండర్‌ను వచ్చే ఏడాది మార్చి ఆఖరులోగా పొందే అవకాశం ఉన్నందున తొందర పడకుండా ఈకేవైసీ చేయించుకోవాలి. గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్ దగ్గర కూడా ఈకేవైసీ చేయించుకునే వెసులుబాటు ఉంది.

- డీవీ రమణ, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి

నేడు ఘంటసాల జయంతి

నెల్లూరు (సాంస్కృతికం) (ఆంధ్రజ్యోతి) : కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సుబేదారుపేటలో జరుగుతాయని కేతా సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గాయకుడు పాటూరి శ్రీనివాసులును సత్కరిస్తామని పేర్కొన్నారు.

తపాలా సేవలను మెరుగుపర్చండి

ఉదయగిరి రూరల్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): తపాలా సేవలను మెరుగుపరచాలని పోస్టల్ సూపరింటెండెంట్ కే శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉదయగిరి పోస్టల్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి బీమా సౌకర్యం కల్పించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలు అధిగమించని ఉద్యోగులు త్వరితగతిన వాటిని పూర్తి చేయాలన్నారు. అనంతరం లక్ష్యాలు అధిగమించిన ఉద్యోగులకు వెండి నాణేలు, బ్యాగ్‌లు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో ఐపీవో వేగూరు సాయి కృష్ణారెడ్డి, ఎస్‌పీఎంలు, బీపీఎంలు, జీడీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.


బహుమతి అందజేస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్

బొల్లినేని సురేంద్ర మృతి తీరనిలోటు : ఎమ్మెల్యే కాకర్ల

కలిగిరి,డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): టీడీపీ రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బీవీ రామారావు చిన్న కుమారుడు, నందమూరి బాలకృష్ణ అభిమాని, సోషల్ మీడియా సైనికుడు, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు బొల్లినేని సురేంద్ర మృతి టీడీపీకి తీరని లోటని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దపాడులో మంగళవారం సురేంద్ర పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సురేంద్ర తండ్రి రామా రావును పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు చెంచలబాబు యాదవ్, నియోజకవర్గంలోని ఎనిమిదిమండలాల నాయకులు పాల్గొన్నారు.


సురేంద్ర పార్థివదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ఆనంను కలిసిన టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ నేతలు


మంత్రి ఆనంను కలిసిన టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ నాయకులు

కావలి,డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిసరాల్లో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు ఆవశ్యకతను గురించి జీఎస్టీ సభ్యుడు,బీజేపీ నాయకుడు అమరా వెంకట సుబ్బారావు టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ నాయకులతో కలసి మంగళవారం తాడేపల్లిలో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసారు. టెక్స్‌టైల్ పరిశ్రమలో ఎదురవుతున్న సమస్యలను తెలియచేసి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వస్త్రవ్యాపారాభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ నాయకులు మల్లేశ్వరరెడ్డి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ అందజేత

కందుకూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): వలేటివారిపాలెం మండలం కొండసముద్రం గ్రామానికి చెందిన మన్నం పుల్లయ్యకు శస్త్రచికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 3.5 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ)ని మంగళవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బాధితుడికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల వైద్యంకోసం సీఎం చంద్రబాబు ఉదారంగా నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

అవార్డు గ్రహీతలకు సత్కారం

కావలిటౌన్, డిసెంబరు3(ఆంధ్రజ్యోతి) రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందిన కావలి ఐఎంఏ వైద్యబృందానికి రెడ్‌క్రాస్ శాఖ, రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. మంగళవారం రెడ్‌క్రాస్ రక్తనిధి భవనంలో రక్తనిధి కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కే సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ గోపి, కోశాధికారి డాక్టర్ శివప్రసాద్, డాక్టర్లు సతీష్ ఉషారాణి దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్, కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, రమేష్, హరనాథ్‌రెడ్డి, సీతాలక్ష్మి, జమున స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.


సత్కారం అందుకున్న వైద్యులు

ఉచిత పశువైద్య శిబిరం

కలిగిరి, డిసెంబరు3,(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావులకొల్లులో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి శాఖ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఉచిత గర్భకోశవ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. కృత్రిమ గర్భధారణతో మేలైన పెయ్యదూడల ఉత్పత్తిపై రైతులకు అవగాహన కలిగించారు. పశుగ్రాస విత్తనాలు 75శాతం రాయితీతో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పూసాల వెంగపనాయుడు, పశువైద్యాధికారులు డీ శ్రీనివాసరావు, కే సురేష్‌బాబు, కే లక్ష్మీప్రసాద్, ఆర్ వీరహరిణ్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వరికుంటపాడు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): బ్యాంకుల ద్వారా కేంద్రం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం తిమ్మారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం కళాబృందం సభ్యులు పథకాలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు, అంగన్‌వాడీ, పొదుపు సిబ్బంది పాల్గొన్నారు.

పాసుపుస్తకాలు ఇవ్వకుండా ఆపండి

కలువాయి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశమనేనిపల్లిలో వివాదాస్పదంగా ఉన్న భూములకు సంబంధించి ఎలాంటి పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయవద్దని మంగళవారం గ్రామానికి చెందిన పలువురు రైతులు తహసీల్దారు శ్యామ్‌సుందర్‌రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ భూములకు సంబంధించిన వ్యవహారం కోర్టులో నడుస్తుందని అయినా గతంలో కూడా పాస్‌పుస్తకాలు మంజూరయ్యాయని వారు వివరించారు. దీనిపై రైతులకు న్యాయం చేయాలన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు

లింగసముద్రం, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): స్థానిక అయ్యప్పగుడి వద్ద సీసీ రోడ్డు, కాంక్రీట్ పంట కాలువ నిర్మాణం చేయించినందుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్పగుడి ఎదురుగా ఉన్న పంట కాలువ, మట్టిరోడ్డు వర్షాలు కురిసినప్పుడు బురదమయమై భక్తులు ఇబ్బందులు పడేవారని ఆలయ కమిటీ సభ్యులు గొర్రెపాటి విజయభాస్కర్‌రెడ్డి చెప్పారు. వాటిని ఎమ్మెల్యే మరమ్మతులు చేయించారని ఆయన తెలిపారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

కలువాయి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): బ్యాంకుల్లో ఖాతాకలిగిన ప్రతి ఒక్కరూ సైబర్ మోసాలపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని పొదలకూరుకు చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. నూకనపల్లి గ్రామంలో మంగళవారం ఆర్బీఐ సౌజన్యంతో ఆ సంస్థ ప్రతినిధులు గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచితుల నుంచి ఫోన్‌కాల్స్‌కు, మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. బ్యాంకు పథకాలు, సేవలు, నగదు రహిత లావాదేవీలు, బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్ సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రీస్ అధ్యక్షుడు షేక్.నౌరజ్, టీ.వెంకటేశ్వర్లు, షేక్.రముత్తుల్లా, సంఘబంధం సభ్యులు పాల్గొన్నారు.

ముంపు పైర్లకు సస్యరక్షణ అవసరం

అల్లూరు, డిసెంబరు 3 : వర్షపు నీటిలో మునిగిన పైర్లకు సస్యరక్షణ అవసరమని మండల ఏవో వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని సింగపేటలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అరగల రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

● ఉదయగిరి రూరల్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): వర్షాల దృష్ట్యా వరి సాగు చేసిన రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల ఏవో ఆంజనేయులనాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

● సీతారామపురం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బసినేనిపల్లిలో మండల ఏవో పీ చెన్నారెడ్డి అధ్యక్షతన మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ వాటాగా వరికి ఎకరాకు రూ.168 చెల్లిస్తే రూ.42000లు పంటల బీమాగా పొందవచ్చన్నారు.అలాగే అన్నీ పంటలకు బీమా చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సాంబశివయ్య, వెటర్నరీ అసిస్టెంట్ అక్తర్, వీఏఏ షబీనా,మార్కెటింగ్ అసిస్టెంట్ చిరంజీవి పాల్గొన్నారు.

● కలువాయి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత రబీ సీజన్‌లో సాగుచేసిన పైర్లుకు రైతులు పంట బీమా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వీ.ప్రతాప్ కోరారు. వరి, పచ్చిశనగ, మినుము పైర్లుకు బీమా వర్తిస్తుందని తెలిపారు. వరికి ఎకరానికి రూ.168, మినుముకు రూ.38, పచ్చిశనగకు రూ.56లు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇంతకంటే ముందుగా రైతుసేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుడు ద్వారా ఈ-క్రాప్ నమోదు తప్పసరిగా చేయించాలన్నారు. వరికి ఈనెల ఆఖరు వరకు, పప్పు దినుసుల పంటలకు 15వతేదీ ఈ-క్రాప్ నమోదు చేయించుకుని ఆ తరువాత బీమా చేసుకోవాలన్నారు.

కుండపోత వర్షం.. నీటమునిగిన పైర్లు

● పొంగుతున్న వాగులు, నిండిన చెరువులు ● లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి నీరు ● జనజీవనం అస్తవ్యస్తం


వరికుంటపాడు : నేలవాలిన వరిపైరును పరిశీలిస్తున్న ఏవో రవికుమార్


అల్లూరు : సచివాలయంలోకి చేరిన వర్షపునీరు


బిట్రగుంట : గిరిజన కాలనీలోకి చొరపడిన వాననీళ్లు

ఉలవపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కురిసిన వర్షానికి మండంలోని చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ఆయకట్టులో సాగుచేసిన వరిపైరు నీట మునిగింది. మండలంలోని చాగొల్లు, చాకిచర్ల గ్రామాల చెరువులు అలుగులు పారుతున్నాయి. మండలంలో సుమారు 500 ఎకరాల్లో పంట నీటి మునిగి ఉంది.దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

● అల్లూరు, (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ తీరం దాటినా మంగళవారం అల్లూరులో కుండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు పొడి వాతావరణంగా ఉండగా ఒక్కసారిగా భారీవర్షం కురిసింది. ఈ వర్షానికి సచివాలయం-1లోకి నీరు చేరింది.

●వరికుంటపాడు, (ఆంధ్రజ్యోతి): కురుస్తున్న వర్షాలకు ప్రజలు విసుగెత్తిపోతున్నారు. మంగళవారం సైతం ఏకదాటిగా కురిసిన వర్షానికి బెంబేలెత్తిపోయారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. తాగునీటి పథకాలు వినియోగంలో లేకపోవడంతో తిప్పలు తప్పలేదు. నాయుడుపల్లికి వెళ్లే వంతెన దెబ్బతినడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న అధికారులు, టీడీపీ నాయకులు అక్కడికి చేరుకొని తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. మండలంలోని జీ.కొండారెడ్డిపల్లి, కొండ్రాజుపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో కోత దశలో ఉన్న వేల ఎకరాల వరి పంట నేలకొరిగి నీటి మునిగింది. విరువూరులోనూ శనగ పంట పూర్తిగా దెబ్బతింది. మంగళవారం వ్యవసాయాధికారి రవికుమార్ దెబ్బతిన్న పంటలను పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు.

● ఆత్మకూరు, (ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో మంగళవారం ఈదురగాలులు, ఉరుములు, మెరుపులతో జోరువాన కురిసింది. ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. వీవర్స్ కాలనీలో రోడ్లు బురదమయవడంతో కాలనీవాసులు ఇబ్బందుల పడుతున్నారు. వీవర్స్ కాలనీ నిర్మించి 40 ఏళ్లు అవుతున్నా రోడ్లు, మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికైనా ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 23వ వార్డు పరిధిలోని అల్లీపురు, నెల్లూరుపాళెం ముస్లిం కాలనీలో రోడ్లు జలమయమయ్యాయి. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. వాగులు, వంకల వద్ద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. ఆర్డీవో బి పావని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

● బిట్రగుంట, (ఆంధ్రజ్యోతి) బోగోలు మండలంలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. దీంతో చెరువుల కలుజులు, కాలువలు పొంగి పారుతున్నాయి. విశ్వనాథరావుపేట కొత్తూరు వాగు నిండుగా ప్రవహించడంతో రాత్రి రామస్వామిపాలెం గిరిజన కాలనీలోకి నీరు చొరపడ్డాయి. అంబేద్కర్ సేవాదళ్ నేత రవిచంద్ర, స్థానికులు రెవెన్యూ అధికారులకు సమాచారం తెలియచేయడంతో వీఆర్వోలు అశోక్, శ్రీనివాసులు పరిస్థితిని పరిశీలించి, కాలనీ వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు.అధికారులు అప్రమత్తమయ్యారు.

పైరు మునిగిందని రైతుల దీక్ష



కావలి, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెంగాయగారిపాలెం రోడ్డులోని పంటకాలువలను రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించారు. దీంతో వర్షాలకు సుమారు 40 ఎకరాల వరిపైరు నీటి మునిగింది. ఈ క్రమంలో మంగళవారం రైతులతో కలిసి రైతు సంఘం నాయకుడు రామిరెడ్డి క్రిష్టారెడ్డి పొలం వద్దనే దీక్ష చేపట్టారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి పూడ్చిన కాలువలను తెరిపించి, పొలాల నుంచి వర్షపునీరు బయటకు పోయేలా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ కమిషనర్

కావలి, డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని, ఉపాధి పొందాలని కావలి మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్ తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో మూడు విభిన్న ప్రతిభావంతుల గ్రూపులకు రూ.32లక్షల చెక్కును అందచేశారు. పలువురు వికలాంగులకు రుణసదుపాయ అనుమతిపత్రాలు, ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు ఏదైనా అవసరాలు, సమస్యలు ఉంటే తనను కానీ, మెప్మాను కానీ సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో మెప్మా సీవో కిరణ్, సిబ్బంది, దివ్యాంగులు పాల్గొన్నారు.

● లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి): స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం ఎంఈవో-2 ఎంవీ శివకుమార్, ఐఆర్టీలు సుప్రియ, శ్రీనివాసరాజుల ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎంఎం సుధాకర్, ఉపాధ్యాయురాలు సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

● ఉదయగిరి రూరల్, (ఆంధ్రజ్యోతి): స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాలకేశవులు పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగులకు చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం షబ్బీర్, ఐఆర్పీలు శివనందిని, సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

● కందుకూరు, (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని డిప్యూటీ డీఈవో ఎం. వెంకట జానకీరామ్ కోరారు. పట్టణంలోని భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో కె. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మరో ఎంఈవో అజయ్‌బాబు, న్యాయవాదులు వీవీ సుబ్బారావు, సంపత్‌కుమార్, ఎం. మనోహర్, శ్రీధర్‌నాయుడు, వివిధ శాఖల అధికారులు, హెచ్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.


కావలి : చెక్కు అందచేస్తున్న మున్సిపల్ కమిషనర్


కందుకూరు : బహుమతులు అందుకున్న చిన్నారులు

● బిట్రగుంట, (ఆంధ్రజ్యోతి): బోగోలు సహిత విద్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హెచ్‌ఎం నిత్య పూజయ్య ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ఎంఈవో చేతులమీదుగా అందచేశారు. కార్యక్రమంలో ఐఆర్టీలు కళ్యాణి, కాత్యాయిని తదితరులు పాల్గొన్నారు.

● కొండాపురం, (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని స్థానిక భవిత కేంద్రంలో ఐఆర్‌టీలు డేగ హరిబాబు, బ్రహ్మయ్యల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో-1 కే.రవికుమార్ పాల్గొని, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం రహీం, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

● సీతారామపురం, (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో మస్తాన్‌వలి అధ్యక్షతన మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కే శ్రీనివాసులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

● సంగం, (ఆంధ్రజ్యోతి): స్థానిక నార్త్ పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో -2 మల్లయ్య దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు చిన్నచూపు చూడకుండా అని విధాలుగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పోలయ్య, నరసమ్మ, ఐఈఆర్టీ పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేట, (ఆంధ్రజ్యోతి): స్థానిక హిందూ ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన దివ్యాంగ విద్యార్థులకు విద్యా సమగ్రి, హాట్ బాక్సులు ఎంఈవో-2 సాయి ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సుల్తానా, ఐఈఆర్పీలు ఎండీ రెహమాన్, వీ.మోహన్, ఫిజియోథెరపిస్ట్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

● వింజమూరు, (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుడు ఎస్‌కె.సాల్మన్ దివ్యాంగుల పిల్లలకు వాటర్ బాటిల్స్, ఉపాధ్యాయుడు బాలాజీ టిఫిన్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, హెచ్‌ఎం. సీహెచ్.మాలకొండయ్య పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ డేను విజయవంతం చేయండి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఈనెల 7న నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్‌డేను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ తెలిపారు. మంగళవారం మండలంలోని పలు ఉర్దూ పాఠశాలలను ఆయన సందర్శించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంకమ్మకు గిరిధర్‌రెడ్డి పూజలు

సంగం, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరుడు, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి స్వగ్రామమైన మండలంలోని పడమటిపాళెంలోని అంకమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన ముందుగా స్వగ్రామంలోని అంకమ్మ ఆలయంలో పూజలు చేసి ప్రారంభించడం ఆనవాయితీ. ఈ క్రమంలో గిరిధర్‌రెడ్డి బుధవారం నుంచి నెల్లూరు రూరల్‌లో వారానికి రెండు రోజులు ఏడాది పాటు నియోజకవర్గంలో గడప గడప కార్యక్రమం చేపట్టనుండడంతో ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామస్థులతోపాటు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

చెరువు కట్ట నరికి కొట్ల నిర్మాణం

కావలిటౌన్, డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ముసునూరు ట్రంకురోడ్డును ఆనుకుని ఉన్న మందాటి చెరువు కట్టను, అక్రమార్కులు నరికి కొట్లు (అంగళ్లు) నిర్మిస్తున్నారు. ఈ చెరువు కట్ట ఆనుకుని ఆటోనగర్ పేరిట మెకానిక్‌లకు ప్రభుత్వం ఉచితంగా స్థలాలు మంజూరు చేసింది. అయితే బడాబాబులు రంగప్రవేశం చేసి ఆ స్థలాలు హస్తగతం చేసుకుని బారీ షోరూమ్‌లు నిర్మించి, బాడుగలకు ఇచ్చేశారు. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు చెరువు కట్టను అడ్డంగా నరికి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణాలను అడ్డుకోవాలని మందాటి చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షుడు కనుమూరు భాస్కర్ రెడ్డి, సభ్యులు ఆర్డీవోకి ఫిర్యాదు చేశారు.


మందాటి చెరువు కట్ట ముఖంగా నిర్మించిన కొట్లు

సంగం బ్యారేజీకి 6 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం

సంగం, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సంగం బ్యారేజీకి ఎగువ ప్రాంతాల నుంచి ఆరు వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుంది. దీంతో బ్యారేజి వద్ద నీటిమట్టం 10.4 అడుగులకు చేరింది. తుఫాన్ ప్రభావంతో బ్యారేజీకి ఎగువ ప్రాంతాల్లో కురిచిన వర్షాలకు వాగులు, వంకలు ప్రవహించి బీరాపేరు, బొగ్గేరు ఉప నదుల నుంచి పెన్నానదికి వచ్చి బ్యారేజీ వద్ద కలుస్తున్నాయి. బ్యారేజీకి వరద నీటి ప్రవాహం వస్తుండడంతో డెల్టాకు సోమశిల జలాశయం నుంచి విడుదల చేస్తున్న నీటిని మంగళవారం పూర్తిగా నిలిపివేశారు. బ్యారేజీకి వస్తున్న నీటిలో (బెజవాడ పాపిరెడ్డి) కావలి కాలువకు 500 క్యూసెక్కులు, కనిగిరి ప్రధాన కాలువ ద్వారా కనిగిరి రిజర్వాయర్‌కు 340 క్యూసెక్కులు, నెల్లూరు తాగునీటికి 50 క్యూసెక్కులు, నెల్లూరు చెరువుకు 100 క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తున్నారు. మిగిలిన నీటిని ఏడు బ్యారేజ్ గేట్లు ఎత్తి నెల్లూరు బ్యారేజీకి విడుదల చేస్తున్నారు.


సంగం బ్యారేజీకి దిగువకు ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహం

విద్యుదాఘాతంతో గేదె మృతి

ఏఎస్‌పేట, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది.ఈ ఘటన సోమవారం రాత్రి అనుమసముద్రంలో జరిగింది. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నరేష్ గేదెల పెంపకంతో జీవనం సాగిస్తున్నాడు. ఈ తరుణంలో సోమవారం ఉదయం తన 6 గేదెలను మేతకు పొలాలకు తోలాడు. సాయంత్రం ఇంటికి 5 గేదెలే వచ్చాయి. దీనితో ఆ గేదె కోసం గాలించగా గ్రామంలోని సచివాలయం సమీపంలోని ఓ ప్రైవేట్ సంస్థ సెల్ టవర్ కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మృతి చెందిఉంది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేక గేదె విద్యుదాఘాతానికి గురై మృతి చెందిందని, రూ.70వేలు నష్టం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



సోమశిల బస్టాండ్‌లో రొచ్చు రొచ్చు

అనంతసాగరం, (ఆంధ్రజ్యోతి): సోమశిల బస్టాండ్ సెంటర్ బురదమయంగా మారింది. నాలుగేళ్ల క్రితం రూ.40 లక్షలు వెచ్చించి సిమెంట్ రోడ్డు పనులు చేశారు. అయితే వ్యాపారులు కొందరు తమ అంగళ్ల ముందు మట్టి తోలి గుంతలు పూడ్చడం మూలంగా బస్టాండ్ సెంటర్ రొచ్చు రొచ్చుగా మారింది.

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు

● రామిరెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు, వింజమూరు



జలదంకి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని వింజమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు రామిరెడ్డి తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి ఎరువులు, పురుగుమందులు వాడాలన్నారు.

? : వరిసాగులో ఎరువుల వాడకం ఎలా..

! : వరిసాగులో ఎకరానికి దుక్కిలో సూపర్‌ఫాస్పేట్ 150కిలోలు లేక డీఏపీఈ 50 కిలోలతోపాటు 20కిలోల యూరియా వేసి తరువాత ప్రతి 12రోజులకు యూరియా ఒక బ్యాగు వంతున పైపాటుగా వేయాలి. చివరి దఫాలో అరకట్ట పొటాష్ వేస్తే సరిపోతుంది.

? : అధికమోతాదులో ఎరువులు వాడితే...

! : అధికమోతాదులో ఎరువులు వాడకం వల్ల వరిపైరుకు తెగుళ్ల బెడద అధికమవుతుంది.

? : వరిపైరుపై తెల్లతెగులు నివారణ చర్యలేంటి.

! : వాతావరణంలో మార్పుల కారణంగా ఈ తెగులు సోకుతుంది. ఇది రాకుండా వరిపొలం మధ్యలో సోలార్ ప్యానల్‌తో కూడిన లైట్‌ట్రాప్ ఎకరానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఈ పరికరం మార్కెట్ లోరూ.1500కు దొరుకుతోంది.

? : ఎరువులు పైపాటుగా వేసే సమయంలో యాజమాన్య పద్ధతులు

! : వరిపైరుపై పైపాటుగా ఎరువులు వేసే సమయంలో వరికయ్యలో సమాంతరంగా నీరు ఉంచి వేయాలి. ఎరువులు వేసిన తరువాత మడిలో నీరు మరో మడిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

న్యూస్ బాక్స్

ఫిబ్రవరిలోగా పశుగణన పూర్తి

లింగసముద్రం, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నీ గ్రామాల్లో జరుగుతున్న పశుగణనను వచ్చే ఫిబ్రవరి నెలాఖరులోపు పూర్తి చేయాలని కందుకూరు పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ గుడ్ శ్రీధర్ చెప్పారు.మంగళవారం మండలంలోని వీఆర్ కోట, చినపవని, అన్నెబోయినపల్లి గ్రామాల్లో జరుగుతున్న జాతీయ పశుగణనను ఆయన పరిశీలించారు. మండలంలో ఉన్న 35702 గొర్రెలు, 4517 మేకలకు ఉచితంగా పారుడు వ్యాధి నిరోధక టీకాలను ఈ నెలాఖరులోపు వేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వై శ్రీకాంత్, పశుగణ సహాయకులు సీహెచ్ మహేంద్ర, జె ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం వాయిదా

వింజమూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్‌వీఎస్ కల్యాణ మండపంలో మంగళవారం జరగాల్సిన నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశం వాయిదా పడిందని టీడీపీ నాయకులు తెలిపారు. వర్షాల కారణంగా వాయిదా వేశామని, ఎప్పుడు జరిగేది తర్వాత ప్రకటిస్తామన్నారు.

6 నుంచి రెవెన్యూ సదస్సులు

ఉదయగిరి రూరల్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలో ఈనెల 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దారు సుభద్ర మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భూ సమస్యలు, సర్వేనెంబర్లలో మార్పులు, వారసత్వ పేర్ల నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణంలో తేడాలు ఇతరత్రా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉపాధి అవకాశాలపై శిక్షణ

కందుకూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన డాక్టరు వణుకూరి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని నైపుణ్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టరు ఎం. రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెట్రోలు బంకు ఏర్పాటును సహించేది లేదు

కందుకూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల కార్యాలయాల సముదాయం ఆవరణలో ఎట్టిపరిస్థితుల్లో పెట్రోలు బంకు పెట్టనివ్వబోమని నియోజకవర్గ అభివృద్ధి మండలి ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఆదిత్య సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, అభివృద్ధి మండలి ప్రతినిధులు మాట్లాడారు. గత ప్రభుత్వంలోనే అన్ని అనుమతులు వచ్చాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారని, మంత్రులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే కూడా ఈ ప్రతిపాదనను విరమించుకునేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సమావేశంలో మండలి ప్రతినిధులు నేతి మహేశ్వరరావు, ఎం. కిషోర్, పాలేటి కోటేశ్వరరావు, బీ. వెంకటేశ్వర్లు, ఆర్ అయ్యన్న, టీ వెంకటేశ్వర్లు, బీ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రతినిధులు